# కులరహిత భావజాలం

A road map to achieve casteless India in 25 years

డా॥ ఓంప్రకాశ్, MD




# Casteless - ISM

# కులరహిత భావజాలం

(A road map to achieve casteless India in 25 years)

"Casteless - ISM"

డా॥ బి.ఓంప్రకాశ్, MD

# కులరహిత భావజాలం

(A road map to achieve casteless India in 25 years)

"Casteless - ISM"

డా॥ బి.ఓంప్రకాశ్, MD

# కులరహిత భావజాలం

(A road map to achieve casteless India in 25 years)

"Casteless - ISM"

ప్రథమ ముద్రణ : 14 ఫిబ్రవరి 2015

డిజైన్, బుక్‌మేకింగ్ : జుగాష్‌విలి

డి.టి.పి. : క్రియా డిజైన్స్

కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, విద్యానగర్.

**ప్రతులకు**

నవోదయ బుక్‌హౌస్, కాచిగూడ, హైద్రాబాద్.

విశాలాంధ్ర, అన్ని బ్రాంచీలు.

ప్రజాశక్తి బుక్ హవుస్,

సహచర బుక్ మార్క్.

**వెల : రూ. 120/-**

కుల రహిత సమాజ నిర్మాణం కోసం
కృషి చేస్తున్న అందరికీ అంకితం....

## కృతజ్ఞతలు

ఈ పుస్తకం రచన సమయంలో, ముద్రణ సమయంలో నన్ను ప్రోత్సహించిన ఇంద్రవెల్లి రమేష్ గారికి, నాతో వెన్నంటి ఉన్న శ్రీనివాస్ (అనంతుడు ఫౌండేషన్) గారికి, ఈ పుస్తక విషయంపై కచ్చితమైన, సూటి అభిప్రాయం చెప్పిన లక్ష్మీ నాగేశ్వర్ గారికి (వర్ణాంతర వివాహ వేదిక, కు.ని.సం), ఇంకా పుస్తక విషయ సేకరణలో నాతో పాటు కలసి వచ్చి ఎందరితోనో చర్చల్లో పాల్గొన్న ఇతర నా సహచరులకు (వివరాలు తర్వాత కలవు) పేరు పేరున అందరికి హృదయ పూర్వక కృతజ్ఞతాంజలి.

## డా॥ఓంప్రకాష్ గారి "కుల రహిత భావజాలం"

ఈ పుస్తకాన్ని ముద్రణకు ముందు రచయిత చదివి నా అభిప్రాయం చెప్పవలసిందిగా నాకు ఇచ్చారు.

పుస్తక రూపంలో ప్రచురణ అనంతరం కూడా దీన్ని చదివాను.

ఇది ఆయన చెప్పుకున్నట్టుగానే మన సమాజంలోని కుల వ్యవస్థ పైన, కుల రాహిత్యం పైన కుల రహిత సమాజ స్థాపన పైన ఆయనకు కలిగిన భావజాల సమాహారం.

మూడు సంవత్సరాలుగా ఆయన ఎంతో మందిని – కులరహిత సమాజం కోసం కృషి చేసిన వారిని, ఆ విషయమే ఆలోచన చేసిన వారిని కలిసి వారితో విస్తృతమైన చర్చలు జరిపి, కుల రహిత సమాజ స్థాపనపై ఒక సమగ్రమైన అవగాహనకు వచ్చారు. ఈ చిన్న పుస్తకంలో అట్టి సమాజ స్థాపన యొక్క ఆవశ్యకత, అందుకు అవలంభించవలసిన విధి విధానాలు క్లుప్తంగా (రోడ్ మ్యాప్‌లాగా) ఆ తన అనుభవాలను మనతో ఆత్మీయంగా పంచుకున్నారు. మన దేశానికే ప్రత్యేకమైన ఈ కుల వ్యవస్థ నిర్మూలణకై ఆయన casteless-ISM అనే క్రొత్త పదాన్ని కూడా వాడుకలోకి తెచ్చారు.

ఇంత వరకు కులనిర్మూలన మత నిర్మూలనతోనే సాధ్యమవుతుందని భావిస్తూ వస్తున్న కమ్యూనిస్టులకు, హేతువాదులకు ఈ రచన ఒక క్రొత్త పంథాను సూచిస్తుంది.

లెక్కలేనన్ని కులాలవలలో చిక్కుకుని ముక్కలైన మన సమాజంలో కుల నిర్మూలన జరిగి కులరహిత సమాజం ఏర్పడాలనే గొప్ప కాంక్ష, కుల నిర్మూలన ఉద్యమం పట్ల ఆయనకు గల నిబద్ధత ఈ పుస్తకంలో ప్రస్ఫుటంగా కనపడుతున్నాయి.

డా॥ఓంప్రకాష్ నవతరం కుల నిర్మూలనోద్యమ నాయకుడు. ఈయన కృషి తప్పక ఫలించి ఈ తరంలోనే కులబేధాలు నశిస్తాయని ఆశిద్దాం.

కుల నిర్మూలనకై కృషి చేసే వారికి కులరహిత సమాజం కోసం పరితపించే వారికి ఈ పుస్తకం చక్కని ఉత్తేజదాయని కాగలదు.

**లక్ష్మీ నాగేశ్వర్**
వర్ణాంతర వివాహ వేదిక
కుల నిర్మూలన సంఘం.

# సమ సమాజ ప్రణాళిక

ఏ వ్యవస్థలోనైతే అత్యున్నత స్థానం అందరికి సమాన దూరంలో ఉండే అవకాశం పరిపూర్ణంగా ఉంటుందో అదే నిజమైన సమ సమాజ వ్యవస్థ.

అత్యున్నత స్థానం ఒక్కొక్కరికి ఒక్కో విధంగా వాళ్ల అభిరుచులను బట్టి మారుతుంది. ఒకరికి రాజ్యాధికారం కావచ్చు, మరొకరికి ప్రేమ కావచ్చు లేదా అత్యున్నత విలువలు (విద్య, గౌరవం, స్థానం) కావచ్చు.

నిజమైన సమ సమాజ వ్యవస్థలో కులం, వర్గం, వంశం, తాతలపేర్లు జోడించటం లేదా ఏ ఇతర కీర్తి కేంద్రీకరణ విధానాలు ఉండవు. దానికి పటిష్ఠమైన ముందడుగే నేను చెప్పబోయే కులాంతర వివాహాలకేంద్రీయ సమ సమాజ విధానం, క్లుప్తంగా "సమ సమాజం"

**పద్ధతి:** కొండను కనీసం మరో చిన్న కొండతోనే ఢీ కొనాలి, అంటే కులవ్యవస్థ ప్రత్యామ్నాయ వ్యవస్థ నిర్మాణంకు కనీసం ఒక చిన్న కులం సంఖ్యలా 5,10 వేలసాధారణసభ్యులు తక్కువలో తక్కువ ఉండాలి. దాన్ని భుజాన వేసుకోవటానికి కనీసం వంద మంది నమ్మకమైన నాయకులసమూహం కావాలి. సాధారణ సభ్యులు వందలు, వేలల్లో ఉన్నా నాయక సమూహం లేనిదే వాళ్లను సేకరించటం కుదరదు. (ముఖ్యంగా విస్తృతాంశాలు, ప్రణాళిక, నిర్మాణ స్థాయి, మన సమ సమాజంలో మెట్లుగా వాడాలి కాబట్టి.)

వనభోజనాలకార్యక్రమం మనకు నాయకులకు సాధారణ సభ్యులకు మంచి పునాది ఇచ్చింది. కొన్ని వందలసంఖ్యలో ప్రత్యక్షంగా, వేలసంఖ్యలో పరోక్షంగా తమ భావ సారుప్యతను తెలియజేయటం హర్షించ దగ్గ విషయం.

కులం = 0 అనుకునే ఆసక్తి ఉన్న నాయకత్వ కాడర్ కనీసం ఓ వంద మంది

తద్వారా సుమారు 10,000 మంది సాధారణ సభ్యులతో

"సమసమాజం" అనే ఆశ్రమం (కార్యస్థలం) కార్యనిర్వహణకు వివిధ భాగాలు

**సువిశాలప్రాంగణం**

కొన్ని వేలకొలది కులాంతర వివాహాలు అన్ని కోణాల్లో, అన్ని రంగాల్లో బలోపేతం కోసం ప్రత్యేక కమిటీలు (హాస్టల్, హాస్పిటల్స్, లీగల్ కమిటీలు) విద్య, వైద్య, ఉపాధి (ప్రైవేటు రిజర్వేషన్స్) చట్ట, రాజ్యాంగ, కళలు, మీడియా, నివాస గృహాల కమ్యూనిటీ హాల్, ఫంక్షన్ హాల్స్ పరిశ్రమలు మొదలగు కమిటీలు.

కులరహిత వివాహ పరిచయ వేదిక అంటే కులం ప్రసక్తి అక్కర్లేదు అన్నవాళ్లకు మాత్రమే ఆ ఆశ్రమంలో వివాహాలకు ఆస్కారం ఉంటుంది. లేదా తన కులం ప్రసక్తి ఏమన్నా చెప్పదల్చుకుంటే కంప్యూటర్‌లో నింపచ్చు. అది పాస్‌వర్డ్ రూపంలో అనుసంధానించి కులాంతర వివాహం అయితేనే ఆ ఆశ్రమంలో పెళ్ళిళ్లకు ప్రవేశం ఉంటుంది.

ఈ సమ సమాజంలో అందరికీ ప్రవేశం కాని తమను తాము నిరూపించుకునే ప్రక్రియ కర్త, కర్మ, క్రియలుగా హాజరు కావటానికి కొంత పరిశీలనా సమయం ఉంటుంది. ఈ సమయం సభ్యులమధ్య నమ్మకం, గౌరవం పెంపొందిస్తుంది. స్నేహాన్ని అందిస్తుంది. పాత కులసంబంధ స్నేహాలను మరిచే స్నేహాన్ని అందిస్తుంది.

**సమయాన్ననుసరించి మూడు భాగాలు :**

**1) మొదటి భాగం:** వారికి మూడు సంవత్సరాలు. కులాంతర వివాహితులు, నియమ నిబంధనలపై ఆసక్తి చూపుతున్నవారు. కులం, వంశం, తాతలపేర్లు దాని సంబంధ ఏ విషయాన్నైన (కులం రిజర్వేషన్స్) స్వతహాగా త్యాగం చేసినవారు.

నోట్: మా ఉపాధి కల్పనా బృందం వివిధ ప్రయత్నాలతో పాటు ప్రైవేట్ రిజర్వేషన్స్ పై, భవిష్యత్తులో కొంత కాలం ప్రభుత్వ రిజర్వేషన్స్ కోసం ప్రయత్నిస్తుంది. 5 సంవత్సరాలు ఈ వర్గ సంఖ్య స్థిరంగా ఉంటే ఆ సంఖ్య నిష్పత్తి ప్రకారం మరో 5 సంవత్సరాలు ప్రభుత్వ రిజర్వేషన్స్ కొరకు ప్రయత్నిస్తుంది. అది స్పోర్ట్స్ కోటాలాగా, "ప్రత్యేక కల్చరల్ కోటా" కై ప్రయత్నిస్తుంది.

**2) రెండవ విభాగం :** 4,5 సంవత్సరాల ప్రొబేషన్ పిరియడ్ కులాంతర వివాహితులు, నియమ నిబంధనలపై బాగా ఆసక్తి చూపుతున్న వారు కాని.

ఎ) కులం పేర్లు తన పేరులో ఉన్నవారు.

బి) తాతలపేర్లు ఇతర కీర్తి కేంద్రీకరణ పేర్లు వాడుతున్న వాళ్లు
ఉదా: రాహుల్ గాంధీ, నీతు అంబాని (పేర్లు వాడుతున్నందుకు క్షమించాలి)
(ఇక్కడ గాంధీ, అంబానీ పేర్లు కీర్తి కేంద్రీకరణ పేర్లు)

సి) కులం పేరున రిజర్వేషన్స్ వాడుతున్న వాళ్లు.
**నోట్:** ఎవరు వచ్చినా పూర్తి నమ్మకంతో, స్వతహాగా మా నియమ నిబంధనలు, నిర్మాణం, అభివృద్ధిపై ఆత్మ విశ్వాసంతో ఉండాలి. అంతేకాక ప్రొబేషన్ పిరియడ్ ఉంటుందని గుర్తుంచుకోవాలి.

**3) మూడవ భాగం:** 6, 7 సంవత్సరాలసమయం. కులం వివాహాలు చేసుకున్న వారు. కాని కులం, వంశం, తాతలపేర్లు లాంటి అన్ని కీర్తి కేంద్రీకరణ పేర్లను స్వతహాగా త్యాగం చేసినవారు.

ఈ ఆశ్రమంలోకి ప్రాథమిక సభ్యత్వం తీసుకోగానే ఆశ్రమ ప్రవేశం ఉంటుంది.

**గుర్తింపు కార్డు: మొదటి సంవత్సరం**

పెద్దగా సమ సమాజము అని వ్రాసి ఉంటుంది.

క్రింద చిన్నగా "I am not an Idiot  to say, think & ask the caste as I joined in sama samajam organisation."

**2వ సంవత్సరం**

"I am proud to be a member of "Sama Samajam" where we should not say, think, and ask the caste"

సభ్యత్వం లేని వారికి సందర్శకులప్రత్యేక స్థలం ఉంటుంది.

**ఆశ్రమంలో వివిధ నిర్మాణాలు :**

1) కమ్యూనిటి హాల్

2) ఫంక్షన్ హాల్స్ సందర్శకుల సంఖ్యను అవసరం బట్టి బయో మెట్రిక్ హాజరు నియంత్రణ సిసి కెమెరాలు ఉంటాయి.

3) సభ్యుల సంఖ్యను బట్టి

ఎ) అన్ని రకాల విద్య

బి) వైద్య

సి) పరిశ్రమల

డి) నివాస ప్రాంగణాలు

**వివిధ సేవలు**

4) కుల సంబంధిత భావ, భాషా దారిద్ర్య నిర్మూలనకు పండితులకమిటీలు కులభాష స్థానంలో సమ (అకుల) భాష బోధన.

5) అన్ని వృత్తులవిద్య, పరిశోధనాలయాలు

6) కుల, పురాణాలసంస్కరణ

7) పెళ్లి సంబంధాలవిషయంలో పెద్దలసహకారం, మరియు బయో మెట్రిక్, సిసి కెమెరాలఆధారంగా వధూ వరులహాజరు, నిబద్ధత ప్రమాణాలు.

**పూర్ణ సభ్యత్వం** (Green Card)

పరిశీలనా, నిర్మాణాత్మ సమయం 3, 5, 7 సంవత్సరాలతర్వాత "కులసన్యాస మహోత్సవం" చేసి తాతల, కులం పేరు తీసి "సమ" (సమ అనే అవార్డు ప్రధానం చేయటం ద్వారా) అని చేర్చటం, వంశం పేర్లు తీసివేసి

ఆడ పిల్లలకు "తండ్రి పేరు"

మగ బిడ్డలకు "తల్లి పేరు" చేర్చటం జరుగుతుంది.

("సమ" అంటే సమభావము అందరిపై చూపే వ్యక్తి లేదా సమవాది, సమభావి, అసమభావాలకులవ్యవస్థను నిర్మాణాత్మకంగా పాటించి ఖండించిన వ్యక్తి)

**నోట్:** సమ బదులు సత్య లేదా ధర్మ లేదా కురస (కులరహిత సమాజం) అన్ని రకాల ప్రతిపాదనలతో, మేధావులతో చర్చించాం. సత్యం, ధర్మ అంటే క్రమంగా తమకు తెలిసిందే సత్య, ధర్మం అని భిన్నంగా ఆలోచిస్తే తేడాలోస్తాయి అని.?. కురస అనుకుంటే అది నెగెటివ్ (ప్రతికూల) పదంగా వద్దనుకుని "సమ" అని నిర్ణయించటం జరిగింది. భవిష్యత్తులో వెయ్యేండ్ల తర్వాత కూడా "సమ" పదం పెట్టుకున్న వ్యక్తికి దిశా నిర్దేశకంగా, సమవాదం వైపుగా నడిపించేదిగా ఉంటుందని భావించటం జర్గింది.

★ పూర్ణ సభ్యత్వంలో ఉన్న సమ సమాజ సభ్యులపిల్లలకు వాళ్ల 18 వ ఏట నుంచి కనీసం 2 3 సంవత్సరాల ప్రొబేషన్ పిరియడ్ ఉంటుంది. తద్వారా అనువంశిక క్రమంను సంపూర్ణంగా వ్యతిరేకించటం జరిగింది.

★ పూర్ణ సభ్యత్వం తీసుకున్న వారు భవిష్యత్తులో సమ సమాజ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించినచో వారిపై మా పర్యవేక్షణ కమిటీ క్రమశిక్షణా చర్యలు తీసుకుంటుంది.

★ సమ సమాజానికి సంబంధించిన కార్యక్రమాల ఆస్తుల నిర్వహణ సమ అవార్డు గ్రహీతల ఆధీనంలో ఉంటాయి.

★ ప్రాథమిక సభ్యత్వం తీసుకున్న వారికి క్రమంగా నాయకత్వ పరమైన విధులు, ఫలాలు అందుతాయి.

★ మా ఆశ్రమంలో ఉన్నటువంటి హేతువాద సభ్యులు "హ్యూమనిస్ట్ సెంటర్" ద్వారా మానవతా, వైజ్ఞానిక విలువలను పెంపొందించే కార్యక్రమాలు చేస్తారు.

★ మన విద్యా సంస్థల్లో తప్పని సరి వృత్తి విద్య శిక్షణ ఉంటుంది. ప్రాంతీయ వృత్తులకు, (కనీసం ఓ 10, 20 వృత్తులతో) కనీస నిపుణతను 10వ తరగతి వరకు అందిస్తాము. 12 వ తరగతిలో ITI లాగా ప్రత్యేక శిక్షణను ఇస్తాము. ఉన్నత స్థాయి విద్యాసంస్థలు ఏర్పాటు చేయబడతాయి.

★ **కనీస 10 వృత్తులు ఉదా:** వ్యవసాయం, నేత, ఆభరణాలతయారీ, కుండలు, చెప్పులతయారీ, గంపలల్లటం, బట్టలు కుట్టటం, కట్టె వస్తువులు(కార్పెంట్రి) పూజా (పౌరో హత్యం) యోగా విధానాలు, క్షవరం (సెలూనింగ్) మొదలగునవి.

★ ఆయా వృత్తులకు సంబంధించిన వస్తువులు ఉచితంగా 9, 10వ తరగతి పిల్లలకు అందజేస్తాము.

★ 10 వ తరగతి వరకు అందరికి నిర్భంద విద్యను అమలు చేస్తాము.

★ పెద్దలకు కూడా ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించబడతాయి.

★ మన దైనందిన జీవితంలో అవసరమయ్యే అన్ని వృత్తుల్లో కనీస నిపుణతను పాఠశాలవిద్యార్థి దశలో నేర్పుతాము. తద్వారా ఎవరికి దేనిలో ఆసక్తి కల్గితే పై చదువుల్లో ప్రత్యేక శిక్షణ తీసుకోవచ్చు.

★ ఉచిత వృత్తులసామాగ్రి పంపిణి

**ఉదా:** నాగలి, నేతమగ్గం, కుట్టు మిషన్, పూజా సాహిత్యం, కట్టె, బంగారు ఆభరణాలు, చెప్పుల, గంపల, కుండలతయారీ సామాగ్రి మొదలగునవి.

**నోట్:** పై వృత్తి విద్య విధానం ద్వారా సమ సమాజం కులరహిత సాంస్కృతిక పునాది ఏర్పడుతుంది. వృత్తులవలయం నుంచి కులసంస్కృతి సమూలంగా దూరం అవుతుంది. అదే సమయంలో అన్ని వృత్తులు మరింత పటిష్ఠ మవుతాయి. ప్రతి చిన్న పనికి బయటి వ్యక్తులమీద ఆధారపడకుండా మన పనులు మనం చేసుకోవచ్చు.

**ఉపాధి కల్పనా మార్గాలు:-**

★ ఐకమత్యంతో పరిశ్రమల స్థాపన

★ ప్రైవేట్ భాగస్వామ్యం

★ ప్రభుత్వ భాగస్వామ్యం

★ ప్రైవేట్ రిజర్వేషన్

★ ప్రభుత్వ ప్రత్యేక సంస్కృతి రిజర్వేషన్స్

★ సబ్సిడి, సదుపాయాలు, కార్పోరేషన్‌లపై దృష్టి మొదలగునవి.

**లీగల్ కమిటీ:** పేర్లు సవరించటం చట్ట, రాజ్యాంగ సమన్వయం కార్యక్రమాలు చేపడుతుంది.

**ఇతర సమ సంస్థలు**

1) సమ విద్యాలయాలు

2) హాస్పిటల్స్

3) పరిశ్రమలు

4) నివాసాలసముదాయాలు, కాలనీలు, అపార్ట్‌మెంట్స్

5) మీడియా, భావసారూప్య శక్తులసమన్వయం.

6) రాజకీయాలు భావసారూప్య శక్తులసమన్వయం

7) దేశీయం, ఆర్థిక సంస్కరణలు, కులవ్యవస్థ నిషేధంపై దృష్టి, కొన్ని దశాబ్ధాల్లో ప్రణాళిక బద్ద ప్రయత్నం, రాజ్యాంగ సవరణ, భావసారుప్య శక్తులతో సమన్వయం.

8) హిందూ దర్మ పండిత కమిటీలు (కుల పురాణాలు, కుల దైవాల నిర్మూలన, సమభావ ఆధ్యాత్మికతపై దృష్టి)

9) అంతర్జాతీయం (భావ సారుప్య దేశాలతో అనుసంధానం, ఎన్‌ఆర్‌ఐ లతో సంబంధాలు)

**సమ ప్రకృతి :** – వృత్తులకు పచ్చదనానికి, జీవజాలానికి ఎలాగో సహజ సంబంధం ఉంటుంది. దానిని మరింత ముందుకు తీసుక పోవటం.

★ సమ సమాజం తిరిగి కులవ్యవస్థ వైపు రాకుండా నివారణ చర్యలు, అందరికి విద్య, ఆర్థిక, ఉపాధి భద్రత సమ సంస్కృతి పరిరక్షణకై ఆధ్యాత్మిక, ఆర్థిక అన్ని కోణాల్లో కమిటీలు, సమన్వయం.

Contact details :

Ph : 9866061350, 9059343112, 9849573848

email : omprakash@intercaste.info

website : www.samasamajamu.com, www.intercaste.info

# భూమిక

"అందరికి నమస్కారం "

ఈ పుస్తకం గూర్చి క్లుప్తంగా చెప్పాలంటే కుల రహిత సమసమాజ స్థాపనకు నేను కార్యకర్తలనుద్దేశించి 4, 5 గంటలు ఉపన్యాసం చేస్తే ఎలా ఉంటుందో అదే ఈ కులరహిత భావజాలం వ్యాపింప జేసే పరిశోధనాత్మక పుస్తకం అని చెప్పవచ్చు. పుస్తక ముఖ్య లక్ష్యం మంచి కార్యకర్తలను తయారు చేయటమే, ప్రేరేపించటమే.

ఈ భావజాలం వైపుగా ఆలోచించే వారు ఎవరైనా కనీసం రెండు సార్లు చదవటం ఉపయుక్తంగా ఉంటుందని చెప్పగలను.

విషయ గంభీరత, అభివృద్ధి క్రమ పారదర్శకత

సాంఘిక బాధ్యత, విషయ సాంద్రత దృష్ట్యా పద విన్యాసాలు, సుదీర్ఘ చర్చ, ఆత్మస్తుతి, పర నిందలు ఏమైనా నొప్పిస్తే క్షమించ గలరని సహృదయులకు మనవి.

సమ సమాజ స్థాపనకు కుల రహిత సమతత్వ సంస్కృతే పునాది. శ్రేష్ఠమైన భారత దేశానికి అది ఆరంభం.

**ముఖ్య భూమిక** (Title) **:** సమ సమాజానికై ఒక సాంఘిక అధ్యయన కుల రహిత లక్ష్య భవిష్యత్ విధానం.

**ముఖ్య పదసారం** (Key Words) **:** కుల రహిత భావజాలం (Castelessism) భారతీయ సంస్కృతిక సమ సమాజం - An Indian Cultural equalism కుల రహిత భారతావణి (Casteless 'or' Caste free India).

**సారం** (Abstract) **:** ఇది ఒక సుదీర్ఘ అధ్యయనంతో, కొన్ని వందల ఉద్యమ కారుల, భావ సారుప్య వాదులతో చర్చలు, మేధో మధనం చేసి, సమ సమాజ లక్ష్య

సాంస్కృతిక పునాది నిర్మాణానికై కుల రహిత భారతావణి లక్ష్యంగా చేసిన దృఢ పార దర్శక అధ్యయన జనిత నిర్ణయాల సంపుటి.

కొన్ని సంవత్సరాలు మొదట అంతర్జాలంలో, పుస్తకాలలో అధ్యయనం చేసి, (తర్వాత ఒంటరిగా లేదా ఇద్దరు ముగ్గురు సహచరులతో నేరుగా) వాళ్ల ఇంట్లో లేదా కార్యాలయాలలో భావ సారుప్య వ్యక్తులు, శక్తులతో చర్చించి, ప్రతిపాదించినదే ఈ కుల రహిత భావజాలం.

## సంఘాలు, కలిసిన వాళ్లు:

1) కుల నిర్మూలన సంఘం లోని దాదాపు అందరిని

2) జిడ్డు కృష్ణమూర్తి దివ్యజ్ఞాన వేదిక

3) శ్రీ నారాయణ గురు, గురు ధర్మ ప్రచార సభ నాయకులు

4) **దళిత సంఘాలు :** కుల నిర్మూలన పోరాట సమితి, Shanti Chakra Global Ambedkarist, దళిత్ క్రాంతి సేన, అంబేడ్కర్ యువజన సంఘం, దళిత మహాసభ, దళిత ఉమెన్ పొటెక్షన్ సెల్ (DALEAP), కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం

5) **కమ్యూనిస్టులు:** సిపియం నాయకులు, న్యూడెమెక్రసి నాయకులు, అరుణోదయ, విరసం సభ్యులు, స్త్రీ విముక్తి, స్త్రీ శక్తి, మానవ హక్కుల సంఘం సభ్యులు, పిఓడబ్ల్యూ సంఘాలు, ఇతర మహిళా సంఘాలు

6) **మత సంబంధం:** ఆర్య సమాజం సభ్యులు, విశ్వహిందు పరిషత్ (నాయకుడు), శ్రీ నారాయణ గురు నాయకులు, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు, రామకృష్ణ మఠ సభ్యులు, బౌద్ధిస్టులు

7) **హేతు వాద సంఘాలు :** – మానవ వికాస వేదిక, జన విజ్ఞాన వేదిక, కర్ణాటక విచార వేదిక సంఘం, నాస్తిక కేంద్రం, (విజయవాడ)

8) కులాంతర వివాహ పరిచయ వేదికలు వర్ణాంతర వివాహ వేదిక (లక్ష్మి నాగేశ్వరావ్ గారు, హైదరాబాద్) ప్రతిబింబ్ ఇంటర్ కాస్ట్ మ్యారేజ్ బ్యూరో, ముంబాయి ( అన్‌వేష్ బగ్‌వ్, శివాజి పవార్ గార్లు)

9) **మహిళా సంఘాలు:** అభ్యుదయ మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ), స్త్రీ శక్తి, స్వాదార్

10) **ఇతర సంఘాలు:** ప్రజా ఆలోచన వేదిక, శరీర, అవయన దానం (Body donor Association) ఉప్కార్ (Upkaar), అనాధాశ్రమాల నిర్వాహకులు సీనియర్ సిటిజన్ ఫోరం, కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం

11) బహుజన సమాజ్ పార్టీ నాయకులు

12) లోక్ సత్తా నాయకులు

13) ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు

14) టీఆర్ఎస్ ( తెలంగాణ రాష్ట్ర సమితి) నాయకులు

15) తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్.

16) జర్నలిస్ట్‌లు (ఎబియన్, ఈనాడు, ప్రజాశక్తి, ప్రొద్దు, తక్షణం, వార్త, సాక్షి, సూర్య, స్వేచ్ఛాలోచన, నమస్తే తెలంగాణ)

17) టివి (టివి9, ఈటివి)

18) ఇంటర్నెట్ సంబంధం: వికాసదాత్రి, కల్చర్ చాట్ ఫోరం

**నోట్:** పైన తెలిపిన సంఘాల్లో కొన్నిట్లో సభ్యులు మాత్రమే, పరిచయం మాత్రమే అయింది. కూలంకషంగా చర్చించ లేదు. కాని సింహ భాగం సంపూర్ణంగా కలవటం, చర్చించటం జరిగింది. వివరాలు మరియు వ్యక్తుల గురించి తర్వాత పేజీల్లో ఉంది. ఇంకా క్రొత్త వాళ్లల్లో చాలా మందితో చర్చించాల్సిఉంటుంది.

**లక్ష్యం:** నేను, డా॥ఓంప్రకాష్, M.D.Dermatology కుల రహిత భారతావణి కోసం, గత 5 సంవత్సరాలుగా (2009–2014) ప్రయత్నం

**నా స్వగతం:** ఈ ప్రయత్న రూపానికి నా గత చరిత్ర ఎలా ప్రేరేపించిందో ముందుగా తెల్పడం అవసరం ఉంది. అంటే నా బాల్యం, కుటుంబ నేపథ్యం, యం.బి.బి.ఎస్ చదివిన కాలం, యం.డి కాలం, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం, నా వివాహం, నా కూతురు బాల్యం లాంటి ముఖ్యమైన నా గత జీవిత మలుపుల్లో కనీసం ఒకటి రెండు విషయాలు చెప్తాను.

నా బాల్యంలో మా తాతయ్య ఆర్య సమాజ గురువుగా, కొన్ని వందల శిష్యులు, అనుచరులుగా ఉండటం లాంటి పరిస్థితుల వల్ల, ఆర్య సమాజంలో వుండే కుల వ్యవస్థను నిరాకరించే స్వేచ్ఛాలోచనలు కొంత నాకు అబ్బి ఉండచ్చు. దానికి తోడు మా నాన్నగారు కొంత వామపక్ష భావజాలం, ఆర్య సమాజ భావజాలం కొంత, ఇంకా ముందుకు పోయి ఒకే కులం వారు తమలో తామే పగలు, ఈర్ష, అసూయలతో

ఉంటున్న పలు ఉదాహరణలు చెప్పటం వల్ల, కుల వ్యవస్థపై సానుకూల దృక్పథం ఏర్పడ లేదు. ఆ వ్యవస్థకు దూరంగా ఉండటం అలవాటయ్యింది. బాల్యంలో ఆర్.ఎస్.ఎస్ పుస్తకం, దాని వ్యవస్థాపకులు కేశవ్‌రావ్ హెగ్డేవార్ రాసిన దాంట్లో "కుల ప్రతిపాదికన ఒక జాతిని, నీతిని నిర్మించ లేము" అని ఉండటం ఇప్పటికి నాకు గుర్తుంది. ఆ తర్వాత డా॥బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు అది తెల్పడం గుర్తించాను.

నా యంబిబిఎస్ కాలంలో, నా క్లాస్‌మేట్స్ రెండు వర్గాలుగా విడిపోయి ఉండటం గమనించాను అలా కొద్ది కాలంలో అంతమంది కలసి ఉండటం అనేది వాళ్లలో ఏదైనా ఆకర్షణ ఉందేమో, నాకు లేదేమో అని వాళ్ళను చూసి అసూయ చెందేవాడిని. కొంత కాలం తర్వాత నాకు అర్థం అయిందేంటంటే ఆ రెండు వర్గాల్లో ఒకవైపు ఒక పెద్దకులం మరియు ఒక రిజర్వేషన్, మరో వైపు మరో పెద్ద కులం, ఇంకో రిజర్వేషన్ వాళ్లు ఉండటం గమనించాను.

కొంత కాలం తర్వాత నా కాలేజీ పరిస్థితులు అవగతం అయ్యాయి. సువిశాల హాస్టల్ ప్రాంగణంలో ఒక ముఖ్య మెస్, పది పదిహేను చిన్న మెస్‌లు, (మా పెద్ద క్రొత్త భవనం, మరియు మా కున్న కొన్ని పదుల చిన్న షెడ్‌లతో ఉన్న ప్రాంగణంలో) ఉండేవి. లోతుగా గమనిస్తే ఆ చిన్న మెస్‌లలో ఒక్కొ కులం లేదా రిజర్వేషన్ వాళ్లు నడుపుతుండటం గమనించాను.

పై పరిస్థితుల్లో సహజ అభిరుచులతో స్నేహం చేయలేక, వర్గ తత్వానికి లొంగ లేక, ఆ చదువుకునే సమయంలో అసౌకర్యానికి, గురి కావటం జర్గింది. ఒకానొక పరిస్థితిలో చివరికి కుల వ్యవస్థకు దగ్గర అవుదామని అనిపించింది. అలా ప్రయత్నం కొంత చేసే సమయంలో, హాస్టల్లో ఒక అందమైన వాల్ పోస్టర్ కనిపించింది. దానిపై ఇద్దరు చిన్న పిల్లలు ఒకరి చేయి ఒకరు పట్టుకొని, పక్కనో నీతి వాక్యం ఇంగ్లీష్‌లో "Friendship is not making thing, It is an happening thing" అంటే స్నేహం (మానవ సంబంధాలు) మనం తయారు చేసుకోలేము, అది సహజ సిద్ధంగా మనకు తెలియకుండా ఏర్పడుతుంది. అలా ఏర్పడతేనే సంపూర్ణ సంతృప్తి ఉంటుంది." అలా రెడిమేడ్, వేగ వంతమైన కుల స్నేహాలకు దూరంగా, సహజ స్నేహాలకు దగ్గరగా ఉండటానికి ప్రయత్నిస్తూ, మధ్య తరగతి నేపథ్యంలో చదువుపై దృష్టి పెట్టి, కొన్ని అనవసర అపజయాలు, అవమానాలతో (ఏ గ్రూప్‌లో కలవక, తటస్థంగా చురుకుగా ఉంటే జరిగేది అదే కదా) మొత్తం మీద యంబిబిఎస్ పూర్తి చేశా.

ఇక నా యం.డి.డెర్మటాలజి ఉస్మానియా వైద్యశాల కాలం "సరే యం.బి.బిఎస్ వాళ్లు టీనేజి పిల్లల మనస్తత్వంలో, విజయాలపై దురాశలో అలా ఉన్నారేమో అని అనుకున్నా కాని యం.డి లో నాకు సుగుణాకర్ రెడ్డి (పేరు మార్చాను) అనే నా సహ పిజి విద్యార్థితో స్నేహం ఉండేది. దీన్ని భరించలేక మా ఒక టీచర్ నాతో స్నేహం కంటే, అక్కడున్న మరో రెడ్డి పిజి విద్యార్థితో స్నేహంగా ఉంటే మంచిదని ఉచిత సలహ ఇచ్చాడట. కొసమెరుపు ఏంటంటే అలా చెప్పిన ఆ టీచర్ ఉద్యోగాల్లో, డాక్టర్‌ల సంఘాలల్లో చాలా ఉన్నత పదువులతో ఉండటం గమనార్హం.

M.D తర్వాత, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా యం.న్.ఆర్ వైద్య కళాశాల్లో ఉద్యోగం చేస్తున్నాను. అక్కడ నాతో ఒక ప్రొఫెసర్ బాగా స్నేహంగా ఉండేవాడు. అతనికి యం.డి చదువుతున్న అమ్మాయి ఉంది. తనను నాకు ప్రపోజ్ చేస్తూ, నా కులం చెప్పాల్సిందిగా అడిగాడు. కులం ఏదయినా పర్వాలేదు, కనీసం వేరే వాళ్లకు చెప్పటానికైనా తెలపాల్సిందిగా నన్ను కోరారు. ప్రతిగా కృతజ్ఞతలు చెప్పి "నాకు ఇంకా కులం చెప్పటం (సందర్భం ఏదైనా) అలవాటు కాలేదని, బహుశా కులం చెప్పక పోతే పెళ్లి కాదేమో అని అభద్రత భావం వస్తే అప్పుడు చెప్తానేమో" అని నేను, అనగా,

తను "ఏమండి మీరు ఎక్కడ ఏ సమాజంలో ఉన్నారు. నాకు తెలిసి కులం లేని సమాజం ఎక్కడా లేదు" అని తను నాకు ఏదో దిశానిర్దేశం 2005లో చేసినట్టు అనిపించింది. అదే "కుల రహిత సమాజం ఎక్కడుందో వెతకాలి లేదా నా చిరు ప్రయత్నంతోనైనా దాన్ని స్థాపించాలి."

నా పెళ్ళి: నా మెడిటేషన్ మాస్టారుకు యండి చదువుతున్న ఒక చెల్లి ఉండేది. అతనికి నేను నచ్చి ఒక సందర్భంలో పెళ్ళి చూపులకు ఆహ్వానించారు. నేను వెళ్ళి తతంగం ముగిసిన తర్వాత అమ్మాయితో వాళ్ల అనుమతితో కొంత సేపు ఏకాంతంగా చర్చించాను. ఇక నా అభిప్రాయంగా వాళ్లకు "అమ్మాయికి సమాన విద్యార్హత, సరిపోయే అందం, తగిన ఆత్మాభిమానం ఉంది. నాకు సరిపోతుంది". అనే సరికి కొంత నిశ్శబ్దం. ఆహా నేను వాళ్ల కులమో, కట్నమో అడుగుతానని వాళ్ళు భావిస్తున్నారా. అనే సందిగ్దం. నాలో కల్గాయి.

కాని అంతలోనే వాళ్లు అంగీకరించటం పెళ్ళి జర్గటం సాఫీగా అయిపోయింది. ఇదేంటి పెళ్ళి అంటే అదేదో ఓ ప్రళయం, తలక్రిందులుగా పరిశీలించాల్సిన వ్యవహారం కదా ఇలా ఎందుకు జర్గిందబ్బా అనుకున్నా.

విషయం పరిశీలిస్తే మా అత్తామామలు కులాంతర వివాహితులు, క్లాస్ వన్ ఆఫీసర్లు, పైగా ఆధ్యాత్మిక చింతన ఎక్కువ. అలా నాకు కులాంతర వివాహితులపై సానుకూల దృక్పథం ఏర్పడటం జరిగింది. అలా నాకు రాష్ట్రాంతర (నేను తెలుగు, ఆమె కన్నడ), భాషాంతర కుల ప్రసక్తి లేని, భిన్న ఆహార అలవాట్ల వివాహం జర్గింది. ఇప్పటికి మా ఇంట్లో మేమిద్దరం కులం గూర్చి మాట్లాడుకోము. పరస్పర కులబీజాలు మా ఇద్దరికి ఇప్పటికి తెలియవు. కులరహితులుగా గర్వపడతాం.

ఇక నా కూతురును నా బంధువులు కుల చిహ్నమైన వంశంతో సంబోధిచటం గమనించాను. అంటే నా ఆలోచనలతో నేను జీవించే ప్రతి దశలో కుల వ్యవస్థ నన్ను ప్రభావితం చేయటం నన్ను కార్యోన్ముకుణ్ని చేసింది.

కనీసం నా కూతురైనా, వచ్చేతరం అయినా కుల వ్యవస్థకు దూరంగా, శాంతిగా, సహజంగా, నిర్మలంగా నిదానంగా స్వేచ్ఛగా బ్రతకాలనుకుంటే, నేనుగా ఏమైనా చేయొచ్చా అనే భావమే, ఈ సుదీర్ఘ అధ్యయన కులరహిత భారతావణి అనే ధృఢ ప్రతిపాదనకు పునాది.

# కుల రహిత చరిత్ర

1) **చార్వాకులు**

2) **బౌద్ధం:** సమత, మమత, సమానత, సూత్రాల ద్వారా కుల రహిత భావజాల వ్యాప్తి

3) **నారాయణ గురు:** కుల రహిత భావజాలాన్ని, ఆధ్యాత్మికత ద్వారా చెప్పటం (వివరాలు తర్వాత)

4) **బసవేశ్వర్లు (కన్నడ):** అప్పట్లో ఈ సమాచార టెక్నాలజీ (కంప్యూటర్లు, ఫోన్లు) లేకున్నా తను ప్రభావ వంతంగా, దిగ్విజయంగా కుల రహిత భావజాలాన్ని చాటారు. “కాయకమే కైలాసము” అని అన్ని శ్రమలను ఒకే ఉన్నత స్థానంలో ఉంచి, అన్ని కులాల వారికి జపమాల వేసి పూజ విధానాలతో శైవులను చేయటం, శివ లింగ ప్రతిమలను ధరించేట్టు చేయటం ద్వారా తన ఉద్యమ శైలి నేర్పర్చుకున్న కులరహిత యోధుడు, ఇప్పటి లింగాయతులుగా ఒక బలమైన వర్గం ఏర్పడటం ఆయన ప్రయత్న ఫలితమే.

5) **వేమన:** అనేక పద్యాల ద్వారా కుల రహిత భావజాలాన్ని వ్యాప్తి చెందించారు.

6) **వీర బ్రహ్మేంద్ర స్వామి:** తత్వాల ద్వారా

7) **అన్నమయ్యగారు:** “బ్రహ్మ మొకటే, పర బ్రహ్మ మొక్కటే” అని సమతత్వం బోధించటం ద్వారా

8) **ఆది శంకరాచార్యా:** “జీవాత్మ, పరమాత్మ ఒకరే” అని సమతత్వం బోధించటం ద్వారా,

స్వామియే శరణ మయ్యప్ప అనే నినాదం వ్రతం కూడా ఎదుటి వ్యక్తిని దేవుడు (స్వామిగా), తనను శరణు వేడు కోవటం (రక్షించమని) ద్వారా సమతత్వం, సౌమ్యవాదం ద్వారా వ్యాప్తి

9) **రామకృష్ణమఠంలో స్వామీజీ (మఠపెద్ద)** గా మారటానికి కుల ప్రస్తావన ఉండదు.

10) అలాగే సాయి బాబా మందిరాల్లో పూజారులు కులాల కతీతంగా ఉంటారు.

**11) ఆర్యసమాజం :** ఒకే కుటుంబంలోనూ వర్ణవ్యవస్థ వర్తిస్తుందని, గుణ కర్మమే ముఖ్యమని చాటి చెప్పటం ద్వారా

**12) నాస్తికోద్యమాలు :** పెరియార్, గోరా లాంటి వారెందరో కులరహిత భావజాల వ్యాప్తి చేశారు.

**13) బాబాసాహెబ్ అంబేద్కర్ :** కుల సమూల నిర్మూలన (Inhilation of Caste) పుస్తకం వ్రాసి కుల ప్రతిపాదికన ఒక జాతిని, నీతిని నిర్మించ లేమని కుండ బద్దలు కొట్టినట్టు చెప్పి వ్యాప్తి చేశారు.

ఇలా అనేక మంది మహాను భావులు కులరహిత సమసమాజం నిర్మాణం కోసం కృషి చేశారు.

# ప్రారంభం

**అధ్యయన తొలినాళ్ళు, ఇంటర్నెట్ మీడియాల సమాచారం:**

కొత్తలో ఒక సగటు వ్యక్తిగా ఎక్కడయినా కులాంతర వివాహితుల లేదా కుల రహిత వాదుల సంఘం లేదా సంక్షేమ సంఘం ఉందా అని ఇంటర్నెట్‌లో వెతికే వాడిని. కనీసం సామాన్య సంఘ జీవిగా మమేకవవ్వచ్చేమో అనుకునే వాడిని. కాని ఇంటర్నెట్‌లో క్యాస్ట్‌లెస్ ఇండియా గా కొన్ని వేల పేజీలు కన్పించేవి. అలా క్రమ క్రమంగా కొన్ని సంవత్సరాల్లో అందరూ కుల రహిత భారతావణి నే ఎక్కువగా కోరుకుంటున్నారని ఒక అవగాహనకు వచ్చాను. అలాగే కుల రహిత సమాజానికి మార్గం మరియు గమ్యం కుల రహిత భారతావణే అని నేను జర్పిన మేథోమథనంలో క్రమ క్రమంగా అర్థం అయింది.

**ఇంటర్నేట్‌లో కొన్ని ముఖ్యంశాలు:**

అనేక కులాంతర వివాహా వేదికలు దేశవ్యాప్తంగా వుండి కుల వ్యవస్థ పోవాలని ప్రయత్నిస్తున్నాయి. ఉదాహరణకు.

1. ప్రతిబింబ్ ఇంటర్ కాస్ట్ మ్యారేజ్ బ్యూరోలో అన్వేష్ భగ్వే, శివాజీ పవార్‌లు బాంబేలో, 2) రివల్యూషనరీ మ్యారేజ్ సిస్టమ్ ఆనంద మార్గ, 3) ఆర్య సమాజంలోని దేశవ్యాప్త శాఖలు మొదలగునవి.
2. పి.కె.కపిల గారి కల్చర్ చాట్ ఫోరమ్‌లో India culture.net లో కుల రహిత భావజాలానికి సంబంధించిన సమాచారం ఉంది.
3. సుప్రీం కోర్టు పలు కులాంతర వివాహితుల వ్యవస్థీకృత హింసాత్మక కేసులలో కులరహిత భారతావణి అవసరాన్ని గుర్తించింది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది.

4. దాదాపు అన్ని రాష్ట్రాల్లో యాభై నుంచి డైబ్బై అయిదు వేల నగదు పురస్కారం కులాంతర వివాహితులకు ప్రభుత్వాలు అందజేస్తూ ప్రోత్సహిస్తున్నాయి.

5. పలు కులాంతర వివాహితులను పరువు పేరిట హత్యలు చేయటానికి సంబంధించిన సమాచారం చాలానే ఇంటర్నెట్‌లో చూడచ్చు. వాటిల్లోని పలు కేసుల్లో ఖాప్ పంచాయితీల (A grand Caste Council) ఆగడాలు చూడచ్చు.

6. మా మతంలో కులాలు లేవు. మా మతానికి మారండి లాంటి ఉచిత సలహాలు చూడచ్చు.

7. తొలినాళ్లలో కుల నిర్మూలన సంఘం అని ఇంటర్నెట్‌లో చూసి అది ఓ పోరాటం పంథా సంఘం అనుకుని, అప్పుడున్న నా సగటు ఆలోచనలతో వాళ్లను కలువలేదు. తర్వాత వాళ్లను కలసి కార్యవర్గ సమావేశాల్లో అదే చెప్పా.

8. కొన్ని వేల మంది హిందూ మతంలో కులాలు పోతే ఓ పెద్ద పీడ పోతుందని వివిధ బ్లాగులు, ఫేస్ బుక్‌లో వ్రాయటం చూడచ్చు. ఫేస్‌బుక్‌లో "I am casteless for casteless society" అను కాలంలో ఇప్పటికే (2014) 1400 మంది లైక్ చేశారు.

9. మాజీ లోక్‌సభ స్పీకర్ మీరాకుమారి గారు కుల రహిత ఉద్యమాన్ని తను ప్రోత్సహిద్దామని అనుకుంటున్నట్లు పలు మార్లు నెట్‌లో (మీడియాలో) తెలియ చేయటం చూడచ్చు.

10) బహుజన సమాజ్ పార్టీ అధినేత మాయావతి తన అంతిమ లక్ష్యం కుల రహిత సమాజమనే ప్రకటించారు.

11) ఆర్య సమాజ్‌కు సంబంధించిన స్వామిజి అగ్నివేష్ గారు కుల రహిత సమాజ ప్రాముఖ్యతను గాఢంగా తెలియ చేయడం చూడచ్చు.

12) తెలుగు సినిమా దర్శకుడు శేఖర్ కమ్ముల **"లీడర్"** సినిమాలో కుల వివక్షను చాలా హుందాగా ఖండిస్తూ తెలియ జేయటమే కాక, ఓ టీవి ఇంటర్వ్యూలో మాట్లాడుతూ "మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పలు ఇతర దేశాలు అభివృద్ధి చెందిన దేశాలుగా క్రొత్తగా జాబితాలోకి స్థానం సంపాదించాయని, కాని మన భారత దేశం మాత్రం కుల వ్యవస్థ వల్ల మన తాతల తరం నుంచి ఇప్పటి దాకా అభివృద్ధి చెందుతున్న దేశంగానే మిగిలి పోయిందని, ఆ దరిద్రం పోతే అప్పట్నించి అభివృద్ధిని ప్రస్ఫుటంగా గమనించవచ్చు అని ఆవేశంగా తన సినిమా రివ్యూ టివి ఇంటర్వ్యూలో తెలియజేయటం జర్గింది.

13. ‘టివి9’ మీడియా యజమాని  రవి ప్రకాష్, ఒక క్రొత్త ఒరవడిగా తమ ముఖ్య వార్తల సమయంలోని విరామంలో “కులం ఒక వెనుకబాటు తనం” “కులం గోడల్ని కూల్చేద్దాం” అనే కాప్షన్లూ వేస్తూ ప్రజల్ని చైతన్య పరుస్తూ ఉంటారు. కుల గజ్జి అనే రసవత్తర నాటకాన్ని ప్రదర్శించారు. ఆయన అమెరికాలోని తెలుగు వారి తానా సభలలో కుల నిర్మూలన ఆవశ్యకతలపై ప్రసంగించారు. తన కార్యాలయాల్లోని సిబ్బంది కుల చిహ్నాలు పేర్లు వాడటం నిషేదించారు. అందుకు ‘టివి9’ను అభినందించాలి.

14. ఇతర పేపర్లలోనూ కులనిర్మూలన వార్తలు, వ్యాసాలు రావటం ఈ మధ్య ఎక్కువయింది. పరువు హత్యలకు ప్రచారం లభిస్తుంది.

15. ఆంధ్రజ్యోతి పేపరు కార్టూనిస్ట్ శేఖర్ కుల కాన్సర్ అనే కార్టూన్ పుస్తకం ఈ మధ్య విడుదలయింది. నిజానికి ఆయన కాన్సర్ ముదిరి చావుకు దగ్గరలో ఉండి కూడా తనకొచ్చిన ఈ క్యాన్సర్ కంటే ఈ కుల వ్యవస్థే చాలా ప్రమాదకరమని, తన క్యాన్సర్ తనను మాత్రమే నాశనం చేస్తుందని, కాని కుల వ్యవస్థ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుంది అని చెప్పటం మనకెందుకులే అని అనుకునే వాళ్లను, జాడ్యం చాదస్తం ఉన్న వాళ్లను కూడా కదిలిస్తుంది. ఈ మధ్యే తను చనిపోయారు. తన ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిద్దాం.

16. నా కారు కొన్న ఆనందంతో పూజకై గుడికి (హైద్రాబాద్ నడిబొడ్డున బంజారా హిల్స్‌లో వెళ్తే అక్కడున్న పూజారి పూజకై నన్ను మీ కులదైవం ఏది అనడిగి, నన్ను చూసి నీల్లు మింగటం హిందూ మత ప్రక్షాళన అవసరాన్ని గుర్తు చేసింది.

17. ఇతర వివరాలు కొన్ని “dromprakashderma.” అని ఇంటర్నెట్‌లో పరిశీలిస్తే కనిపిస్తాయి.

18 ఈ మధ్య నమస్తే తెలంగాణ పేపర్లో కులాంతర వివాహితులకు, ప్రేమికులకు ఆసరాగా లవర్స్ హెల్ప్ లైన్ రావటం జర్గింది.

అవి 1. కుల నిర్మూలన సంఘం : 92461 72133, 92471 62133

2. ప్రగతిశీల మహిళా సంఘం, 7వ లైన్, విద్యానగర్, 040–2760 7884.

3. బహుజన స్టూడెంట్ ఫెడరేషన్, ఉస్మానియా యూనివర్సిటీ : 96180 51684

4. విజయ్, ఒయుజెఎసి : 98663 35844

5. ఎఐఎస్ఎఫ్ కార్యాలయం, 407, అమృత ఎస్టేట్, మినర్వా పక్కన, హిమాయత్ నగర్.
6. పిడిఎస్‌యు, ఒయు రోడ్, విద్యానగర్, 040 – 2766471.
7. ఆర్య సమాజం : 93913 86721, 97018 91862, 8374228562
8. రాంకీ గారు : 99891 89250.

# భావ సారుప్య వ్యక్తులు, శక్తులతో పరిచయ క్రమము, చర్చలు

పై విధంగా కొన్నాళ్లు అధ్యయనం, నిరీక్షణ తర్వాత, ఒకసారి దిన పత్రికలో ఒక ప్రకటన చూసాను.

"కులాంతర వివాహితులు మీ పిల్లలకు పాఠశాలల్లో లేదా ఇతర సంస్థల్లో కులం పేర్లు పెట్టకండి".

ఇట్లు

**కుల నిర్మూలన సంఘం**

హేతువాద సంఘం.

అని ఉంది అలా ఈ రెండు సంఘాలు నాకు సంబంధించిన భావాలతో ఉన్నాయి అని అనుకున్నాను.

అప్పట్లో మా అత్తగారి ఊరు బెంగుళూర్‌లో నాకొక వీధిలో (2009లో) కర్ణాటక విచార వేదిక (హేతువాద సంఘం) అని వ్రాసి ఉన్న బోర్డు ఓ ఇంటి ముందు కనపడితే, అందులోకి పోయి పెద్దాయన నటరాజన్ (కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు) పరిచయం చేసుకొని చర్చలు జరిపాను. వాళ్ళ కార్యవర్గ సభ్యులు, ప్రొఫెసర్ రమేష్, డా॥కేశవ్ రావ్ పరిచయం అయ్యారు. ఇప్పటికి వాళ్ళను బెంగుళూర్ పోయినప్పుడు కలుస్తూ వాళ్లు మన విషయం ఎంతో ఆసక్తిగా చర్చిస్తూ ఉండగా పరిచయం కొనసాగుతుంది. వాళ్లు మత రహితం వైపుగా, అన్ని ప్రతి బంధకాల వైపుగా ఆలోచించినా, మనతో చాలా స్నేహంగా ఉంటారు.

అలా ప్రొఫెసర్ రమేష్, వివిధ సంఘాల్లో చురుకుగా ఉన్న నేపథ్యంలో ఒకసారి హైద్రాబాద్‌కు వస్తూ నాకు ఫోన్ చేశారు. "మనలాంటి భావాలు ఉన్న కుల నిర్మూలన

పోరాట సమితి ఆధ్వర్యంలో బషీర్ భాగ్ ప్రెస్ క్లబ్‌లో 'అంటరాని వసంతం' అనే పుస్తక ఆవిష్కరణ జరుగుతుంది. ఆ పుస్తకం కన్నడ భాషానువాదం నేను చేసాను. మీరు రండి" అని పిలువగా అక్కడికి పోయి దుడ్డు ప్రభాకర్, అభినవ్ లాంటి నాయకులతో పరిచయం చేసుకున్నాను. కాని ఆ సభలో వక్తలు మాట్లాడుతూ నా కులం ఇది అని సంబోధిస్తుంటే, సరే వాళ్ల భావాలు కొంత విభేదిస్తున్నాయని, కొన్నాళ్ల తర్వాత వాళ్ళను కలువచ్చని అక్కడ్నుంచి వచ్చేస్తుండగా అక్కడ ఒక బుక్ స్టాల్ ఉండటం, కుల రహిత సమాజం అనే పుస్తకం దొరకటం, దాంట్లోని చిరునామాతో డి.జి.రామారావు గారిని (కుల నిర్మూలన సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరు) కలిసాను.

కుల నిర్మూలన సంఘం : ఆవిర్భావం 40 సంవత్సరాల క్రితం కుల నిర్మూలనా సదస్సు కొన్ని రోజులు నిర్వహించబడగా, అక్కడికి చేరిన భావ సారుప్య శక్తులు లవణంగారు, సురమౌలిగారు, వీరస్వామి గారు డి.జి.రామారావు గారి నాయకత్వంలో కుల రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా ఏర్పడింది. ఆ దిశగా కులాంతర వివాహాలు జరిపారు. ప్రతి సంవత్సరం జనవరి 26న, హైద్రాబాద్‌లోని ఇందిరా పార్కులో కులాంతర వివాహితుల సమ్మేళనము జర్పుతారు. ఇప్పటికి కులాంతర వివాహాలు, కొన్ని మతాంతర వివాహాలు ఆ సమ్మేళనంలో జర్పుతారు. దశాబ్దం నుంచి "కుల రక్కసి దహణం"ను హోలీకి ముందురోజు వైభవంగా జర్పుతారు. సభలు నిర్వహిస్తారు. చాలామంది భావ సారుప్య శక్తులు వచ్చి సంఘీభావం తెలుపుతారు. అందులో కమ్యూనిస్టులు, నారాయణ గురు అనుచరులు, హేతువాదులు, ఆర్య సమాజ్ వాదులు, బౌద్దులు. సిద్ధి సమాధి యోగా, వివేకానంద ఫౌండేషన్ స్వామిజీలు వస్తూ సంఘీభావం తెల్పుతూ ఉపన్యాసం చేస్తారు.

అలా నాకు వాళ్లతో పరిచయం ఏర్పడింది. ఈ సంఘంలో ఎక్కువ శాతం కులాంతర వివాహితులు ఉండటం. కులం పేర్లు తీసివేసుకోవటం గమనార్హం. మొదట్లో వాళ్ల జర్పిన రాష్ట్ర మహాసభల్లో, 1980లో భవనం వెంకట్రామ్ రెడ్డి గారు, వచ్చి వీళ్ల విన్నపం మేరకు తన పేరులోని రెడ్డి తీసివేసి వెంకట్రామ్‌గా మార్చుకున్నారు. తను అప్పట్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి.

ఈ సంఘ వ్యవస్థాపకులు డి.జి.రామారావుగారిని కలిసి చర్చించటం జర్గింది. అసలు కుల నిర్మూలన సంఘం అని పేరు పెట్టక కుల రహిత సమాజమో లేదా కుల రహిత సంక్షేమ సంఘమో, కులాంతర వివాహితుల సంఘమో అని పేరు పెడ్తే

2, 3 సంవత్సరాల ముందే కలిసే వాడినని కొంత విభేదించాను. కాని దాని వెనుక వాళ్ల కాంక్ష దాగి ఉందని అర్థం చేసుకున్నాను.

రామారావుగారు మాట్లాడుతూ "పార్లమెంట్లో ఎమ్.పి లు మన మీద జోకులేసుకుంటున్నారని, మనం కూడా ఒక కులం వలే ప్రవర్తిస్తున్నట్లు చెప్పుకుంటున్నారని, అందుకే మన వాళ్లందర్ని (భావ సారుప్య వాదుల్ని) కల్పి నేను తప్పు చేసానా అని తను అంటే, "సార్ మనలో ఎవరన్నా పార్లమెంట్‌లో ఉంటే కుల నిషేద బిల్లు పెడితే అప్పుడు వాళ్లకు అర్థం అవుతుంది" అని నేను అనడం జర్గింది. తను "అయినా ప్రతి ఇంటి ముందు కుల నిర్మూలన కేంద్రం అని పెట్టుకోమని" నిర్ణయించినట్లు చెప్పారు.

ఒక పెద్ద మనిషి, భావ సారుప్యవాది మొదటగా దొరికారు అనుకుని ఉత్సాహంగా ఉన్న మూడవ రోజే డి.జి.రామారావుగారు కీర్తి శేషులు కావటం జర్గింది. సంతాప సభ సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో జర్గింది. అక్కడే చాలా మంది భావసారుప్య వ్యక్తులు వక్తలుగా, శ్రోతలుగా చాలా మందిని కలువగల్గాను. వక్తల ఫోన్ నంబర్లను రామారావు గారి పెద్ద కుమారుడు సురేశంగారు ఇవ్వగా అప్పట్నుంచి ఒక్కొక్కరిని కలవటం జర్గింది.

ఒక ఉద్యమం నిర్మించాలంటే భావసారుప్యత ఉన్న మేధావులను, అభ్యుదయ వాదులను కలవాలి. ఈ విషయాన్ని చెప్పి నిరూపించిన ప్రముఖులలో ఈ మధ్య నాకు తెలిసి బహుజన సమాజ వ్యవస్థాపకులు కాన్షీరామ్ ఉన్నారు. తనైతే మొదట్లో సైకిలు మీద పోయి కలుస్తూ ఉండేవారట. అలాగే తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపకులు కెసీఆర్ కూడా కలిసేవారట. రెండు రాళ్లు రాపిడి అయితేనే కదా మంట పుడుతుంది.

5, 6 సంవత్సరాల నుండి (2010 నుంచి) కలవటం అనే కార్యక్రమం నిర్విఘ్నంగా జరిపాము. ప్రతి ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం మూడు గంటల మధ్యలో సుమారుగా 2 గంటలు గడిపి వాళ్లతో అభిప్రాయాలు పంచుకుంటూ, మా ప్రతిపాదనలు చెప్పుతూ చర్చలు చేస్తూ పోయేది. ఎక్కువ శాతం వాళ్ల కుటుంబ సభ్యులూ మాతో చర్చల్లో పాల్గొనేది. మేమెవరిని కలుస్తూ ఉంటామో, కలిసేది ముందుగానే మాతో ఎక్కువగా కలిసి పోతున్న మా సహచరులకు మరియు ఆ వీధికి దగ్గర్లోని మా పరిచయ భావ సారుప్య వ్యక్తులకు తెలుపుతూ ఉండేది. తద్వారా ఓ స్నేహవారధి అందరి మధ్య పెంపొందించేందుకు ప్రయత్నించేది.

ఈ కలవటంతో మొదట చాలా ఉత్సాహంగా నాకు తోడుగా సునీల్, వర్ణాంతర వివాహ వేదిక నిర్వాహకులు లక్ష్మీ నాగేశ్వర్, తర్వాత క్రిష్ణచందర్ గార్లతో వందకు పైగా సమావేశాలు వివిధ వ్యక్తులతో, సమూహాలతో జరిగాయి. వీళ్లకు తోడు అప్పుడప్పుడు గుత్తా జ్యోత్స్నగారు, తన సోదరుడు ఉదయ్, ఉషా గార్లు, యశోద హాస్పిటల్ (రేడియో డయాగ్నోసిస్ విభాగానికి సంబంధించిన) శ్రీనివాస్, మాధవ్ (లాయర్) గారు, ఇంద్రవెల్లి రమేష్ గారు, (సీనియర్ పాత్రికేయులు), సత్యాబాయి గారు (నారాయణ గురు) ఈశ్వర లింగం గారు కీ॥శే॥ మునప్ప గారు, నర్సింహ మూర్తి గారు తదితర మా సహచరులతో ఈ సమావేశాలు మరింత ముందుకు వెళ్లాయి.

# సమావేశాలు-భిన్న ప్రాంతాలకు విస్తరణ

వందకు పైగా ఒక్కో కుటుంబం లేదా వ్యక్తులతో కొన్ని సంవత్సరాలుగా సమావేశాలతో పాటు కొన్ని పెద్ద సమావేశాలు, మరియు భిన్న ప్రాంతాలవైపు భావ విస్తరణకై మా ప్రయత్నాలు కొనసాగాయి. ఉదాహరణకు కొన్ని ఇక్కడ ఇవ్వటం జర్గింది.

1) జిడ్డు కృష్ణమూర్తి, దివ్య జ్ఞాన మందిర సమావేశం : రఘుపతి గారు, అధ్యక్షులు పిలువగా మల్కాజ్‌గిరి వైపు ఉన్న వాళ్ల దివ్యజ్ఞాన మందిరంకు పోయి అక్కడకు చాలా మంది పెద్దలు రాగా అక్కడ "కుల నిర్మాలన" పై వక్తగా వ్యవహరించటం జర్గింది. చాలా ఉత్సాహంగా చాలా మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. ఒక పండు ముసలావిడ తన కూతుళ్లు వేరే కులం వారిని చేసుకొని తనకు క్రమంగా దూరం అయ్యారని ఆర్థంగా చెప్పటం గమనార్హం.

2) శరీర అవయవ దానం రాష్ట్ర అధ్యక్షులు సీతా మహాలక్ష్మిగారు పిలువగా విశాఖ పట్నంకు గుత్తా జ్యోత్స్న, లక్ష్మి నాగేశ్వర్ గార్లతో పోయి వారి సమావేశంలో మాట్లాడడం జర్గింది. అక్కడ కొంత మంది ప్రతి స్పందన మరువలేనిది (వివరాలు వ్యక్తుల పరిచయాల్లో ఉంది).

3) మానవ వికాస వేదిక వాళ్ళు నిర్వహిస్తున్న ప్రతి మాసంలో జర్గుచున్న "కలుసుకుందాం – తెలుసుకుందాం" కుటుంబాల సమావేశాలు (రెండు భిన్న ప్రాంతాల్లో రెండు సార్లు మాట్లాడడం జరిగింది. వీళ్ళకు మత రహిత వాదమూ ఉన్నా, దేశీయ భావజాలం, భావ సారుప్యత దృష్ట్యా కుల నిర్మూలన వైపు చాలా మట్టుకు, దాదాపు అందరు అమితాసక్తి కనపరుస్తున్నారు. మన శాస్త్రీయత, నిర్మాణ సరళి వాళ్ళను ప్రభావితం చేశాయి.

4) పొద్దు దినపత్రిక ఎడిటర్, బైస రాందాసుగారు తెలంగాణ కుల సంఘాల జెఎసి కన్వీనర్ ఇంట్లో నిజామాబాద్‌లో ఐదుగురితో సమావేశమై చర్చించడం జరిగింది. జ్యోత్స్న గారి పిలుపు మేరకు స్థానిక న్యూడెమొక్రసీ పార్టీకి సంబంధించిన కౌన్సిలర్లు (నర్సయ్య, నర్సిములు గార్లు), ఎడిటర్ రాందాసుగారు, సీనియర్ జర్నలిస్టు అయిన తన భార్య ఈ సమావేశంలో ఉత్సాహంగా పాల్గొని పెద్ద చర్చ చేశారు.

అలాగే నిజామాబాద్‌లో మాధవ రావు న్యాయవాది, పౌర హక్కుల సంఘం, డా॥కేశవ్‌రావు, చర్మ వ్యాధి నిపుణులు, ఎపిఎస్ఆర్‌టిసికి సంబంధించిన రామకృష్ణ, రాజేశ్వర్ టిడిపి గార్లతో వివరంగా చర్చ జర్గింది.

అలాగే జ్యోత్స్న గారి స్నేహితురాలు, అభ్యుదయ వాది  వివిధ విద్యాసంస్థల నిర్వాహకులు అమృతలత గారు ఆర్మూర్‌లో పరిచయం అవటం, వారి ఆతిథ్యంను స్వీకరించటము జర్గింది.

5) పొద్దు దినపత్రిక ఎడిటర్ మేనకోడలి కులాంతర వివాహానికి ఆహ్వానంపై నిజామాబాద్ వెళ్లటం, అక్కడ పెళ్లిని స్టేజి వివాహములాగా జరుపగా నాచే పెళ్లి ప్రమాణాలను చేయించటం జర్గింది. ఆ స్టేజీ వివాహానికి చాలా మంది అభ్యుదయ వాదులు (బిఎస్‌పి, కమ్యూనిస్ట్‌లు, టిడిపి, హేతువాదులు) రావటం ఒక ఆకర్షణఐతే, మరోవైపు ఇరు కులాల వందల సంఖ్యలో బంధు మిత్రులు వాళ్ళ నిశ్శబ్ద గంభీర వాతావరణం మరోవైపు ఆకర్షణైతే, అలాంటి వాతావరణంలో కుల నిర్మూలనా సంఘ ప్రతినిధిగా నన్ను పిలిపించి, నాద్వారా పెళ్ళి ప్రమాణాలు చేయించి, "కుల నిర్మూలణ" పై ఓ ఇరవై నిముషాలు మాట్లాడింపచేయటం, ఈ కార్యక్రమాలన్నిటికి మన పొద్దు పత్రిక ఎడిటర్ బైస రాందాసు గారు  ప్రోత్సహించటం మరువ లేమని చెప్పొచ్చు.

6) కుల నిర్మూలన సంఘం (కు.ని.స) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రతీ సంవత్సరం నిర్వహించే

ఎ) కులాంతర వివాహిత సమ్మేళనం, ఇందిరా పార్కులో, అధ్యక్షులు దేవదత్‌గారి ఆహ్వానం మేరకు కుల రహిత భావ వ్యాప్తి స్వానుభవంపై మాట్లాడటం జర్గింది.

బి) కుల రక్కసి దహణం సందర్భంగా జరిగే ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో

పెద్ద ఎత్తున జరిగే సమావేశంలో, అధ్యక్షులు (ప్రస్తుత) సి.ఎల్.ఎన్. గాంధీ గారి ఆహ్వానంపై భావ వ్యాప్తిపై మాట్లాడటం జర్గింది.

సి) కు.ని.స వ్యవస్థాపకులు డి.జి.రామారావు గారి మరో మానసపుత్రిక, ఉప్కార్ (అనే ఎన్.జి.ఓ) సైఫాబాద్ కార్యాలయంలో కార్యవర్గ సభ్యుల సమావేశంలో.

డి) కు.ని.సం సెక్రటరీ, వర్ణాంతర వివాహ వేదిక నిర్వాహకులు లక్ష్మీ నాగేశ్వర్ గారు ఆహ్వానించగా, ఓ కులాంతర పెల్లిచూపులు కార్యక్రమంలో ఓ వైపు కమ్యూనిస్టు బంధువులు, మరోవైపు దళిత బంధువులు వచ్చిన మరో గంభీర నిశ్శబ్ద వాతావరణంలో కుల నిర్మూలనపై నాచే మాట్లాడించటం జర్గింది.

7) శాంతిచక్ర ఇంటర్నేషల్, వారి కార్యవర్గ సమావేశాల్లో ఓ రెండుసార్లు వారి ఆహ్వానంపై "కుల నిర్మూలన - ఆవశ్యకత" అనే అంశంపై వక్తగా వ్యవహరించటం జర్గింది. లక్డీకపూల్‌లోని గ్లోబల్ అంబేద్కరిస్ట్ సెంట్రల్ హాల్, సామ్రాట్ కాంప్లెక్స్‌లో సమావేశాలు, క్యాస్ట్ ఫ్రీ ఇండియా రన్ సందర్భంగా నిర్వహించారు.

ఈ సంస్థ, దాని అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డ్ గ్రహీత నర్రా రవికుమార్ గారి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా బాబాసాహేబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కొన్ని వేల మంది యువతి, యువకులు, చాలామంది సినీ రాజకీయ మరియు అభ్యుదయ వాదులు తరలి రాగా, పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తూ కుల రహిత భావజాల ప్రదర్శణలతో 'క్యాస్ట్ ఫ్రీ ఇండియా' అనే ఏకైక నినాదంతో 2కె రన్ నిర్వహిస్తారు. ఇది నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా నుండి టాంక్ బండ్ దగ్గరి అంబేద్కర్ విగ్రహం వరకు ఉంటుంది. దీనికి ప్రధాన సమయం ఉదయం 6.30 నుంచి 8.30 వరకు. వీరి కుల రహిత భావజాల వ్యాప్తి అంత పెద్ద ఎత్తున జరగటం, దానికి దేశ వ్యాప్తంగా డిఐసిసిఐ అండదండలు ఉండటం, కార్యక్రమాలు చేయటం మనం గర్వించదగ్గది. దీనికి మీడియా ప్రచారం, అనేక సంస్థల విరాళాలు, భాగస్వామ్యం ఆహ్వానించ దగ్గ పరిణామం.

8) విజయవాడలోని నాస్తిక కేంద్రం అధ్యక్షుడు లవణం గారితో, లక్ష్మీ నాగేశ్వర్ గారి సమక్షంలో సమావేశం.

9) బెంగ్లూర్‌లో నటరాజన్ గారు అధ్యక్షులు కర్ణాటక విచార వేదిక సంఘం, డా॥ కేశవ్‌రావు, ప్రముఖ రచయిత, ప్రొఫెసర్ రమేష్ పౌర హక్కుల సంఘం ప్రముఖులతో సమావేశంలో చర్చలు.

10) ముంబయి లోని ప్రతిబింబ్ ఇంటర్ కాస్ట్ మ్యారేజీ బ్యూరో నిర్వాహకులు, అన్వేష్ బగ్వే, శివాజీ పవార్‌లతో ఫోన్‌లో పలుమార్లు చర్చలు.

11) ఇంకా విజయలక్ష్మి గారు, స్వాదార్, ఎన్.జి.ఓ నిర్వాహకులు ద్వారా మహబూబ్‌నగర్‌కు.

12) నల్లగొండలో డా॥ చెరుకు సుధాకర్ (ప్రముఖ రాజకీయ నాయకులు)తో సమావేశం ద్వారా.

13) పాండు రంగారావు ద్వారా మిర్యాలగూడకు చేరిందని చెప్పవచ్చు.

14) కుల వివక్ష వ్యతిరేఖ సంఘ కార్యాలయం (ఆర్.టి.సి క్రాస్ రోడ్, పాత ఓడియన్ థియేటర్ ప్రక్క సందులో) ప్రధాన కార్యదర్శి గంగాధర్‌తో సమావేశం – సుదీర్ఘ చర్చలు. అక్కడికి టివి9 సాంబ శివరావు (వెలిప్రేమ షార్ట్‌ఫిల్మ్), సర్వేశ్వర్ గారు, క్రిష్ణచంద్ గారు, ఓ యువ కార్యకర్త పాల్గొని చాలా ఆసక్తిగా చర్చల్లో పాల్గొన్నారు. కొన్ని ప్రశ్నలు – సమాధానాలు.

**ప్రశ్న :** కుల రహిత సమాజాన్ని అన్ని రకాలుగా స్థిరీకరించుటకు పెద్ద మొత్తంలో ఆర్థిక మద్దతు అవసరం కదా.

**నేను :** సూత్రీకరణ వంద మంది చురుకైన కార్యకర్తల సమీకరణ, తర్వాతే ఏదైనా.

**ప్రశ్న :** బుద్దిజం కూడా కొంతమంది రాజులు స్వీకరించి పోషించటం వల్లే కదా శర వేగంగా వ్యాపించింది.

**నేను :** బుద్దిజం కూడా ముందు సూత్రీకరణం మరియు స్తిరీకరణం తర్వాతే రాజుల ప్రమేయం మొదలైంది.

దీనిని మత మార్పిడి – దాని ఫలాలతో టీవి9 సాంబశివరావు గారు పోల్చారు.

**ప్రశ్న :** పెళ్ళిల్లు చేసుకుంటారు. కాని ఉద్యోగం గూర్చి మళ్ళీ కులం మీద ఆధార పడ్తారు కదా.

ఈ సారి సమాధానం సాంబశివరావు గారి నుంచి "ఉద్యోగం కూడా ఇస్తారు. దాని కోసం కులం మీద ఆధారపడాల్సిన అవసరం లేదు."

అలా సంఘస్ఫూర్తి, సంఘబలం గూర్చి అవగాహనతో ఆయన భరోసా ఇచ్చారు. ఆ స్ఫూర్తి అందరిలో ఆహ్వానించదగ్గది. ఎందుకంటే ఐక మత్యమే మహాబలం కదా.

15) సుందరయ్య విజ్ఞాన భవన్‌లో ముఖ్యులతో సమావేశం : భాగ్‌లింగంపల్లి కార్యాలయంలో సిపిఎమ్ ప్రధాన నాయకులు జి.రాములు గారు, ప్రజాశక్తి ఎడిటర్స్ వినయ్‌గారు, సిద్దయ్య గారు, సీనియర్ ప్రజాశక్తి జర్నలిస్టు టి.వి.రమణగారు నిర్వహించగా ఓ రెండు గంటలు చాలా స్ఫూర్తితో జర్గింది. చర్చలు సాగాయి. కుల రహిత వాదాన్ని అందరు గుర్తించారు.

రాములు గారు మాట్లాడుతూ కులం అనే రోగాన్ని ముందు గుర్తించాలని, జనాలు బయట పడటానికి ప్రయత్నించాలని ఆకాంక్షించారు. జస్టిస్ పున్నయ్య కమీషన్‌తో కుల నిర్మూలనకు తాను సూచించిన సలహాలు వివరించారు. కులాంతర రిజర్వేషన్లు అందరికి వర్తింపచేయటం (కొద్దిగా ఎక్కువ తక్కువలుగా), నాయకులకు కులాంతర వివాహం జరగకపోతే రాజకీయ సన్యాసం చేయట మొదలగునవి జస్టిస్ గారికి తెలిపినట్లు వివరించారు. కుల వివాహాల వల్ల అంగ వైకల్య సంతానం అనే అధ్యయనం ప్రఖ్యాత సిసిఎమ్‌బి సంస్థల్లో జర్గి నిరూపించ బడినట్లు తెలియజేశారు. మన పుస్తకంను తనకు పంపమని, అప్పుడు కొన్ని వివరాలు జోడించటానికి ఇస్తామని చెప్పారు. మన సమావేశాలు సుందరయ్య భవన్‌లో పెట్టుకోవాల్సిందిగా ఆహ్వానించారు. నన్ను కూడా అక్కడి సమావేశాలకు రమ్మని సూచించారు. వినయ్‌గారు చాలా ఆసక్తిగా చర్చల్లో పాల్గొన్నారు.

ఇక టి.వి.రమణ గారు, "నేను కాలేజీ విద్యార్థులను వాళ్ల చదువులను దృష్టిలో పెట్టుకొని ఎక్కువగా ప్రోత్సహించట్లేదని చెబితే" తాను విబేధించారు. మంచి కార్యకర్తలకు విద్యార్థుల్లో కొదవలేదని, ఇప్పటి యువకులు అన్నిట్లోనూ రాణించ గల్గుతున్నారని తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూ, చదువులోనూ రాణించిన వైనాన్ని తెలియజేసి నన్ను ఆలోచింపచేశారు. ఇంకా చాలా మందిలా కుల నిర్మూలణ గూర్చి మాట్లాడి, మర్చిపోకుండా పట్టించుకోవాలని నాకూ పిలుపునిచ్చారు.

15) గుత్తా సుబ్రహ్మణ్యం గారితో : గంధంగూడలోని వాళ్ల నివాసంలో సమావేశం : తను, తన భార్య, కూతుర్లు, జ్యోత్స్నగారు, ఉషాగారు, నాతో లక్ష్మీ నాగేశ్వర్ గారు, సునీల్ గారు, నా భార్య డా॥ కవిత, కూతురు వైభవి, జ్యోత్స్నగారు ఆహ్వానించి సమావేశం జరిపారు.

సుబ్రహ్మణ్యం గారు, స్వాతంత్ర్య సమర యోధులు, 100 సంవత్సరాల వయసు. అంతా విని తన హేతువాద భావజాలంతో "అసలు వ్యక్తి బ్రతకడానికి ఒక ఫిలాసఫి అవసరం అని, ప్రేమ ఫిలాసఫిలో ముఖ్య భాగమని, కుల వ్యవస్థ ప్రేమకు వ్యతిరేకంగా పనిచేస్తుందని అందువల్ల నీ కులరహిత భావజాల వ్యాప్తి కొనసాగాలని" ఎంతో హుందాగా, లోతుగా వివరించారు.

**16) అనంతాచార్య గారితో సమావేశం :** కెపిహెచ్‌బి లోని వారి స్వగృహంలో సమావేశం : తను, తన భార్య అరుణ గారు, నేను, నాతో సునీల్ గారు, లక్ష్మీ నాగేశ్వర్ రావు, డి.జి.రామారావు గారి భార్య వెంకటేశ్వరీ గారు, జగదీష్‌గారు, (విశాలాంధ్ర సీనియర్ జర్నలిస్టు పెద్ద మనిషి), మంచి ఆహ్లాదకర వాతావరణంలో, మంచి చర్చతో ముగిసింది.

అరుణ గారు ప్రతిస్పందిస్తూ "కొన్ని దశాబ్దాలలో కుల నిర్మూలన జరుగదు అని అభద్రతకు లోను కావాల్సిన అవసరం లేదని, బౌద్ధిజం, లెనినిజం అనేది, 20 సంవత్సరాల్లోనే ఎక్కువగా వ్యాప్తి చెందిందని" చెప్పారు.

విదేశాల్లో చదువుకుంటున్న సంతానంకు మనము నిర్మింప తలపెట్టిన ఆశ్రమము, విధి విధానాలు ఎలా తెలియజేయవచ్చో ఆరా తీసారు. నిజానికి ఏ భావజాలమైన ప్రారంభం, దాని కేంద్ర బిందువు లాంటి నిర్మాణాలతో మొదలై, అందులో విషయం, ఉంటే దానంతటదే వృద్ధి అయి శాఖోపశాఖలై ఎంతటి దూరాన్నైనా విస్తరిస్తుంది.

సర్టిఫికెట్లలో కులం ఆనవాల్లు జగదీశ్ గారు చెప్పగా, దానికి "పై విశ్లేషణనే వర్తిస్తుందని తెలిపాము. అంటే మొదట భావ వ్యాప్తి, తర్వాత తర్వాత మన స్వాతంత్ర్యపు హక్కు, భావ వ్యాప్తి హక్కు ద్వారా జి.ఓ లను పొందవచ్చని, న్యాయవాదులు, మన భావజాలకులు, మన రాజకీయ నాయకులు దానిపై దృష్టి పెడ్తారని" తెల్పటం జర్గింది.

**17) టి.వి. నారాయణగారితో సమావేశం :** మాజీ క్లాస్ వన్ ఆఫీసర్. ఆర్యసమాజ భావజాలం, అనుసరిస్తున్న వ్యక్తి. కుల నిర్మూలనా వాది. ఆర్య సమాజంలో గుణ కర్మ వర్ణ వ్యవస్థ కూడా అనవసరం అని ముందుచూపుగా చెప్పిన వ్యక్తి.

స్వామి దయానంద సరస్వతి ఆర్య సమాజం వ్యవస్థాపకుడు, అప్పటి రాజుల వ్యవస్థ కాలంలోనే 'ఒకే తండ్రికి పుట్టిన బిడ్డలకు కూడా వారి గుణ కర్మలనుసారం వర్ణ వ్యవస్థ వర్తిస్తుందని అనువంశ వర్ణ వ్యవస్థ చెల్లదు" అని ధైర్యంగా అప్పటి అననుకూల పరిస్థితుల్లో కూడా ఎదురించి చెప్పినారు. ఇదే భగవద్గీతలోనూ ఉంది.

మనువాదంలో వర్ణ వ్యవస్థలో చండాలులు, అతి చండాలు అనే వర్ణణలు వినిపిస్తాయి.

రాజుల కాలంలో వారి బలోపేతానికి సహకరించే సంస్కృతి, భాషా పాండిత్యాన్ని పెంపొందించే క్రమంలోని భావజాలంను, ఇప్పటి భిన్న పరిస్థితులకు అనుగుణంగా (అంటే ప్రజలే కేంద్రంగా ఉన్న ఇప్పటి పరిస్థితుల్లో) త్యజించటం లేదా వర్గ సమీకరణను, కుల వ్యవస్థకు దూరంగా ఉంచటమే ఇప్పటి అవసరం. పైగా ప్రతి వ్యక్తి వేడినీళ్లు, చల్లనీళ్లు లాగా రెండు రకాలు అంటే ఒక శ్రామిక, ఒక మేధో సంపత్తికి సంబంధించిన పనులు చేస్తే కాని ముందుకు పోయే క్రమంలో అతి వర్ణ, వృత్తి అనువంశిక వర్గ సమీకరణం తక్షణం నిలిపి వేయక తప్పదు. ఎప్పుడైతే అనువంశిక వర్గ సమీకరణంగా వర్ణ వ్యవస్థ అభివృద్ధి చెందిందో అప్పుడే వర్ణ వ్యవస్థ యొక్క గుణకర్మ (స్వభావ) పునాదులు నశించాయి. ఆ విషయాన్ని గుర్తించైనా ఈ వర్ణణలను ఆపడం మానవ కళ్యాణానికి అవసరం.

**కుల భాషను మార్చాలి :** ఎందుకంటే చెప్పులు కుట్టేవాళ్ళు, పూజలు చేసేవాళ్ళు, కుండలు చేసేవాళ్ళు సరిపోతుంది. దానికి అనువంశీకరణ జోడించే భాష మాదిగ, బ్రాహ్మణ, కుమ్మరి అంటూ ప్రపంచంలో ఎక్కడా లేని భాషను వాడటం అవసరం లేదు. అప్పటి రాజుల కాలంలో అభివృద్ధి చెందిన సభ్యత లేని బానిస భాష. ఇప్పటి అతి పెద్ద ప్రజాస్వామ్యంలో పనికిరాని హీన భాష. కుల భాషకు ప్రత్యామ్నాయ భాషను అభివృద్ధి చేయాలి కుల భాష నిషిద్దము.

**18) దేవదత్తు గారు :** మాజీ లేబర్ కమీషనర్, 40 సంవత్సరాలుగా కుల నిర్మూలనా సంఘంలో చురుకైన పాత్ర. కుల రక్కసి దహన (హోలీ పండుగ ఒక రోజు ముందు) రూప కర్త. (ప్రతి సంవత్సరం దర్నాచౌక్, ఇందిరా పార్కు లో సాయంత్రం గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు). ఆయన తన అనేక ప్రసంగాలలో మనమంతా గుర్తు పెట్టుకొనే విషయం చెప్తూ ఉంటారు. అది "మన దేశం పలుమార్లు విదేశీయులు (ఆంగ్లేయులు, మహమ్మదీయ రాజులు) దండయాత్రలు చేసి గెలవటానికి (వారు మనదేశంలో 5% దేశంగా, చిన్న చిన్న రాజ్యాలతో ఉన్నా

కూడా) కారణం, బహిరంగ నిజం అప్పట్లో మన దేశంలో తక్కువ సంఖ్యలో ఉన్న క్షత్రీయులు మాత్రమే యుద్ధం చేయటం. కుల వ్యవస్థ విభజన వల్ల మిగిలిన వారు యుద్ధంలో పాల్గొన లేకపోవటమే మన దేశ చరిత్ర మరువకండి. ఆ చరిత్ర పునరావృతం కాకుండా చూస్కోవటం, సాంస్కృతిక పరివర్తనా బాధ్యత మనందరిపై ఉంది. (ముఖ్యంగా హిందూ రాజుల చరిత్రలో వారిలో వారు కొట్లాడుకోవటం తప్పితే వేరే దేశాలపై యుద్దములు చేసిన చరిత్ర దాదాపు ఉండదు. ఆ విషయములో మన చరిత్ర సౌమ్యం, శాంతి కాముకం.)

పై విషయాన్నే నేనొకసారి విశ్వ హిందూ పరిషత్ (విహెచ్‌పి) జోనల్ సెక్రటరీ శంకర్ రెడ్డి గారితో చర్చించాను. అంటే వారి ప్రాథమ్యాలేంటని, మీరు నిజంగా జాతీయ వాదులుగా వివరించండి అని చెప్పాను. సుముఖంగా చర్చిస్తూ బలవంత మత మార్పిడ్లు వారి ప్రథమ సవాలుగా అభిప్రాయపడ్డారు. ప్రతిగా నేను దానికి గొప్ప బీజం పడటం, కుల వ్యవస్థతో బలహీనంగా ఉన్న మన దేశంలో విదేశీయులు పాగ వేసినప్పుడు కాదా, ముఖ్యంగా కుల వ్యవస్థలో క్రింది తరగతి వారు అప్పటి విదేశీ రాజుల బలవంతపు, ఆకర్షక విభిన్న పరిస్థితుల్లో మతమార్పిడ్లు అసంఖ్యాకంగా జర్గలేదా! కాబట్టి కుల నిర్మూలనను మీరు ఎందుకు ఉపయోగించుకోవట్లేదు. అని నేను వివరిస్తే ఆ విషయంలో కొంత వైరాగ్యం ఉంది అని చెప్పటం. కాని ఇటువంటి చర్చలు ఎప్పుడైనా వస్తే నన్ను పిలుస్తామని చెప్పటమే కాక, వారి మరో జోనల్ సెక్రటి. గాల్ రెడ్డి గార్కి పరిచయం చేయటం జర్గింది.

**19) సత్యాభాయి గారితో సమావేశం :** నారాయణ గురు ఇక్కడి గౌరవ అధ్యక్షులు. మన వాదన విని ఒక పేజీ రూపంలో వారి సంవత్సర, పత్రిక (Delight through teaching అనే అంశంతో దేశ వ్యాప్తి వేల ప్రతులలో) లో ఉచితంగా వేయించారు.

స్వామి నారాయణ గురు గారి ప్రధాన సందేశం తన ప్రతి విగ్రహం క్రింద చూడొచ్చు. (Fig -)

One caste, one religion, one god.
Ask not, think not, say not the caste.
Let other religion live
educate, organise, Industrialise
the only solution for universal brotherhood

నారాయణ గురు గారి పలు దేశవ్యాప్త శాఖలు, ప్రధాన మఠాలు (కేరళలో),

విద్యాసంస్థలు (SNECS - Sree Narayana educational Cultural Society) గురుధర్మలు దేశ వ్యాప్తంగా పనిచేస్తున్నాయి. వారి హైద్రాబాద్ ప్రధాన వ్యక్తులు రాజేంద్రబాబు నిర్వహించే, చెన్నయ్య గార్లు. చర్చల్లో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం వారు నిర్ణహించే ఓనమ్ ఉత్సవాల్లో చాలా మందికి కుల రహిత భావజాలంను అందిస్తూ ఉంటారు. వారి విద్యా సంస్థలు, హైద్రాబాద్‌లో, మిలిటరీ డైరీ ఫామ్ రోడ్, బోయిన్ పల్లి తర్వాత ఉంది. విద్యార్థులకు కులం పేర్లు వారి విద్యా సంస్థల్లో నిషేదించారు.

**20) మునియప్ప గారితో సమావేశం :** (సకుటుంబం), (ఆయనిప్పుడు మన మధ్య లేకున్నా, ఎంతో అస్వస్థలో ఉండి ఒక యువకుల్లాగా మాతో పలు సమావేశాలకు వచ్చేవారు). ఆయన కూతురు మాట్లాడుతూ "నాకు పదవ తరగతి వరకు కులం అంటే తెలియదు. క్రమంగా వేరే వాళ్లు చెప్తూ ఉంటే తెలిసింది" అన్నారు. దాన్ని నివారించుటకై మా కులరహిత వివాహ పరిచయం వేదిక పని చేస్తుంది. (వివరాలు తర్వాత).

**తన అత్తగారి (భారతీ)తో సకుటుంబంగా సమావేశం :** భారతి గారిది కులాంతర వివాహం. అప్పట్లో మహాత్మాగాంధీ గారి దగ్గరి నుంచి అభినందన లేఖ అందుకున్న వ్యక్తి.

వారి అమ్మాయి మాట్లాడుతూ స్కూల్లలో కులం వివరాలు అడుగుతున్నట్లు వాపోయారు. నిజానికి "కులం లేదు" అని కూడా చెప్పొచ్చని సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఉన్నాయి.

ఇక్కడి ప్రబుద్ధులు అలా చేస్తే తన స్కూలు పిల్లలకు ఎస్ఎస్‌సి లో హాల్‌టికెట్స్ జారి చేయకుండా నిలిపేసినట్లుగా గుత్తా ఉషగారు మరో సందర్భంలో చెప్పారు. తర్వాత తను పై అధికారులకు తగిన ఆధారాలు చూపగా అప్పుడు హాల్ టికెట్స్ ఇచ్చారట. ఇదంతా చేసి గెలిచినందుకు తనకు టివి9 వారు నవీన కార్యక్రమంలో అవార్డు అందజేశారు.

ప్రబుద్ధులకు మనం విపులంగా కులం లేదు అని చెప్పి తల నొప్పి తెచ్చుకునే కంటే O.C లేదా జనరల్ క్యాటగిరి అని చెప్పి కులం కాలంలో "సమ" అని పెడ్తే సరి. సమ అంటే సమభావి, సమ సమాజ వాది, సమ సమాజ భావజాలం కల వ్యక్తి.

**21) నటరాజన్ గారు :** కర్ణాటక విచార వేదిక అధ్యక్షులతో సమావేశంలో తన పేరులోని వంశం తీసి వేసి (కుల సంకేతం కాబట్టి) తన తండ్రి పేరు, ఊరి పేరు, పెట్టుకున్నట్లు తెలియజేశారు. ఈ సూచనను దాదాపుగా మా పద్ధతిలో వాడటం జర్గింది (వివరాలు తర్వాత).

**22) అంబేద్కర్ భవన్‌లో గ్లోబల్ అంబేద్కరిస్టులతో సమావేశం :** శాంతి చక్ర, ప్రబుద్ధ భారత్ వారి ఆధ్వర్యం.

మొదట 'క్యాస్ట్ ఫ్రీ ఇండియా' 2కె రన్ సన్నాహక కార్యకర్తల సమావేశానికి, కులాంతర వివాహితుల, సమ సమాజము తరపున నాకు ఆహ్వానము. కులాంతర వివాహితులకు ప్రత్యేక యూనిఫార్మ్, ప్రత్యేక క్యాబిన్ పై నాతో చర్చ. రవి కుమార్ గారు వ్యూహాల పై మాట్లాడటం. రిజర్వేషన్‌కు ఈ రన్‌కు సంబంధం లేదని, అపోహలు పెట్టుకోవద్దని విన్నవించారు. అందరు చర్చల్లో పాల్గొని తనని అభినందించారు. కాని ఒక పెద్దాయణ ఓ క్లిష్టమైన ప్రశ్న వేశారు.

"ఇక్కడున మిడిల్ క్లాస్, క్లాస్ వాళ్లను వదిలేస్తే ఎక్కువ శాతం బలహీన వర్గాలు (ముఖ్యంగా పల్లెలు, పట్టణాల్లో) ఇప్పటికీ రిజర్వేషన్ పైనే అంతో కొంతో అభివృద్ధి చెందుతున్నారు. ఇప్పుడు ఈ "Caste free India Run" తో అది కాస్తా పోతే ఎట్లా" అని సూటిగా పదునుగా ప్రశ్నించారు.

దానికి రవి కుమార్ గారు సమాధానం దాట వేశారు (బహుశా తను సమాధానం అంతకుముందే వివరంగా చెప్పారేమో?) కాని చర్చల క్రమంలో మైక్ నా దగ్గరికి వచ్చేసరికి నా సమాధానం.

"ఏమండి రిజర్వేషన్ అనేది తుమ్మితే పోయే ముక్కులాంటిదా! అయినా మీరు రిజర్వేషన్ వద్దనుకున్నా మీ ఆస్తి అంతా రాసిచ్చినా ఈ కుల వ్యవస్థ పోదు. దానికి ఎక్కువశాతం ప్రజలు, ప్రతినిధి వర్గాల్లో విచ్చల విడిగా కులాంతర వివాహాలు జర్గాలి. తగినన్ని ఉపాధి అవకాశాలు రావాలి. కులం ఆధారిత పునాదులు బీటలు కావాలి. దానికి మొదట ఆ కులాంతర సంస్కృతిని గుర్తించాలి, గౌరవించాలి. ప్రోత్సహించాలి. ఆ ప్రయత్నమే మన రవి కుమార్ గారు చేస్తున్న అంబేద్కర్ జయంతి సందర్భ ఈ 'క్యాస్ట్ ఫ్రీ ఇండియా రన్' అని నేననుకుంటున్నాను." అనగానే పై పెద్దాయన సంతోషించారు.

ఇక రిజర్వేషన్ అనేది ఈ 68 సంవత్సరాలుగా ఉంది. కుల వ్యవస్థ వేల సంవత్సరాలది. రిజర్వేషన్ మన దేశంలో మాత్రమే ఉంది. కాని హిందువులు వున్న

ఏ ఇతర దేశాలలో కూడా రిజర్వేషన్ లేకున్నా కుల వ్యవస్థ బలంగా ఉంది. (అమెరికాలో కూడా) అయినా రిజర్వేషన్ అనేది తమ వర్గం అభివృద్ధి చెందటానికి ఉపయోగించుకునేది. అది కులం కాని, స్పోర్ట్స్ కోటా కాని మరియే ఇతర కోటా కాని. చివరకు రేపు కుల రహిత వాదులము సమాజ అభివృద్ధి క్రమంలో అంతగా ముందుకు పోక ఓ 5 సంవత్సరాలు సంఖ్యాపరంగా స్థిరంగా ఉంటే ఆ సంఖ్య నిష్పత్తిలో మేము రిజర్వేషన్ పరిమిత కాలానికి మరో 5 సంవత్సరాలకై అడవచ్చు. పైగా మా సంబంధిత భావజాల కార్పొరేట్ రంగంలో, పరిశ్రమల్లో, మా సంబంధ ప్రైవేటు రంగాల్లో మా వాళ్లకు బహిరంగంగా రిజర్వేషన్ ప్రకటింపచేస్తాము.

ఒకసారి ఆదివారం, క్యాస్ట్ ఫ్రీ ఇండియా సన్నాహకాల్లో పదుల సంఖ్యలో కార్యకర్తలు ఒకవైపు. మరోవైపు నన్ను 'కుల నిర్మూలన – ఆవశ్యకత' అనే విషయంపై మాట్లాడించారు. ఆ అంబేడ్కరిస్ట్ హాల్‌లో చాలా మంది రాగా యువకులు, నాయకులు (అంబేడ్కర్ యువజన) ప్రబుద్ధ నాయకులు, శాంతి చక్ర నాయకులు, ప్రొఫెసర్లు, కుల నిర్మూలనపై చర్చలో పాల్గొన్నారు.

# భారతీయ వృత్తిశాస్త్రం

## Indian Occupational Science

మన వృత్తి శాస్త్రం, అన్ని రకాల వృత్తులను నేర్చుకునే ధర్మాన్ని, నేర్పే శాస్త్రం, ప్రాంతీయంగా ఉండే వృత్తులకు ప్రాముఖ్యత నిచ్చేదిగా ఉంటుంది. అలాంటి శాస్త్రాన్ని మేము అభివృద్ధి పర్చ తలపెట్టిన దేశ వ్యాప్త విద్యాలయాల్లోని విద్యలో ఎస్ఎస్సి లేదా ఇంటర్ వరకు ఉండే చదువుల్లో పాతిక శాతంగా ప్రాతినిధ్యం కల్పిస్తాము. కనీసం పది నుంచి 20 వృత్తుల్లో కనీస నిపుణత నేర్పుతాము. వృత్తి శాస్త్రంలో అనుబంధ ఐ.టి.ఐ శిక్షణ, బి.ఇ.డి, పి.హెచ్.డి వరకు అభివృద్ధి చేస్తాము. పెద్దలకు కూడా ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తాము.

విధానం ద్వారా అన్ని వృత్తులపై అవగాహణ, తగిన గౌరవం ఏర్పడే వాతావరణం, ఏర్పడుతుంది. అనువంశిక వృత్తి విధానము స్థానంలో ఏ వృత్తిపై క్రమంగా ఇష్టం ఏర్పడితే. ఆ వృత్తిలో కొనసాగే సమ అవకాశం ఇచ్చినట్లుంటుంది. ఎలాగో డిమాండ్, సప్లై విధానం మనిషికి వివిధ వృత్తులపై ఇష్టం వచ్చేట్లు చేస్తుంది. దాన్నెవరో నియంత నిర్ణయించాల్సిన దుస్థితి నుంచి విముక్తి చేయగల్గుతాము.

అంటే మనము రేపటి రోజు మన బట్టలను, చెప్పులను మనమే కుట్టుకోగల్గుతాం, అలాగే క్షవరం, బంగారం ఆభరణాల తయారి, నేత, గంపల తయారి, కుండల తయారి, పూజా విధానాల నైపుణ్యంలో కనీస శిక్షణ, మత్స్య వ్యవసాయ, పశు పోషణపై శిక్షణలతో ప్రతి వ్యక్తి చిన్నపాటి వృత్తి విద్య సైనికుడిగా తయారయ్యే అవకాశం ఉంటుంది. ఆ సైనికులకు ఎస్ఎస్సి, ఇంటర్ ఉత్తీర్ణత సర్టిఫికెట్లతో పాటు పై వృత్తులకు అవసరమయ్యే సామాగ్రి, అది ఎంత విలువైనా ఉచితంగా ఇవ్వాల్సిన బాధ్యత, సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. దానికి

ప్రభుత్వ, ప్రైవేటు శక్తులు ఏకమవ్వాలి. సుసంపన్న సహజ వనరుల మన దేశం అందుకు అనుకూల పరిస్థితులను, వాతావరణంను కల్పిస్తుంది.

వృత్తి శాస్త్ర శిక్షణతో చాలా ఇతర అద్భుత ప్రయోజనాలు ఉన్నాయి.

1) అసలు ఆరోగ్యంగా ఉండటం అంటే జ్వరం లేకపోవటం, దెబ్బలు లేకపోవటం అని సాధారణంగా అనుకుంటారు. ఆరోగ్యంకు ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం వృత్తి విద్యతో ఆర్థిక స్వావలంబనతో ఉండటం కూడా (having occupational health, Economically productive).

2) పై చదువులు చదవటానికీ ఆర్థిక పరిస్థితి అంగీకరించక మన దేశంలో చాలా మంది సగానికి పైగా ప్రజలు ప్రాథమిక విద్యతో ఆపే దుస్థితిలో ఉన్నారు. అలాంటి వారికి మా వృత్తి విద్య కనీస నిపుణత శిక్షణ కల్గి ఉన్న వాళ్లు కొంత సమయం (Part time job) పనిచేస్తూ పై చదువులు చదువుకునే అవకాశం వుంటుంది.

3) లేదా ఎవరో ఉద్యోగం ఇస్తారని సుదీర్ఘ నిరీక్షణ చేయకుండా వృత్తులపై వచ్చే ఆదాయాని కనుగుణంగా ఆయా వృత్తులలో స్వతహాగా స్థిరపడేట్టు అవకాశం ఉంటుంది.

4) మన ప్రకృతిని, మన వాతావరణాన్ని ప్రాంతీయ ధర్మంగా నిలబెట్టుకోవచ్చు.

ఇప్పుడున్న చదువులు నిజానికి ఆంగ్లేయ రాజులు వాళ్ళ అవసరానికి అనుగుణంగా మొదలైనవి. అంటే అతిశీతల మండల వాసులైన ఆంగ్లేయులకు వ్యాపారం, రాజ్య కాంక్ష, అణ్వాయుదాల తయారీలే ప్రధాన వృత్తులు. అదే సమశీతోష్ణ మండల భారతదేశ వాసులకు వర్షాకాలంతో వ్యవసాయాధార, చేపలు, పాడి, వ్యవసాయం మొదలగునవి. ఎండాకాలంలో నీడ పట్టున పనులు కుండల తయారీ, నేత, గంపలు, చెప్పులు, పెళ్లిళ్లు, మొదలగునవి. అదే చలికాలం మనదెలాగో అతి శీతలం కాదు కాబట్టి ఎక్కువ పూజలు, పెళ్ళిల్లు, యజ్ఞాలు చేయటం, ఆభరణాల తయారి, నేత మొదలగునవి.

అందువల్ల మన చదువుల్లో పరదేశీ విధాన ఊకదంపుడు, వ్యాపారా ధార చదువులు తగ్గించి మన సనాతన ప్రాంతీయ ధర్మ, సమ శీతోష్ణ ఆధార వృత్తుల ధర్మాన్ని కనీసం మన ప్రజాస్వామ్య భారతదేశంలో అభివృద్ధి చేసుకొని ప్రకృతి వినాశనాన్ని ఆపాలి.

అప్పటి రాజుల కాలంలో, నేను పాలించే రాజును నా వర్గం (క్షత్రియ), మీరు మీ వర్గంగా నన్ను పొగడుతూ పురాణాలు రాయండి, మిగిలిన వాళ్లను విభజిస్తూ రాయండి, మిగిలిన వారు నాకు సేవలు చేసేట్టు అనుకూలంగా విభజించండి. యథా రాజా తథా ప్రజ. ఇలాంటి పరిస్థితులు మన ప్రజాస్వామ్య దేశంలో కొనసాగించటం అవివేకం. అప్రస్తుతం. దేశ వినాశకం.

5) మన కుండల తయారీ, నేత, కుట్టు, గంపల తయారీ, కట్టె వస్తువులు, బొమ్మలు లాంటి వృత్తులను పరిశోధనలతో ఆధునీకరిస్తే చైనా మార్కెట్లు సగం మాయమవుతాయి. అది మన వృత్తి శాస్త్ర కేంద్రంగానే సాధ్యం.

చైనాలాంటి దేశం చిన్నచిన్న ఉత్పత్తుల ద్వారానే ఇప్పుడు ప్రపంచం అంతా వ్యాప్తి చెంది పురోగమిస్తుందని మనం మాత్రం ఎంగిలి చదువులతో, మూఢ విలువలతో సతమతమవ్వటం మరువద్దు.

6) ప్రతి పౌరుడు, మన దేశంలో రేపు వృత్తి విద్య ద్వారా ఉత్పాదక శక్తితో మన జాతీయ స్థూల ఉత్పత్తిని సైతం పెంచగల్గుతారు. దానికి మన సంఖ్యా బలానికి, నైపుణ్యబలం ఒకటయితే సరి.

7) కనీస అవసరాలపై (క్షవరం, కుట్టు, నేత, ఆభరణాలు మొదలగునవి) మన దేశ సగటు వ్యక్తి, గృహిణులు వీలైనంత తక్కువ ఖర్చు పెడ్తారు. స్వయం ఉత్పాదక సామర్థ్యం ద్వారా పొదుపు పెర్గుతుంది. ఇంట్లోనే పనులు కానిస్తారు. సమయం కల్సివస్తుంది.

8) ప్రాంతీయ ధర్మం పాటించటం వల్ల ప్రకృతి సమతుల్యం అవుతుంది. ఉదాహరణకు వ్యవసాయోత్పత్తులు అడవుల పచ్చని పల్లెల వాతావరణం, జంతు సంరక్షణ, పాడి మొదలగు అన్ని మన వృత్తిశాస్త్రంకు అనుసంధానంగా ఉండటం మనం గమనించవచ్చు.

9) దేశవ్యాప్తంగా ఎక్కడ చూస్తే అక్కడ ఆత్మహత్యలు. ఏమిటి కారణం అనడిగితే నిరుద్యోగం, పేదరికం, ఏం చదివినావు అనడిగితే డిగ్రీ, ఇంటర్, (ఇక ఎస్ఎస్సి అంటే చదువులేని వాడి క్రింద లెక్క).

మన వృత్తి విద్యా శిక్షణ, తగు సామాగ్రి ఉచిత పంపకం వల్ల ఆత్మహత్యలు, హత్యలు, నిరుద్యోగం వల్ల ఏర్పడే అనేక పరిణామాలు నివారించవచ్చు.

10) రేపు వైరస్‌ల బారినపడే కంప్యూటర్లు నాశనం అయితే రోడ్ల మీదకు వచ్చే కోట్ల మందికి సమాధానం మా ప్రాంతీయాధార వృత్తి శాస్త్ర నిపుణత పునాదిగా కల్గి ఉండటమే.

11) ఈ మధ్య చాలా మంది పెద్దలు పిల్లల మీద తన ఇష్టాలను రుద్దటం గమనించవచ్చు. డాక్టర్ కావాలి, ఇంజనీర్, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్, కంప్యూటర్ ఇలా. ఈ పరిస్థితులు గణనీయంగా తగ్గుతాయి. 10, 15 సంవత్సరాల నుంచే పిల్లలు చిన్న చితక, వృత్తి నైపుణ్యం, ఆర్థికంగా కుటుంబానికి సహకారం అందించటం వల్ల పిల్లల ఇష్ట అయిష్టాలపై కనీసం పెద్దలు ఆలోచించటం ఎక్కువవుతుంది.

12) ఇప్పటి ఆధునిక సగటు జీవిలాగా కాంక్రీటు జంగిల్లను మున్ముందు ఇష్టపడక, తన వృత్తి నైపుణ్యం ప్రభావిత ఇల్లను ఇష్టపడతారు. వాకిలి, పెరడు, ఆవు, కొన్ని పక్షులు, మొక్కలు, చెట్లు ఇలా.

13) కాంక్రీటు జంగిల్ల ద్వారా వచ్చే భూకంపాలు, నీటి యుద్ధాలు, వర్షాభావం, ఆటుపోట్లు, గ్లోబల్ వార్మింగ్ లాంటి వివిధ రకాల అనర్థాలకు మన వృత్తి శాస్త్ర కేంద్ర శిక్షణ సమాధానం చెప్పుతుంది.

14) వ్యక్తి శరీర దారుఢ్యం, ఆరోగ్యం పెంపొందుతుంది. బి.పి, మధుమేహం, గుండె వ్యాధులు, మానసిక వ్యాధులు తగ్గిపోతాయి. ఎందుకంటే అనేక వృత్తులకు, శరీర దారుఢ్యంను పెంచే మానసిక ఉల్లాసాన్నిచ్చే, అంతెందుకు ఆక్సీజన్‌కు దగ్గరి వాతావరణం కల్పించే వీలుంది.

15) ఒక మనిషి 30 కిలోమీటర్లు ఒక్క రోజుకు నడిచే సామర్థ్యం కల్గి ఉన్నాడని చాలా మందికి తెలియదు. అలానే మన శరీర నిర్మాణం ఉంది. ఒకటే దగ్గర కూచుండి పనిచేసే విధానానికి శరీర నిర్మాణం ఎక్కువ సమయం సహకరించదు. స్పాండిలైటిస్, ఆర్థరైటిస్, వెన్నునొప్పి లాంటి రోగాలు రావచ్చు. సుదూరంగా చూస్తూ చేసే వృత్తులు కళ్ళజోళ్లను, మానసిక వ్యాధులను తగ్గిస్తాయి.

16) వృత్తి శాస్త్రం ఉంటే వృత్తులపై పరిశోధనలు జర్గి పాత విధానాలు ఆధునీకరించబడతాయి. మంచి పనిముట్లు వస్తాయి. ఎక్కువ ఉత్పత్తి సామర్థ్యం వస్తుంది. వృత్తి శాస్త్ర ఆధార ఉద్యోగాలు, అధ్యాపక ఉద్యోగాలు లక్షల్లో పెరుగుతాయి.

17) పై చదువులు, అన్ని భాషలు తెలిసిన అధ్యాపకులు వృత్తి విద్యను నేర్పే అవకాశం ఉంటుంది కాబట్టి నేర్చుకునే విద్యార్థికి ఆ విద్య పట్ల గౌరవం పెర్గుతుంది.

ఇక్కడ గురు దేవోభవ: అనే మన ధర్మము, వృత్తి గౌరవాన్ని పెంచుతుంది.

18) కుల వ్యవస్థ మీద ప్రధానంగా మన ప్రాంతీయ వృత్తులను వదిలేస్తే, రేపు కొన్ని వృత్తులు క్రమంగా నైపుణ్యం కోల్పోవచ్చు. పూర్తిగా కనుమరుగవ్వచ్చు. ఇలాంటి అనేక అనర్థాలకు సమాధానం మన వృత్తి శాస్త్ర కేంద్రంగా జరిగే పరిశోధనలు సమాధానం చెప్పగలవు.

**ప్రశ్న :** ఆర్థిక మూలాల సంగతి? ? (ఒక యువ కార్యకర్త).

**నేను :** ప్రాథమికంగా మా సమ సమాజం రక్త, పేగు సంబంధాలను అనువంశిక క్రమంలో ఒకే కులంకు పరిమితం కాకుండా, కులాంతర వివాహాల కేంద్రీయ సమ సమాజ వర్గ నిర్మాణ వ్యవస్థ, తద్వారా ఆర్థిక మూలాలు కల్సిపోయే పరిస్థితి కల్పిస్తుంది.

ఒక పేదవాడు తన పేదరికాన్ని భరిస్తాడు. కానీ, తరతరాలూ అనువంశికంగా పేదరికంలోనే కొట్టుమిట్టాడే విధాన సంస్కృతిని కోరుకోడు.

**ప్రశ్న :** వేల సంవత్సరాల దోపిడి, వివక్ష మెల్లగా ప్రయత్నించండి అంటున్నారు! ఇంకెన్నాల్లు భరించాలి (ఆవేశంగా ఓ యువకుడు).

**నేను :** ప్రతి ఉద్యమానికి లక్ష్యం అత్యంత బలహీనునికి ఊతమివ్వటమే. మా బలహీన వ్యక్తి ప్రేమించే వ్యక్తే. వేల సంఖ్యలో పరువు హత్యలు, కులాంతర వివాహితులపై లక్షల సంఖ్యలో హింస, కుల వ్యవస్థకు వాళ్ల నియమ నిబంధనలకు కొంచెం పాటించక పోయినా, వాళ్లపై అణచివేత ధోరణులు; కుల వివక్షైనా, అణచివేతైనా కుల వ్యవస్థయే కదా జన్మస్థానం, దాని గుణ రూపమే కదా.

మీ పిల్లలు ఎందుకు చావాలండి. ఇద్దరు ప్రేమించుకుంటే ఇక అప్పట్నుంచి వాళ్లతో ఒకరికి కొన్ని సంవత్సరాలు కులం గూర్చి చెప్పి చెప్పి కులంవైపు ఆకర్షింపచేస్తే, అటువైపు అదేమి తెలియని ప్రేమ జంట వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడే పరిస్థితులు, హింసకు పాల్పడే పరిస్థితులు, ప్రతిరోజు అవే వార్తలు...

కనీసం మా సమాజం ఉంటే, "సరే అందులోనైనా ఉంటారనే భరోసా, బాగానే ఉంటారులే అనే దృక్పథం వస్తుంది" వచ్చేట్లు చేస్తాం...

మిమ్మల్ని ఏ కులము కలుపుకోదు. మా సమాజం తప్ప. మీకింకా సమయం కావాలంటే 5, 10, 20... సంవత్సరాలూ తీసుకోండి. మీకోసం వేచి చూస్తాము నమస్కారం" అని నా ప్రసంగాన్ని, చర్చను ముగించాను.

ఈ సమావేశం చాలా ఫల ప్రదంగా జర్గిందని భావిస్తున్నాను. నా దగ్గరి విసిటింగ్ కార్డ్స్ చాలామంది అడిగే సరికే అందరికి ఇవ్వలేకపోయాం.

నిజంగా 50 మంది చురుకైన అంబేద్కరిస్ట్‌లు, ముఖ్య నాయకులు, వాళ్లతో చర్చకు అవకాశమిచ్చిన పద్మశ్రీ న(ర రవికుమార్ గారికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను.

**భావ సారుప్య, కుల రహిత భావజాల వ్యక్తులు, కుటుంబాలతో చర్చలు.**

**1)** **ఖానాజీ గారు :** ప్రముఖ స్వతంత్ర్య సమర యోధులు. నివాసం ఎల్.బి.నగర్, హేతువాది, కీర్తి శేషులు. ఆశావహంగా చర్చించారు.

**2)** **జగదీశ్ గారు :** కుల నిర్మూలనా సంఘంలో చురుకైన వ్యక్తి, విశాలాంధ్ర సీనియర్ విలేకరి. కెపిహెచ్‌బిలో నివాసం తమ పిల్లల్ని కలుపుకొమ్మని సూచించారు.

**3)** **డా॥క్రాంతి, పెరియో డాంటిస్ట్ :** గోరా గారి మనుమరాలు. తన భర్త ప్రసాద్‌రావు గారు, 'సర్వోదయ గాంధీ ఫౌండేషన్ అధ్యక్షులు' కుల రహిత వాదులంతా ఏకం కావాలి అని బలంగా కోరుకునే ఆదర్శవాదులు.

**4)** **మృత్యుంజయ్‌గారు :** బల్క్ డ్రగ్ పారిశ్రామిక వేత్త, కూకట్‌పల్లి. మన భావజాలం పట్ల ఆసక్తి చూపుతున్న ఆదర్శ వాది. తమ పరిశ్రమలో 50% ప్రైవేటు రిజర్వేషన్ సమ సమాజ సభ్యులకు, భావజాలకులకు ఇస్తున్నానని ప్రకటించారు.

**5)** **మతాంతర వివాహితుల సంఘీభావం :** షా నక్విగారు, వహీద్ మరియు జ్యోతి గారు. షరీఫ్ ఘోరా గారు (హేతువాది), తన మనుమడు మనువరాల్ల పేర్లను, మన దేశ మూల భాషైన సంస్కృత భాషలో పెట్టిన ఆదర్శవాది. కూకట్ పల్లి నివాసం.

**6)** **ఉప్పల గోపాల రావు గారు :** వాళ్ల కుటుంబ సభ్యులు కెపిహెచ్‌బిలో నివాసం. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు. మా వన భోజన కార్యక్రమానికి వచ్చి ప్రసంగించి మన భావజాలాన్ని బలపర్చిన వ్యక్తి.

**7)** **చెన్న బసవయ్య :** Professor Political Science, OU. ఒక టివి9 సభలో పరిచయమయ్యారు. చర్చలో చాలా ఆసక్తి కనపరిచారు. తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ థామస్ గార్ని, మరో ఎస్ఎఫ్ఐ, ఒయు నాయకున్ని పరిచయం చేశారు. విద్యానగర్ నివాసం.

**8) టివి9 జర్నలిస్ట్ సాంబశివరావు గారు :** "వెలిప్రేమ" అనే హృదయ విదారక చిన్న చలన చిత్రాన్ని, పది సంవత్సరాల పాటు తన వృత్తిలో భాగం చేసుకొని ముఖ్యంగా కులాంతర వివాహాలు చేసుకొని తీవ్రమైన హింసలకు, హత్యలకు గురైన కుటుంబాలతో తీసారు. ఆ చలన చిత్రాన్ని ఒయుజెఎసి నాయకులు, తను కలిసి ఒయు క్యాంపస్‌లోని ఓ హాల్‌లో ప్రదర్శించారు. దానికి అనేక సామాజిక కార్యకర్తలు, ఒయు యువకులు, అధ్యాపకులు హాజరై వీక్షించి, తదుపరి చర్చా కార్యక్రమంలో పాల్గొనగా ఓ రసవత్తర విదారక చలన చిత్రం – ఆసక్తికర చర్చగా దాన్ని దిగ్విజయం చేశారు.

సాంబశివరావుగారు అలా పరిచయమై, తర్వాత కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘంలో చర్చకు తను వచ్చి, కుల నిర్మూలనాసక్తిని తెలియజేశారు. ఆసక్తిని చూపుతూ కలసి పోతుంటారు.

**9) చెలిమల రాజేశ్వర్‌గారు :** నిజామాబాద్ వాస్తవ్యులు, జ్యోత్స్న గారు పరిచయం చేశారు. హేతువాదులు. వారి కుటుంబాల్లో తన కూతురు డాక్టర్, అందరు మన చర్చల్లో ఆసక్తిగా పాల్గొని కలిసిపోతూ ఉంటారు.

**10) సి.ఎల్.ఎన్ గాంధీ గారు :** రిటైర్డ్ కమీషనర్ ఆర్‌టిఎ. కుల నిర్మూలణా సంఘం అధ్యక్షులు.

సతీమణి రాధారాణిగారు, సంగారెడ్డి జిల్లా జడ్జ్ ఆసక్తి కనబరచటము, ఆ క్రమంలో మరొక రిటైర్డ్ జడ్జ్‌గారు, రంగారావుగారిని పరిచయం చేశారు. నివాసం సోమాజిగూడ. భార్యాభర్తలు ఇద్దరు స్ఫూర్తిదాయక, కులరహిత భావజాల ఆదర్శవాదులు. జడ్జి రాధా రాణి గారు సమ సమాజ విధానాన్ని అందరికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేయమని సూచించారు.

**11) దేవి గారు :** ప్రముఖ సామాజిక వేత్త. పిల్లలు, ఆడవాళ్లపై జరుగుతున్న అకృత్యాలపై ప్రముఖంగా పోరాటం చేస్తున్న వ్యక్తి. మన చర్చలో చాలా ఆసక్తిగా పాల్గొని, ప్రతిస్పందనగా "నేను ప్రాథమిక సభ్యత్వం వెంటనే తీసుకుంటాను. చాలా రోజుల తర్వాత ఒక మంచి ఫిలసఫికల్ చర్చలో, రొటీన్‌కు భిన్నంగా పాల్గొన్నందుకు ఆనందిస్తున్నాను" అని అనడం హర్షణీయం.

తను మన కార్తీక వనభోజనాల సభలో మాట్లాడుతూ పురాణాల్లో, మన పూర్వీకుల్లోని కులాంతర, కుల రహిత చరిత్రలను, అనులోమ, విలోమ వివాహాలను తెలుపుతూ స్ఫూర్తినిచ్చారు.

**12) డా॥హరిబాబు :** సీనియర్ డెర్మటాలజిస్ట్, పాతబస్తీ వాస్తవ్యులు. నేనూ కులరహిత వాదినే అని కలిసిపోతూ ఉంటారు.

**13) డా॥ప్రత్యూష :** ఎమ్.డి.మైక్రోబయాలజీ, కామినేని హాస్పిటల్ (తన చెల్లెలు రేడియాలజీ డాక్టర్) నా భార్య, డా॥కవిత స్నేహితులు, దిల్‌సుఖ్‌నగర్ నివాసం. కుల రహిత వాదులు.

**14) డా॥వి.ఆర్.శ్రీనివాస్ :** ఎన్ఐఎమ్ఎస్, మాజీ డీన్, ఎమ్.డి.జనరల్ ఫిజీషియన్, హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్, మెడిసిన్ కేర్ హాస్పిటల్, నాంపల్లి. తమ కుటుంబ సభ్యుల్లో రెండు, మూడు కులాంతర వివాహాలు జర్గినట్లు చెప్పారు.

**15) నాగేశ్వర్ గారు :** ఈనాడు జర్నలిజం స్కూల్ ప్రిన్సిపల్, మోతీనగర్. కుల వ్యవస్థను తాటి చెట్టంత లోతులో బొంద పెట్టాలని చెప్పిన వ్యక్తి. దళితుల్లో కులాంతర వివాహాల్లో ప్రక్క ప్రక్కన ఉన్న ఉప కులాలూ వ్యతిరేకించిన సంఘటనలు నెమరేసుకున్నారు. గర్హనీయమన్నారు.

**16) గోపు రామచంద్రయ్య గారు :** పశ్చిమ గోదావరి విజయవాడలో గోరా గారి శత జయంతి ఉత్సవాల్లో పరిచయం. సమ సమాజ విధానానికి సానుకూలంగా స్పందించారు.

**17) గురు ప్రసాద్ గారు :** చింత పల్లి. దళిత మహాసభ ప్రధాన కార్యదర్శి. చర్చ అనంతరం చాలా సానుకూలంగా స్పందించారు. తమ మహాసభల్లో కులాంతర వివాహాలు ప్రతి యేటా చేస్తున్నట్టు సగర్వంగా చెప్పుకున్నారు. తన కూతురుకు కులాంతర వివాహంకై చూడమని నాకు అమ్మాయి ఫోటో, ప్రొఫైల్ ఇచ్చి ముందుకొచ్చిన ఆదర్శ భావజాలమున్న వ్యక్తి. ఈ అమ్మాయి కోసం వర్ణాంతర వివాహ వేదిక నిర్వాహకురాలు, లక్ష్మీ నాగేశ్వర్ రావు పెళ్ళి చూపులు తన స్వగృహంలో నిర్వహించగా అక్కడికి 20 మంది పెద్దలు ఓ కమ్యూనిస్టు తండ్రి, ఓ ఎం.ఎల్.ఎ అభ్యర్థి (కాంగ్రెస్) ఇతర ఆఫీసర్లు, మొదలగు వారు రాగా, మంచి కులరహిత భావజాల చర్చ కూడా జర్గింది. దాదాపుగా అందరూ సానుకూలంగా స్పందించారు.

**18) గుత్త ఉదయ్ కుమార్ :** నూడుల్స్ ఫ్యాక్టరీ, బేగంపేట నివాసి. పలు సమావేశాలకు వస్తూ క్రియాశీలకంగా ఉంటారు.

విస్తృత ప్రపంచ ప్రతిపాదికన కులంతో పాటు మతాన్ని త్యజిస్తే అని మొదట్లో

నాతో అన్నప్పుడు, మన దేశానికి కుల నిర్మూలన ముఖ్యమని, ఇంట గెలిచి రచ్చ గెలవాలని నేను విశ్లేషించటం జర్గింది.

**19) గుత్త నిర్మల, భర్తగారు :** (ఆవకాయ బిరియాని తెలుగు సినిమా హీరో అమ్మా నాన్నలు.) మా విస్తృత కార్తీక వన భోజనం కార్యక్రమానికి వస్తూ ఉత్సాహంగా ఉంటారు.

**20) గుత్త ఉషాగారు :** నూడుల్స్ ఫ్యాక్టరీ, గందం గూడ. తనే తన పిల్లల ఎస్ఎస్సి అప్లికేషన్‌లో కులం రాయకుండా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని విజయం సాధించిన క్రమంలో టివి9లోని వనిత కార్యక్రమం ద్వారా అవార్డు అందుకున్నారు.

**21) హనుమంతు రావు :** వారిది పెద్ద కుటుంబం. తను రిటైర్డ్ అధికారి (ఇంజనీర్) మెహదీపట్నం. పెద్దవారైనా తన ఉత్సుకతను వ్యక్తం చేస్తూ ఉంటారు.

**22) హేమలలిత గారు :** ప్రముఖ హైకోర్టు న్యాయవాది. స్త్రీ సమస్యల పట్ల తన వృత్తిలో ఆసక్తి చూపుతారు. మా విస్తృత సమావేశాలకు వస్తుంటారు. సికింద్రాబాద్.

తనతో చర్చలో తన స్త్రీ వాద క్రమంలోనే అప్పటి దాకా తండ్రి పేరే కూతురు, కొడుకుకు ముందుగా వాడుదామనుకున్న మా నిర్ణయం మార్చుకొని కొడుకు పేరు ముందు తల్లి పేరు ఉండేట్లుగా మార్చుకున్నాము.

ఎలాగో ఇద్దరి మగ పేర్లు ఒకే పేరులో ఉంటే తండ్రి, కొడుకు పేరేదో తికమక అయ్యే అవకాశం ఉంది. అలాగే తల్లి కూతుర్ల పేర్ల సమస్య ఉంటుంది.

**23) మంజుల గారు న్యాయవాది :** భర్త హైకోర్టు న్యాయవాది. నల్గొండ క్రాస్ రోడ్‌లో నివాసం. విప్లవ రచయితల సంఘం (వి.ర.సం) సభ్యులు. ఆసక్తి కనపరుస్తున్న ఆదర్శ వాదులు. భిన్న ఆహార అలవాట్లున్న కుటుంబం. తనను అనంతుడు ఫౌండేషన్ శ్రీనివాస్ (ఇంద్ర వల్లి రమేష్ గార్ని కూడా) పరిచయం చేశారు. అయినా నేను కలిసిన వాళ్లలో సగం మంది కుటుంబాలు భిన్న ఆహారపు అలవాట్లున్న వారే. భార్య వెజ్, భర్త నాన్‌వెజ్ లేదా భర్త వెజ్, భార్య నాన్ వెజ్ లేదా పిల్లల్లోను భిన్న ఆహారపు అలవాట్లు.

**24) మాధవ్ గారు :** హైకోర్టు అడ్వకేట్. ఆసక్తి కనపరుస్తూ అనేక సమావేశాలకు హాజరయ్యారు.

**25) రఘుపతి మోతె లాయర్ :** కొత్త పేట, ఉత్సాహవంతులు ఆసక్తి చూపుతున్నారు.

**26) అధ్యాపకులు ఇందిరగారు :** ఆమె భర్త చంద్రశేఖర్ గారు. కవి, నిజాంపేట నివాసం. ఆదర్శవాదులు సమావేశాలకు వస్తూ ఉంటారు.

**27) జె.బి.రాజు :** దళిత క్రాంతి సేన అధ్యక్షులు : ఉత్సాహవంతులు. వన భోజనాలకు వక్తగాను వచ్చారు. తాను మాట్లాడుతూ మా సమ సమాజ వాదనను అన్ని కుల సంఘాల సమావేశం రవీంద్రభారతిలో పెట్టి వినిపించేట్టు చేస్తానని సభాముఖంగా ప్రకటించిన ఆదర్శవాది. తనే సత్యనారాయణ గారిని పరిచయం చేశారు. సత్యనారాయణగారు సీనియర్ జర్నలిస్ట్. కులాంతర వివాహ ఆదర్శవాది.

**28) కామేశ్వర్ రావు గారు :** ఆదర్శవాది. మా సభలో కుల రహిత భావజాలంపై హాస్యోపన్యాసం చేసి మమ్మల్నలరించిన వ్యక్తి. కులం, మలం ఒకటి మనసు రెండవది దేహం విసర్జించేవని కవితలు రాసి, అవార్డులు పొందారు.

**29) కరుణ :** స్త్రీ విముక్తి నాయకులలో ఒకరు.

**30) విమలక్క :** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ కో–కన్వీనర్. ఈ మధ్య వనభోజన సభకు బృందంతో వచ్చి కొన్ని పాటలు పాడి సమ సమాజ విధి విధానాల పై ఆసక్తిగా చర్చించి అభినందించారు.

**32) కీర్తిశేషులు మురళీ గారు :** ఆదర్శవాది. ఉత్సాహవంతులు.

**33) జర్నలిస్ట్ నారు :** సూర్య దినపత్రిక కార్టూనిస్ట్. ఉత్సాహవంతులు. మరో ఇద్దరు టివి9 సీనియర్ విలేకరులను (చందుగారు, సాంబశివరావుగారు) పరిచయం చేశారు.

**34) విప్లవ కవి నిఖిలేశ్వర్ :** శివం రోడ్, ఉత్సాహవంతులు.

**35) సీనియర్ జర్నలిస్ట్ పి.ఎన్.రావ్ :** ఉత్సాహవంతులు.

**36) ఎడిటర్ బైస రాందాసు :** మరియు తన అర్థాంగి. ఇద్దరు పొద్దు దినపత్రిక నిర్వాహకులు. ఆదర్శ వాదులు. నిజామాబాద్ వాస్తవ్యులు. తన మిత్రులకు మా వాదం గూర్చి చెప్తుతూ "మన వల్ల కాకపోతే చేసే వాళ్లకైన మన సహాయ సహకారాలు అందించాలని" చెప్తుతున్న వ్యక్తి.

**37) ప్రొఫెసర్ కె.శ్రీనివాస్ :** వారితోపాటు కొడుకు, కోడలు, ఆదర్శ వాదులు, దిల్‌సుఖ్‌నగర్ నివాసం.

**38) జడ్జ్ రంగారావు గారు :** ఆదర్శవాది. తాజ్ కృష్ణ దగ్గర నివాసం. కుల పునాదులపై చర్చించారు.

**39) రత్నగారు :** ప్రముఖ సామాజిక కార్యకర్త. దళిత్ ఉమెన్ ప్రొటెక్షన్ ఫోరం, డిఎఎల్ఇఎపి, కాస్మటాలజిస్ట్. తనే సమాంతర పత్రిక ఎడిటర్ రవికుమార్‌ను కలువమని చెప్పిన వ్యక్తి. ఉత్సాహవంతురాలు.

**40) రవీజీ :** సిద్ధి సమాధి యోగ ప్రధాన గురువు. వారి సతీమణి ఆదర్శవాదులు. ఉన్నత విలువలు కుల రహిత సమాజ దిశలో భావజాలం పంచుతూ ఉంటారు.

**41) రవి వర్మ గారు :** 31వ అడ్వకేట్ జనరల్ (కర్ణాటక ప్రభుత్వ.) బెంగుళూరులో ప్రతి సంవత్సరం "మానవ మంటప" అనే పేరుతో ఆర్గనైజేషన్ చేసి కులాంతర వివాహితులైన, 20 జంటలతో సమావేశం లేదా టూర్ నిర్వహిస్తున్న ఆదర్శవాది. హేతువాది. ఆసక్తి వాది. తన కూతురు బెల్లిగారిని (లాయర్) ప్రొ॥బైరప్ప, వి.సి మొదలగు వారిని పరిచయం చేశారు.

**42) సాంబశివరావు :** మానవ వికాస వేదిక అధ్యక్షులు. ఆదర్శవాది. హేతువాది.

**43) పి.ఓ.డబ్ల్యు సంధ్యగారు :** న్యూడెమోక్రసీ, వన భోజన సభలో వక్తగా కులరహిత సమాజ అవశ్యకత, కుల రాక్షసత్వంపై మంచి ఉపన్యాసం ఇచ్చారు.

**44) సత్య నాగభూషణం డిఐజి గారు :** ఆల్ ఇండియా రేడియో, ఆదర్శవాది. భోజనంకు వస్తూ ఆసక్తి చూపుతూ ఉంటారు.

45) శరత్ బాబు గారు, ఎమ్‌వివి, ఉత్సాహవంతులు.

46) వైజాగ్ శరీర అవయవదానం సమావేశంలో మా వాదన విన్న అక్కడ కొంతమంది... శ్రీనివాస్ గారు ఈ విధానంతో మనమంతా ఎప్పుడో ఒకసారి కలిసి పోవాల్సిందే అని ఏకీభవించారు. పెద్దాయన కనకయ్యగారు తమ కుటుంబంలో పలు కులాంతర వివాహాలు జర్గాయని విశ్లేషించారు. ఉపాధ్యాయురాలు సరస్వతిగారు వైజాగ్ యూనివర్సిటీలలో కులం పిక్నిక్‌లు కూడా నడుస్తున్నాయి. ఇష్టం లేని వారూ, ఇష్టం ఉన్న వారు పక్కన పెడితే విద్యాలయాల్లో ఇలా ఉండటం శోచనీయం. మీలాంటి వారు అక్కడికి వచ్చి మాట్లాడటం అవసరం అని సూచించారు. (ప్రతి సలహాను పరిగణలోకి తీసుకొని పరిష్కార దిశలో ఆలోచించటం మేధావుల కర్తవ్యం.)

**47) శంకర్ :** సహచర బుక్‌స్టాల్, సుందరయ్య పార్క్. కమ్యూనిస్ట్ భావాలు. అన్ని ఉద్యమాల పుస్తకాలు, ఇతర సంబంధిత సామాగ్రి లభిస్తుంది. ఆదర్శవాది సమావేశాలకు వస్తూ ఉంటారు. ఒకసారి మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలణ గూర్చి చెప్తూ మన దేశం బాగుపడితే ప్రపంచం అంతా బాగు పర్చినట్టేనని అంత క్లిష్టంగా సమస్యలు ఉంటాయని చెప్పారు. తన కూతురు స్వేచ్ఛ, గారిని (టివి9లో వార్తలు చెప్పే యాంకర్)ను, భార్య అరుణ గార్ని సమ సమాజంకు పరిచయం చేశారు.

**48) బి.ఎస్.రాములు గారు :** శివంరోడ్, వార్త పత్రికలలో తన విశ్లేషణలు చూడవచ్చు. కుల రక్కసి దహనంలో సభలో మాట్లాడుతూ కుల వివాహాలు అంటే అన్నదమ్ముల పిల్లల మధ్య వివాహాల్లాంటివని ఖండించారు.

**49) శ్రీనివాస్ గారు :** మా.వి.వే (ఎమ్‌వివి), బల్క్ డ్రగ్ ఇండస్ట్రీ, వారి కుటుంబంతో మన వనభోజనానికి వస్తూ ఉంటారు.

**50) శ్రీనివాస్ :** ఎమ్‌వివి. రియల్ ఎస్టేట్, ఆసక్తి పరుడు.

**51) సుబ్బన్న గారు :** విద్యానగర్‌లో ప్రముఖ వ్యాపారి. అవార్డ్ గ్రహీత (పరిశ్రమలు – వికలాంగ) పెద్దాయన, అంగ వైకల్యం వున్నా, ఏకంగా అనాథను పెళ్ళి చేసుకున్న ఆదర్శవాది.

**52) సుధాకర్‌గారు :** కరీంనగర్‌లో కులాంతర వివాహితుల వీధిలో నాయకుడు. లాయర్ మాధవ్‌గారు పరిచయం చేశారు.

**53) సురేశ్ గారు :** ఫారెస్ట్ విభాగం, తార్నాక. కులాంతర వివాహాల అనుకూల ఆదర్శవాది.

**54) సురేశంగారు :** డి.జి.రామారావు గారి పెద్ద కుమారుడు ఎపిఎఫ్‌సిలో డైరెక్టర్ ఆదర్శవాది. జగదీశ్‌గారు చిన్న కుమారుడు. ఎల్‌ఐసి ఆఫీసర్. ఈ మధ్య ఆగస్ట్ 15న, కుల రహిత ఉద్యమకారుల సంస్మరణ, నివాళి సభను, ఎస్‌ఎస్‌వై ఉమమ్మ (గురు) గారి నివాసంలో పైన ధ్యాన మందిరం ప్రాంగణంలో చాలా హుందాగా వాళ్ల పెద్ద కుటుంబం అంతా పాల్గొని సహకరించగా (క్రిష్ణచంద్ గారు, సునీల్ గారు అంటే తన కజిన్ బ్రదర్స్ సహకారంతో) మా భావజాలంతో ఉన్నా కుల నిర్మూలన సభ్యులు చాలా మంది రాగా దిగ్విజయంగా నిర్వహించారు. కూతురు డా౹౹స్వరాజ్య లక్ష్మి, గైనకాలజిస్ట్ కుల నిర్మూలన

సంఘం సమావేశాలలో పాల్గొని. "లేవురా లేవురా లేవురా కులాలు లేవురా" "లేదురా లేదురా కులానికి అర్థం లేదురా" అంటూ పాట పాడి అందర్ని, ఉ త్తేజపరుస్తూ ఉంటారు.

**55) సూర్యనారాయణ గారు :** శ్రీ సరస్వతి శిశు మందిర్ అనే కొన్ని వందల శాఖలుగా మన రాష్ట్రంలో విద్యాలయాలు ఉన్న సంస్థ పర్యవేక్షకులు. నా చిన్నప్పటి ప్రధానోపాధ్యాయులు. మా చర్చానంతరం ఏ ఉద్యమమైనా జాతీయ భావజాల పునాదులతో ఉండాలని అందరిని కలపుకుపోవాలని సూచించిన ఆదర్శవాది.

**56) స్వరాజ్య లక్ష్మిగారు :** భర్త విక్రమ్‌గారు దిల్‌సుఖ్‌నగర్, ఆదర్శవాదులు, ఎమ్.వి.వి.

**57) థామస్‌గారు :** ఆమ్ ఆద్మీ పార్టీ. కుల వ్యవస్థ ఉంటే ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం సాధ్యం కాదని, కుల రహిత భారతావణి తన ఆత్మీయ విషయంగా చెప్పారు.

**58) టి.వి.రావు :** జన విజ్ఞాన వేదిక కన్వీనర్. ఆదర్శ వాది. మా సమావేశాలకు వస్తూ వుంటారు.

**59) వసంత్ కులకర్ణి :** ఎమ్‌వివి పెద్దాయన. ఆదర్శవాది.

**60) వెంకట స్వామిగారు :** రిటైర్డ్ రిజిస్ట్రార్ కో–ఆపరేటివ్. ఇందిరా పార్కు.

**61) వెంకటేష్ గారు :** ఆంధ్ర బ్యాంక్, చీఫ్ మేనేజర్ బాపట్ల, సిద్ది సమాధి యోగ, ఆదర్శవాది.

**62) వెంకట్రామిరెడ్డి :** మదనపల్లి, రిటైర్డ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్, ఆదర్శవాది.

ప్రొ॥శ్రీనివాస్, దిలసుఖ్‌నగర్, వెంకట స్వామి గార్ని, సత్యనాగ భూషణం, డిఐజి రేడియో గార్ని, జస్టిస్ చంద్రకుమార్ గార్ని పరిచయం చేశారు.

**63) వేణుగారు :** మెదక్ నివాసం, ఎమ్‌వివి.

**64) విప్లవ దత్ :** కుల నిర్మూలణ సంఘం స్థాపకులు సురమౌలి గారి తనయుడు. గచ్చిబౌలి. ఎక్స్‌పోర్ట్ బిజినిస్. కుల రహిత సమాజ పిపాపి.

**65) మల్లాది సుబ్బమ్మ :** ప్రముఖ మహిళా ఉద్యమకారిణి, సోమాజి గూడ నివాసం. వారి ఇంట్లో చర్చానంతరం తన కుమారుడు కామేశ్వర్ రావు గారు మాట్లాడుతూ మతం గూర్చి ప్రస్తావిస్తూ యూరప్ దేశాల్లో, అరబ్ దేశాల్లో యుద్ధ బీభత్సమే జర్గుతున్నాయి కదా అని అనగా

ప్రతిగా నేను "అక్కడెక్కడో ఏదో జర్గిపోతుంది అనేదానికంటే ఇక్కడ మనదేశంలో అనునిత్యం ఏం జర్గుతుంది అనేదే ముఖ్యం ఆ తర్వాతే ఏద్దైనా" అని బదులిచ్చాను.

**66) శ్రీ కృష్ణ భగవాన్ :** ప్రముఖ జ్యోతిష్యులు, బెంగుళూర్. నాకు బావ మరిది వరుస. మా విధాన చర్చానంతరం ప్రేమను కేంద్రంగా తీసుకుని ముందుకు పొమ్మని దిశానిర్దేశకంగా చెప్పిన వ్యక్తి.

**67) ఆశీర్వాదం గారు :** ఇంజనీర్, కులాంతర రాష్టాంతర, భాషాంతర (తమిళ + తెలుగు) వివాహం. హైద్రాబాదు పుట్టిన ఊరు. ఆదర్శవాది.

**68) మల్లెల బాబు రావు గారు :** రిటైర్డ్ డీఐజీ పోలీస్ విభాగం కుల నిర్మూలనా సంఘంలో చాలా చురుకుగా, అనేక కులాంతర వివాహాలకు అండగా నిలబడ్తూ, ఈ పుస్తక విడుదల కార్యక్రమంలో వక్తగా పాల్గొని మాట్లాడుతూ "మంచి పని చేయటం, లేదా మంచి చేసే వాళ్లకు సహకరించటం, లేదా కనీసం మంచి చేసే వాళ్లను నిరుత్సాహ పర్చకుండా ఉండటం" అని సభ్యులకు దిశానిర్దేశం చేసినారు. ఆ తర్వాత మా ఇంటికి రావటం జర్గింది.

**69) జస్టిస్ చంద్రకుమార్ :** రిటైర్డ్, హైకోర్టు మన పుస్తక సభకు వక్తగా వచ్చి మాట్లాడి కార్యకర్తలను ఉత్సాహ పర్చారు. వనస్థలీపురం నివాసం.

**70) శ్రీరాములు శ్రీనివాస్ గారు :** డా॥చెరకు సుధాకర్ గారు పరిచయం చేయగా తన మేన కోడలు కులాంతర వివాహానికి ఆహ్వానించారు. వివాహం. తర్వాతి రిసిప్షన్‌కు మేము వెళ్లగా సాదరంగా ఆహ్వానించటమే కాక, అక్కడికి వచ్చిన సమూహంలో కులాంతర వివాహితులు, వాళ్ల శ్రేయోభిలాషులు ఉంటారని, నన్ను మాట్లాడవల్సిందిగా కోరటం జర్గింది. తను "దేశభక్తి పార్టీ" అను కొత్త పార్టీ పెడుతున్నట్లు తెలిపారు. "కుల రహిత భారతావణి" గమ్యాన్ని అభినందించారు. చర్చలకు ఆహ్వానించారు.

**71) యోగ చార్య వియ్యూరి కృష్ణమూర్తి గారు :** తను హిందువుగా గర్వపడ్తున్నట్లుగా, రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) కార్యకర్తగా, నారాయణ గురు సాహుమహారాజ్ (మొట్ట మొదట మన దేశంలో రిజర్వేషన్‌లను తన రాజ్యంలో అమలు, పర్చారు. కొన్ని వందల సంవత్సరాల క్రితమే చదువుకు దూరంగా ఉండే వర్గంలో అక్షరాస్యతా శాతాన్ని పెంచినారు) పెరియార్ గార్ల

భావజాలకుడుగా పరిచయం అయ్యారు. తనను శ్రీ నారాయణగురు విద్యాసంస్థల పూర్వ ప్రధానాచార్యులు సత్యాబాయి పరిచయం చేశారు. మేము నిర్వహించే సభలకు వక్తగా వస్తూ ఉత్సాహంగా ఉంటారు. మెహదీపట్నం నివాసం.

**72) వి.అగ్రసేన్, లంగర్ హౌస్ నివాసం :** జర్నలిస్ట్ "సర్పంచ్ టైమ్స్", "బహుజన జ్యోతి" అను మాస పత్రికలకు ఎడిటర్. కుల నిర్మూలనా సంఘంతో 25 సంవత్సరాలుగా అనుబంధం ఉంది. ఆయన, ఆయన పెద్దకొడుకు ఇంజనీర్ నాతో చర్చల్లో పాల్గొన్నారు. ఈ పుస్తకంను వెయ్యికి బదులు మూడు వేల ప్రతులు తీసుకోమని అందులో ఓ వెయ్యి ప్రతులు తను అమ్మగలనని బరోసా ఇచ్చారు.

తన పెద్ద కొడుకు మాట్లాడుతూ "ఒక పేదవాడు మీ సమాజంతో కల్సిపోవాలని అనుకుంటాడు. కాని రిజర్వేషన్ వదులు కోలేడు కదా"? అని అడగ్గా ఈ సమాజంపై నమ్మకం పెరిగే స్థితి, ఉపాధి మార్గాలు వచ్చేంత వరకు అటువంటి వాళ్లు వేచి చూసే ధోరణిలో ఉండటం ఉత్తమంగా సూచించటం జర్గింది.

**73) తిరుమలేష్ గారు :** లెక్చరర్. "సోషల్ మీడియా"లో మన విధి విధానాలను ప్రచారం చెయ్యాలని" ఉత్సాహం చూపుతున్నారు.

ఈ మధ్య సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో కులాంతర వివాహితుల సమస్యలు హక్కులపై ప్రభుత్వానికి ఒక మెమొరాండం ఇవ్వాలని, ఆ కోణంలో సహకరించే అవకాశం ఉన్న ఓ 10, 12 సంఘాలను (ఈ సమావేశంలోనే తిరుమలేష్ గారు కులనిర్మూలన సంఘం ప్రతినిధిగా పరిచయమయ్యారు) నా సలహాతో అందులో ఓ సగం సంఘాలు కల్పుకొని సమావేశ పర్చి కులాంతర వివాహితుల ఐక్య కార్యాచరణ వేదికగా గంగాధర్ గారు (కుల వివక్ష వ్యతిరేక పోరాట? సంఘం, కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం) ఈ మధ్య ప్రారంభించారు.

సీపీయం రాములు గారి సహకారంతో ప్రభుత్వానికి ఓ మెమొరాండం ఇవ్వడం జర్గింది. అందులో కులాంతర వివాహితులకు లక్ష రూపాయల నగదు పారితోషికం ఇవ్వటం, ఉద్యోగం, నివాసం, ప్రత్యేక రక్షణ చట్టం తదితర అంశాల డిమాండ్లు పొందుపర్చటం జరిగింది.

ఈ మధ్య జర్గిన కులాంతర వివాహితుల సమ్మేళనం ఇందిరా పార్కులో జరుగగా ముఖ్య అతిథిగా మన ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ గారు వచ్చి

ఈ మొమరాండం తీసుకోవటమే కాక, “మా ప్రభుత్వం ఉద్యమ పునాదులపై ఏర్పడ్డట్టు కులాంతర వివాహితుల గూర్చి కూడా ముఖ్యమంత్రి గారు అదే అభ్యుదయ వాదంతో సహకరిస్తారని బరోసా ఇచ్చారు”.

కాకపోతే ఆ మొమోరాండంపై తగు నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోక పోవటంతో ఈ మధ్య గంగాధర్ గారు ఇందిరా పార్కులో ధర్నా నిర్వహించగా మేము పోయి మద్దతివ్వటమే కాక సమ సమాజ ప్రణాళిక గూర్చి సభలో మాట్లాడటం, అక్కడికి వచ్చిన కులాంతర వివాహితులకు, అభ్యుదయ వాదులకు మానిఫెస్టో ప్రతి ఇవ్వటం జర్గింది.

**74) జగదీష్ గారు :** ప్రజాశక్తి, టీవీ10; సోషల్ మీడియాలో కులాంతర వివాహితులు మొదలగు సమస్యల గూర్చి పోస్టు చేస్తారు. మనతో సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో పై ఐక్య వేదిక సందర్భంలో పరిచయమై చర్చల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఇలా పైన చెప్పిన వ్యక్తులే కాక వివిధ సమావేశాల్లో, సభలల్లో కొన్ని వందల మంది ఆదర్శవాదులకు మన వాదన వినిపించటం, వారితో మమేకమవటం, భావవ్యాప్తికై ప్రయత్నాలు జరిగాయి. అది నిరంతర ప్రక్రియ. ఈ పుస్తకం, సమస్త భారతావణిని చేరుకోవటానికి ఒక ఊతంలా ఉపయోగపడ్తుందని ఆశిద్దాం.

# కార్యవర్గంలో చురుకైన వారు

1. **లక్ష్మీ నరసాంబ గారు (లక్ష్మీ నాగేశ్వర్ రావు) :** కుల నిర్మూలణా సంఘం, (జాయింట్ సెక్రట్రిగా) వర్ణాంతర వివాహ వేదిక ద్వారా అనేక కులాంతర వివాహాలు చేస్తున్న ఆదర్శ వాది. "క్యాస్ట్‌లెస్ కపుల్స్ డైరెక్టరీ" అనే పుస్తకం వ్రాసి అలాంటి భావజాల వ్యాప్తికి కృషి చేస్తున్న వ్యక్తి. సీనియర్ సిటిజన్ అయి కూడా నాతో చర్చానంతరం అనేక మందిని పరిచయం చేసి, చాలమందితో, మాతో కలిసి చర్చల్లో పాల్గొన్న నిర్మాణాత్మక కుల రహిత వాది.
2. **క్రిష్ణ చంద్ గారు :** సివిల్ కంట్రాక్టర్, తార్నాక. కుల నిర్మూళనా సంఘం. మా చర్చానంతరం నేను మీ తర్వాత నంబర్‌గా మీ వెంటే ప్రయత్నిస్తానని ఓ 2,3 సంవత్సరాలుగా నాతో పాటు దాదాపు ప్రతి ఆదివారం అనేక ప్రముఖులు, వ్యక్తులతో చర్చల్లో పాల్గొంటున్న వ్యక్తి. మన వన భోజన సమావేశాలకు అన్ని విధాల సహకరిస్తున్న కుల రహిత పిపాసి.
3. **శ్రీనివాస్ గారు** : యశోద హాస్పిటల్, సోమాజి గూడ, రేడియో డయాగ్నోస్టిస్, చురుకైన సహచరుడు, తనే ఇంద్రవెల్లి రమేష్ గార్ని, న్యాయవాది మంజులగార్ని, విమలక్క గార్ని, మోహన్ బైరాగి గార్ని పరిచయం చేశారు.
4. **ఇంద్రవెల్లి రమేష్ గారు :** ఆంధ్రజ్యోతి దిన పత్రిక, సీనియర్ జర్నలిస్టు, మోహదీపట్నం.

   మన కార్యకర్తల సమావేశం (ఈ మధ్య సంవత్సరానికి ఓ నాలుగు సార్లు జర్పుకుందామని నిర్ణయించాము)లో తను ఈ పుస్తకం వ్రాయమని ప్రతిపాదించారు. దానికి తగిన సంఖ్యాబలం కోసం వేచి చూస్తున్నానని అనగా,

తనకు తెలిసి చాలా మంది మీ ఆలోచనల్లో ఉన్నట్లు, ఆ సమయం, సందర్భం వచ్చిందని, సంబంధిత లిటరేచర్ ఉంటే భావజాల వ్యాప్తి వేగవంతమవుతుందని చక్కగా గుర్తు చేసిన ఆదర్శవాది. ఈ పుస్తకం వ్రాస్తూ ఉన్న కాలం నన్ను ప్రోత్సహిస్తూ, కొంత సవరిస్తూ ఉన్న వ్యక్తి.

5. **గుత్తా జ్యోత్స్నగారు :** అనేక మందిని పరిచయం చేస్తూ, సమావేశాలకు వస్తూ, వనభోజనాల నిర్వహణలో పాల్గొంటూ మనల్ని వెన్నుతట్టి ఉంటున్న ఉన్న ఆదర్శవాది.

6. **సునీల్ గారు :** కుల నిర్మూలణా సంఘం, డి.జి రామారావు గారి తర్వాత పరిచయం అయి, నా జిజ్ఞాస మరియు నిర్మాణాత్మకత తెలిసి, ప్రతి ఆదివారం నేను వెళ్తూ ఉంటే ఇష్టంగా నాతో రావటం, అనేక మందిని పరిచయం చేస్తూ చర్చల్లో పాల్గొంటున్న వ్యక్తి.

   కుల రహిత భావజాలం ఉన్న కులాంతర వివాహితులకు Casteless Couples directory లో ఉన్న ఫోన్ నంబర్‌లకు వారి వారి వివాహ, జన్మ దినాలకు శుభాకాంక్షలు కుల రహిత సమాజం తరపున తెల్పుతూ ఉన్న వ్యక్తి.

7. **గుత్తా ఉషాగారు :** గంధం గూడా, కుల రహిత వాది.

8. **గుత్తా ఉదయ్ కుమార్ గారు:** బేగంపేట్, సమావేశాలకు వస్తూ ఉంటారు.

9. **హైకోర్టు అడ్వకేట్ మాధవ్ గారు :** చురుకైన వ్యక్తి. సమావేశాలకు, చర్చలకు వస్తూ ఉంటారు. నాకు 40 సంవత్సరాలు దాటాయి. ఇప్పటికైన మన సమ సమాజ విధానంలో ఉంటే ఆత్మ తృప్తి ఉంటుందని తన ఇష్టాన్ని తెల్పిన ఆదర్శవాది.

10. **ఈశ్వర లింగం గారు :** ఎమ్.వి.వి, సామాజిక కార్యకర్త, అవయవ, కంటి దానం. ఆదర్శ వాది. బిఎస్ఎన్ఎల్, ఎస్ఆర్‌నగర్.

11. **సీతా మహాలక్ష్మి గారు :** విశాఖ పట్నం, ప్రిన్సిపల్, అధ్యక్షులు (అవయవ దానం), అనేక మందిని పరిచయం చేస్తూ, చర్చల్లో పాల్గొంటున్న ఆదర్శవాది.

12. **సత్యాబాయి గారు :** గౌరవ అధ్యక్షులు నారాయణ గురు, జూబ్లీ హిల్స్ జర్నలిస్ట్ కాలని, మన ఒక కార్యకర్తల సమావేశం తన స్వగృహంలో నిర్వహించి, భోజనాలు అందరికి ఏర్పాటు చేసిన వ్యక్తి.

**13. నరసింహ మూర్తిగారు :** రిటైర్డ్ మిలిట్రీ, ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగి. సమావేశాలకు, వనభోజనాలకు వస్తూ మమ్మల్ని వెన్నంటి ఉండే ఆదర్శ కుల రహిత వాది.

**14. గాలి ఉదయ్ కుమార్ గారు :** తన భార్య అరుణగారు, మా వెబ్‌సైట్ ..... Intercaste.info ను తయారు చేసి నిర్వహిస్తున్న ఆదర్శవాదులు.

**15. కె.వి.ఆర్ గారు, ఎమ్‌వివి :** సమావేశ చర్చల్లో పాల్గొని కుల రహిత వివాహ పరిచయ వేదిక పట్ల ఆసక్తి చూపుతూ దాని నిర్వహణా విధానం, ప్రారంభం గూర్చి నిర్మాణాత్మకతను వివరించిన వ్యక్తి.

**17. గంగాధర్ గారు :** మా తండ్రి గారు, ఆదర్శవాది. సమావేశాలకు వస్తూ ఉత్సాహంగా ఉంటారు.

**18. నక్వీ షా గారు :** మతాంతర వివాహం చేసుకొని, కుల నిర్మూలన నా ధ్యేయమని మా సమావేశానికి వచ్చి ప్రకటించిన వ్యక్తి.

**19. మృత్యుంజయ గారు :** పారిశ్రామిక వేత్త, Auspilife pharma.com, కూకట్ పల్లి నివాసం. మన సమ సమాజ విధానానికి ఆకర్షితులై చురుకుగా కార్యక్రమాల్లో పాల్గొనటమే కాకుండా, తన పరిశ్రమలో 50% ప్రైవేట్ రిజర్వేషన్‌ను కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఉద్యోగావకాశాలను సభ్యులు వినియోగించుకోవాలని మనవి.

**20. థామస్ గారు, 21) చంద్రశేఖర్ గారు 22) డా॥ క్రాంతి 23) ప్రసాద్ గారు 24) ఉప్పల గోపాల రావుగారు 25) హేమ లలిత గారు 26) కామేశ్వర్ రావుగారు 27) శంకర్ గారు 28) సురేశం గారు 29) వసంత కులకర్ణి గారు 30) వెంకట్రామిరెడ్డి గారు 31) విప్లవ దత్ గారు.**

**నోట్ :** వీరందరి గురించి ముందు పేజీల్లో ఉంది.

ఇంకా చాలా మంది ఎంతో ఆసక్తి కనపరుస్తూ, ఫోన్లు చేస్తూ, తాము సమావేశాలకు రాకపోతున్నందుకు విచారిస్తూ పదుల సంఖ్యలో ఆసక్తి పరులు, కార్యకర్తలు ఉండటం వల్ల కుల రహిత భారతావని ఎంతో దూరం లేదని చెప్పగలను.

# వ్యక్తులు - చర్చలు

నేను కలిసి చర్చించిన వివిధ కుల రహిత వాదులను ఒక పద్ధతి ప్రకారం విభజిస్తే...!

1. సామాన్యులు
2. సైంటిస్ట్‌లు (శాస్త్రీయ)
3. ఫిలాసఫికల్ (తత్వ)
4. ఆధ్యాత్మిక (మత పరంగా)
5. హేతువాదులు
6. ఆదర్శవాదులు
7. శాఖాహార వర్గం - సంతులనా ఆహారం

**1. సామాన్యులు :** సవినయంగా వీరు మాకు కులాలు మర్చి పోవాలనుందని, అభిలషిస్తున్నామని, కాని ఉపాధి అవకాశాలు కుల రిజర్వేషన్‌లు మరిచిపోయేంతగా అభివృద్ధి చెందించాలని కోరారు.

ఈ ప్రపంచీకరణ పుణ్యమా అని నగరాల్లో చాలా మంది రిజర్వేషన్లు వాడట్లేదని, కాని సగటు పల్లె వాసులు చాలా మట్టుకు ఇప్పటికి కుల వృత్తులను, కులాధార రిజర్వేషన్‌లను వాడుతున్నట్లుగా తెల్పారు.

దీనిపై మా వ్యూహాల్లో, మేధావుల సలహాల ప్రకారం మేము పదివేల సంఖ్య అయిన తర్వాత మా కులాంతర వివాహాల కేంద్రీయ ప్రక్రియ, ఆశ్రమం మొదలు పెడ్తాము. తద్వారా మాలో ఉన్న సభ్యుల సంఖ్య, శక్తి వనరులను వాడుకుంటూ ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాము.

ఉదాహరణకు పది మంది డాక్టర్లు అనుకూలురైతే ఒక హాస్పిటల్, పది మంది టీచర్ల సహాయంతో ఓ స్కూల్, ఇంజనీర్లతో ఒక కంపనీ, పెట్టుబడి దార్లతో ఓ పరిశ్రమ, పది మంది జర్నలిస్టులు & కళాకారులతో ఓ మీడియా & కళారంగం, పది మంది రాజకీయ నాయకులతో అనుకూల రాజకీయ, రాజ్యాంగ వ్యూహాలు (అవసరమైతే మన ప్రత్యేక సంస్కృతికి రిజర్వేషన్లు కమీషను, మొదలగునవి)

ప్రైవేటు రిజర్వేషన్స్: కుల రహిత ఉద్యమాలకు బాసటగా ఉన్న అనేక వ్యక్తులు, సంస్థల నుంచి ప్రైవేట్ రిజర్వేషన్స్ సాధన. సంస్థలు ఉదాహరణకు డిఐసిసిఐ, టీవీ9, నారాయణ గురు, ఆర్యసమాజ్, కమ్యూనిస్టు సంబంధ, లోక్‌సత్తా, బిఎస్‌పి, ఆమ్‌ఆద్మీ మొదలగునవి.

వ్యక్తుల్లో మోహన్ బాబుగారు (తను నిర్వహిస్తున్న అనేక విద్యా సంస్థల్లో కులం పేర్లు పెట్టరు), శేఖర్ కమ్ముల (సినీ దర్శకులు), మొదలగు రాజకీయ, సినీ పరిశ్రమల జాతీయ, అంతర్జాతీయ దిగ్గజాలు ఉన్నారు. ఇంకా పోగు చేయాల్సి ఉంది. కొంత నిద్రాణంగా ఉన్న స్థితిని మేల్కోల్పాల్సి ఉంది.

ఇక మన సంస్థ సభ్యులు పెర్గుతూ ఉంటే సహజంగా వచ్చే ఈ ప్రజాస్వామ్య ఫలాలను, ప్రత్యేక హక్కులను, ప్రభుత్వ ఉపాధి అవకాశాలను, ప్రత్యేక కార్పోరేషన్, ప్రత్యేక నిధుల, ప్రత్యేక పరిశ్రమలు, ప్రత్యేక సబ్సిడీలను, ప్రత్యేక నివాస అనుబంధ స్థలాలను, కాలనీలను, ప్రత్యేక విద్యా సంస్థలను క్రమంగా ఐకమత్యమే మహాబలంగా సాధించుకోవాల్సిన  అవసరం ఉంది.

ఇక ఈ  సమాజంలో ఉన్న వాళ్లకు రిజర్వేషన్స్ కూడా కొట్టి పడేయ లేము. ఏ వర్గమైనా దాని అభివృద్ధి కోసం ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న ఏ ఫలాన్నైనా వాడుకోవచ్చు. రిజర్వేషన్లలో స్పోర్ట్స్ కోటా ఉన్నప్పుడు, కల్చరల్ కోటా (ప్రత్యేక సంస్కృతి కోటా) ఎందుకు పెట్టుకోరాదు.

ప్రభుత్వాలు ముఖ్యంగా ఏ వర్గాన్నైనా, కార్యాన్నైనా (ప్రాజెక్టు)ను ఎప్పుడు గుర్తిస్తుందంటే అది కొన్ని సంవత్సరాల పాటు (కనీసం 5 సంవత్సరాలనుకుంటా) తన ఉనికిని విజయవంతంగా చాటు కొంటున్నప్పుడు. అదే మన ముందున్న పెద్ద సవాలు.

ముఖ్యంగా మన “సమ సమాజము” 5 సంవత్సరాలు (ఎన్నికల మధ్య సమయం) సంఖ్యాపరంగా దాదాపు ఒకేలా ఉంటే ఆ నిష్పత్తి ప్రకారం మనం మరో 5 సం॥లు ప్రత్యేక రిజర్వేషను మన అవసరానుగుణంగా సాధించచ్చు. ఏది ఏమైనా మన ఉ

నికిని, మన అభివృద్ధిని మనమే అవసరమైతే మద్దతు వర్గాలను, వ్యక్తులను సమీకరించి నిర్మించు కోవాలి. దానికి మనకు కావాల్సింది నిజాయితీ, నిబద్ధత, దూర దృష్టిలను పెంపొందించుకోవటం.

**2. శాస్త్ర పరంగా :–** కుల రహిత సమాజంకు "హైబ్రిడైజేషన్ సిద్ధాంతము" బాసటగా ఉంటుంది. దాని ప్రకారం భిన్న లక్షణాలు గల రెంటి మధ్య ప్రత్యుత్పత్తి జర్గితే వచ్చే విత్తనం (సంతానము) ఎక్కువ పటిష్టంగా, వ్యాధి నిరోధక శక్తితో ఉంటుంది.

అంటే జన్యుపరంగా భిన్న లక్షణాలు గల భిన్న కులాలలోని ఇద్దరి మధ్య వివాహాలు, జన్యుపరంగా మంచి సంతానాన్ని కలుగ జేస్తుంది.

నేను యం.బి.బి.ఎస్‌లో ఉన్నప్పుడు మా అనస్తీషియ విభాగంలో ప్రతి రోగికి "నీవు వైశ్యుడివా" అని అడిగి తెలుసుకునేది. దానికి కారణం వాళ్లలో కొంత మందికి మత్తు వికటించి అనేక దుష్పరిణామాలు పక్షవాతం, ప్రాణహాని కల్గే పరిస్థితి ఉండటం; దానికి కారణం, మత్తు నుంచి విముక్తికి ఉపయోగ పడే ఒక ఎంజైము, (సూడో కొలినెస్టరేస్, Preudo Cholinesterase) లోపంగా ఉండటం వల్ల సమస్యలొచ్చేవి. దానికేవో నివారణా మందులు వాడేది. వాళ్లకు పాపం ఎందుకు అలా ఉంది అని అనుకునేది.

ఈ మధ్య జర్గిన ఒక జన్యుపరమైన పరిశోధనలో (ఆంధ్రజ్యోతి పేపర్) దానికి కారణం వాళ్లలో కులాంతరం వివాహాలు దాదాపుగా జర్గకపోవటమే. ఈ పరిశోధనలో 70 పెద్ద కులాలలోని కొన్ని వేల మందిని ఎన్నుకున్నారు. అంటే కుల వివాహాలు రాబోయే కాలంలో అనేక జన్యుపరమైన వ్యాధులకు కారణమని చెప్పకనే చెప్పారు.

ఇంకా ఈ విషయాంపై పరిశోధనలు జర్గినాయని అనేక మేధావులు తెల్పారు (వివరాలు అనుబంధ వ్యాసాల్లో)

అలాగే పెద్ద కుల్లాలో కొన్ని వేల సంవత్సరాల క్రిందటి అనవసర లక్షణాలు ఇప్పటికీ ఉన్నట్లు గుర్తించారు. (పెద్ద సంఖ్యా కులాల్లో కులాంతర వివాహాలు జర్గే అవసరం తక్కువ)

దీన్ని ఆర్థిక పరంగా దూర దృష్టితో ఆలోచిస్తే మన దేశంలో ముమ్ముందు ఒకే వర్గానికి సంబంధించిన ప్రజలు అవసరమైతే, అప్పుడు మన మానసిక స్థితి, జన్యువులు సహకరించక పోవచ్చు. ఉదాహరణకు అంటే రేపటి ప్రపంచీకరణ పోటి, లేదా ప్రకృతి వైపరిత్యాలు (వర్షాభావం, గ్లోబల్ వార్మింగ్ మొదలగునవి) యుద్ధాలు,

ప్రమాదకరమైన వైరల్ వ్యాధులు, కంప్యూటర్ వైరస్ సమస్యలు మొదలగు కారణాల వల్ల మన దేశంలో వ్యాపారులో, వైజ్ఞానిక వేత్తలో, వ్యవసాయ దారులో అవసరం ఎక్కువ పడచ్చు.

అప్పుడు దాదాపు అన్ని రకాల విద్యల కనీస నైపుణ్యం కల్గ జేసే మా వృత్తి విద్యాభ్యాసం మరియు జన్యు పటిష్ఠమైన కులాంతర వివాహితుల కేంద్రీయ విధాన సమ సమాజము మంచి సమాధానం అవుతుంది.

**3. ఫిలాసఫికల్‌గా :** ప్రతి మనిషికి బ్రతకడానికి ఫిలాసఫి అవసరం. ఫిలాసఫికి ప్రేమ ప్రధానమైనది. ప్రేమకు వ్యతిరేకంగా మన కుల వ్యవస్థ పరువు హత్యలుగా, వివక్షగా పని చేయటం పరిపాటి. అందువల్ల కుల రహిత భారతావణి ప్రయత్నం స్వాగతించాలి" అని తెలియ జేశారు.

**4. మతపరంగా :** హిందు మతంలో వర్ణ వ్యవస్థ మొదలుకొని, కుల దైవాలు, మనువాద శూద్ర అతిశూద్ర విభాగాలు కుల వ్యవస్థకు ఊత మిచ్చాయి. మత వ్యవస్థ నుంచి కుల వ్యవస్థను సమూలంగా తీసేయాలి. అవసరమైతే అందరు సమానమే అనే భావనతో సమ దైవాలను, తగు శక్తి పీఠాలను వేద మంత్రాల సాక్షిగా తయారు చేయాలి. (ఉదాహరణ భారత మాత, తెలుగు తల్లి, తెలంగాణ తల్లి లాగా సమ మాతను ఆరాధించవచ్చు)

మా అనువంశిక వికేంద్రీకరణ విధానాలు, వృత్తి విద్యశాస్త్రం వర్ణ వ్యవస్థను, పునర్జన్మ సిద్ధాంతాలు కులవ్యవస్థను పోషించకుండా సరళీ కృతం చేస్తాయి. ఉన్నత విలువలకే పట్టం కడ్తాయి.

**5. హేతు వాదులు, నాస్తిక వాదుల పరంగా :** మత రహితంగా వసుధైక కుటుంబంగా ఉండాలని కోరుతున్నారు. వీరైనా, మత సంబంధమైన వారైనా మానవతా పునాదుల పైనే ఉండాలి. మా కులాంతర కేంద్రీయ విధానంలో, కొన్ని వేల కులాంతర వివాహాల కులరహిత భారతావణి దిశగా నిర్మాణాత్మక దిశగా పని చేస్తున్నాము.

మత రహితం వాళ్లకు కనీసం కొన్ని వందల మతాంతర వివాహాలు త ద్వారా నిర్మాణముగా చేయగల్గి అందరూ సమానులే మతాలు మనల్ని విడదీయలేవని, అంతా మానవతా వాదులుగా నిరూపించగల్గి, జాతీయతను పక్కకు పెట్టి పసుధైక కుటుంబంగా ఏర్పడ గల్గుతారా?

పై ప్రశ్నకు తర్కం సమాధానం కాదు. ఏ దశ (Stage) లో ఉన్నామనేదే మనకు ముఖ్యం. కాని కుల రహిత భారతావణికి మాత్రం అన్ని కోణాల్లో అనుకూల పవనాలు

వీస్తున్నాయి. అంతెందుకు హేతు, నాస్తిక వాదులు బేషరతుగా మాతో కలిసి పనిచేయటం, వాళ్ల మానవతా వాదంకు, జాతీయ వాదంకు నిదర్శనం. వాళ్ళ కుటుంబాల్లో దాదాపు మిశ్రమ సంస్కృతి గమనించచ్చు.

మతమైనా, మతరహితమైనా ఎవరి విశ్వాసాలు వారివి. ఒకరి భావాలను వేరే వాళ్ళపై రుద్దాల్సిన అవసరం లేదు. మన విజయాల ద్వారా వేరే వాళ్ళను ఆకర్షించాలి. మనో భావాలను గౌరవించటం సంస్కారం.

కుల నిర్మూలన అనేది హిందు మతానికి సంబంధించిన అంశం. అంటే భారత దేశపు 90% జనాభా ముఖ్య సమస్య. అందుకు జాతీయ వాదులుగా, అందరు భారతీయులు కలిసి పని చేయటం ప్రతి ఒక్కరి భాధ్యత. దేశానికే శ్రేయస్కరం. అంచేత మత విశ్వాసాల గూర్చి అతిగా మాట్లాడి, కుల నిర్మూలనపై పట్టు సడలించటం అవివేకమే.

**హిందుమతం :** కుల నిర్మూలన అనేది హిందుమత అంశంగా ఉంటం వల్ల కొంతైన హిందూ మతం గూర్చి చర్చించటం అవసరం.

ఏ మతమైనా దాని యొక్క పరమోద్దేశం ఉన్నత విలువలను పెంపొందించుటయే. దానికి వ్యతిరేకంగా పోవటం మత చాందస వాదమే.

ఒక సగటు కుల రహిత సామాన్యుడు హిందుమత సౌమ్యవాది, ఉదార వాది. హిందు మతంను తను ఓ ధర్మంగా చూస్తాడు.

అంటే ఏక పత్నీవ్రతం, పితృదేవో భవ: మాతృదేవో భవ, ఆచార్య దేవో భవ:, అతిథి దేవో భవ:, లాంటి ధర్మాలను గౌరవిస్తాడు.

భూమాత (పంచ భూతాలు) సూర్యనమస్కారాలు, గోమాత (పోషక విలువల పాలిచ్చే) తులసి దేవి (ఔషధ గుణాలున్న) లాంటి ఉన్నత విలువల ఆధ్యాత్మిక జీవిత శైలి పాటిస్తాడు.

దీపావళి టపాసులు, సంక్రాంతి పతంగులు, దసరా జంబితో మానవత సంబంధాలు, షడ్రుచులు ఉన్న ఉగాది పచ్చడి, రంగుల హోళి, సద్గుణ రూప వినాయక విగ్రహాలు వాటి సందడితో కళాత్మకంగా జీవిస్తాడు.

వేద మంత్రాల సాక్షిగా పెళ్ళి ప్రమాణాలు, అగ్నిహోత్రాలు, యాగాలు, ప్రత్యేక కట్టుబొట్టుతో, వివిధ ఉత్సవాలతో బలమైన అనుబంధం పెనవేయబడింది.

గాయత్రి మంత్రం:– హిందుత్వంలో ముఖ్యమైన ప్రాథమిక మూల గురు మంత్రం. ఎక్కువగా జపించ బడ్తుంది సంస్కృతంలో..

“ఓ భూర్భువఃస్వః తత్సవితుర్వ రేణ్యం భర్గో దేవస్య ధీమహి దియోయోనః ప్రచోదయాత్” తెలుగు అనువాదం.

“హే పరమాత్మ! సచ్చిదానంద స్వరూపా! సర్వలోకములు సృష్టించు,సమస్త విశ్వమును ప్రకాశింప జేయు నీ విజ్ఞాన స్వరూపమును మేము ధ్యానింతుము, ఉపాసింతుము. సర్వోత్కృష్టుడవగు నీవు మా బుద్ధిని సత్కర్మములు చేయుటకు ప్రేరేపింపుము.”

సగటు వ్యక్తి అలా తన బుద్దిని నియంత్రణలో ఉంచుకుని సత్కార్యములపై నిమగ్న మవుతాడు.

ఇక మిగిలిన కుల ధర్మాలు, అతి గతి లేని అతి మూఢనమ్మకాలు, దొంగ బాబాలు, బాణామతి, చేతబల్లు మొదలగు వాటికి సామాన్యున్ని దూరంగా ఉంచాల్సిన అవసరం ఉంది.

అనేక నాశక కారక నమ్మకాలు, సిద్దాంతాలు, శాస్త్రాలు అనువంశిక కుల వ్యవస్థను రూపుమాపితే క్రమంగా వాటంతట అవే తగ్గి పోతాయని కచ్చితంగా చెప్పచ్చు.

**భిన్నత్వం :** ఇక విభిన్న సంస్కృతులను పరిశీలిస్తే వివిధ దేశాలకు ప్రాకిన బౌద్ధ ధర్మం మన దేశంలోనే పుట్టింది. హేతువాదం, నాస్తిక వాదం, మతసామరస్యం, పరమత సహనం, సెక్యులరిజంలకు తగుస్థానం, గౌరవం ఉంది.

అలా మన దేశంలో విభిన్న సంస్కృతులను, మనోభావాలను గుర్తించటం, గౌరవించటం జర్గుతుంది. జరగాలి అదే మనను ఛాందస వాదం నుంచి, మారణ హోమం నుంచి కాపాడుతుంది.

**6. ఆదర్శ వాదులు :** (సోషలిస్టులు, మానవ హక్కుల వాళ్లు, మహిళా సంఘాలు, గాంధేయ వాదులు, అంబేద్కరిస్ట్‌లు, వామ పక్షభావజాలకులు (కమ్యునిస్టులు) ఇతర హక్కుల సంఘాల వారు, వివిధ ప్రజాసంఘాలు మొదలగు వారు) వీళ్లు పెట్టుబడి దారి వ్యవస్థ యొక్క విపరీత పరిణామాలు, అనారోగ్య ఆర్థిక మూలాలు, పేదరికం, వివక్ష, అనారోగ్యం, మురికి, అవిద్య, అడవుల పరిరక్షణ, అత్యాచారాలు, హత్యలు, మూఢ నమ్మకాలు, బాణామతి, వ్యవస్థీకృత ఆర్థిక నేరాలు, రౌడీయిజం, స్త్రీ మరియు

పిల్లల సమస్యలు, భ్రూణ హత్యలు, భూ కబ్జాలు, ప్రభుత్వ వైఫల్యాలు ఇలాంటి వాటిపై అలుపెరగని పోరాటాలు చేస్తూ ఉండటం మనము గర్వించ తగినది.

కాని మన దేశంలో వాటన్నింటికీ మూలా ధారం, మూల కారణం అనువంశిక కేంద్రీయ విధానమే. అందువల్ల కుల వ్యవస్థ ఎంత వేగంతో పోతే అంత పై సమస్యల తగ్గుదలపై ప్రభావం  ఉంటుంది. ఆ రెంటిపై మనము గ్రాఫ్‌లు వేసి మరీ చూసుకో వచ్చు. కుల వ్యవస్థ ఉంటే "అన్ని ఉన్నా అల్లునినోట్లో శనిలాగా" ఉంటుంది.

ఇక నాకు తెలిసి మన ఆదర్శ వాదులు మన దేశాభివృద్ధి లెక్కింపుకు మొదట పరిగణలోకి తీసుకోవాల్సిన అత్యంత సున్నిత అంశాలు *IMR, MMR* అంటే శిశు మరణాల రేటు, మాతృ మరణాల రేటు వాటిని మొదలు వ్యవస్థీకృతంగా తగ్గించ గల్గాలి.

అలాగే 14, 15 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండే యువత సమస్యలపై దృష్టి పెట్టాలి. ఎందుకంటే ఆ వయసు మిగిలిన వారిపై ఆధారపడి ఉన్నట్లున్నా లోక జ్ఞానం వేగంగా పెరిగే వయసు. వాళ్ళకు ఈ లోకం మంచి మలుపులతో ఉన్న మంచి జీవితం ఇవ్వగల్గితే అనేక రేట్లు తిర్గి ఈ లోకానికి ఇవ్వగలరు. అలా కాక తేడాలు గమనించారో దుష్పరిణాలనేకం. ఒక చెట్టు మొక్కగా వంగుతూ పెర్గుతున్న దశలో ఉన్నప్పుడు ఆధారంగా కట్టె ను కడితే కొంత కాలానికి దాని కదే పెర్గి నల్గురికి నీడను ఇస్తుంది. వంకరగా పెర్గేట్లు వదిలేస్తే దారికి అడ్డంగా పెర్గి ఇబ్బంది కల్గ జేస్తుంది.

ఈ వయసులో హార్మోన్ సమస్యలు, టీనేజీ సమస్యలు, సాంఘిక ఒత్తిల్లు, ప్రేమ, పెళ్ళి సమస్యలు ఆర్థికంగా నిలదొక్కుకొని స్థిర పడటం, అంతెందుకు నేరాలకు పాల్పడే వాళ్లు ఈ వయసులోనే ఎక్కువ.

సమస్యకు దురదృష్టవ శాత్తు చికిత్స దశలోనే ప్రయత్నాలు ఎక్కువ ఉన్నాయి. కాని ప్రణాళికా బద్ధంగా నివారణ చర్యలు తక్కువ. మన ప్రణాళికా బద్ధ వృత్తిశాస్త్ర విద్యా బోధన, మరియు కులాంతర వివాహ కేంద్రీయ సమ సమాజ విధానం మంచి సమాధానమే చెప్ప గల్గుతుందని చెప్పవచ్చు.

**7. శాఖాహార వర్గం :** ఉదారవాద ధోరణిలో శాఖహారంకు మద్దతు పలికినా, 150 కోట్ల జనాభా వైపు పరుగెడుతున్న మన దేశంలో సంపూర్ణ శాఖాహార సంతులనాహారం కుదురదనే చెప్పచ్చు. (ఒకవేల మన జనాభా ఓ 10 కోట్లకు తగ్గితే లేదా వేరే దేశాలపై ఆహారయుద్ధాలు చేస్తే తప్ప)

మాంసాహారంగా మన దేశ ప్రజలు ఎక్కువగా భుజించేది చేపలు. దానికి కారణం మన భూభాగం మూడు వైపులా సముద్రాలతో ద్వీప కల్పంలా ఉండటమే. మనలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె పోటునుంచి రక్షించే ఒమెగా 3 ఫాటి ఆసిడ్స్, నాడీ వ్యవస్థ, శరీర నిర్మాణానికి అవసరమయ్యే ప్రోటీన్స్ మొదలగునవి చేపల్లో అధికం. చేపలోని ఒమెగా 3 ఫాటి ఆసిడ్స్‌ను క్యాప్సూల్ రూపంలో డాక్టర్లు విరివిగా రాస్తారు. ఉత్తర భారతదేశంలో ముఖ్యంగా సముద్రతీరంలో పూజారులు సహితం చేపలు తింటారు.

అన్ని మాంసాహారాల్లో ఇనుము, ప్రోటీన్లు, బి, కె, విటమిన్లు, కాల్షియం (ముఖ్యంగా పాలు, గుడ్లు) అధికంగా ఉండి తక్కువ ధరలో దొరకడం వల్ల పోషకాహార నిపుణులు సంతులనాహారం (*Balanced diet*) లో గుర్తింపు నిచ్చారు.

ఇక శాఖహారంలో పీచు పదార్థాలు అతి ముఖ్యమైనవి. మొత్తం ఆహారంలో సంగంకన్నా ఎక్కువ తీసుకోవాల్సినవి. ఉదా:– ఆకుకూరలు, ఆపిల్, రాగి, బొప్పాయి, మొక్కజొన్న, జొన్న, ఓట్ మీల్, మొసంబి, ఆరెంజ్, పైనాపిల్, జామ, బ్రౌన్‌రైస్, మొలకెత్తు విత్తనాలు, వెజిటేబుల్ సలాడ్స్ మొదలగునవి.

– పప్పులు పేద వాని మాంసం,

– నూనెలు తక్కువ వాడాలి.

– శాఖాహారంలో ఒమెగా 3 ఫాటి ఆసిడ్స్ కొంత వరకు బాదం, వాల్‌నట్లు, పిస్తా, అవిసెల్లో ఉంటాయి. కాని అవి ఖరీదైన పదార్థాలు.

– నీరు కనీసం రెండు లీటర్ల నుంచి అయిదు లీటర్లు త్రాగాలి. అరలీటరు (కనీసం) నీరు తీసుకోవటానికి అనుకూలమైన సమయం ఉదయం నిద్రలేవగానే, వ్యాయమం లేదా ఆటలు ఆడేముందు (ముఖ్యంగా నడకలాంటి వ్యాయామం) తిండికి గంట అటు ఇటుగా, స్నానానికి ముందు.

నీరు ముఖ్యంగా చర్మానికి, మూత్ర పిండాల ఆరోగ్యానికి కిడ్నీ స్టోన్స్ నివారణకు చాలా అవసరం.

ఆహారం – అనారోగ్యం

1) చెడు కొలెస్ట్రాల్ (గుండె పోటు) పెర్గటంకు మొదటి ముద్దాయి చక్కెర, పిండి పదార్థాలున్న అధిక శాఖా ఆహారం. రెండవ ముద్దాయి మాంసాహారం.

2) అధిక బరువు : అన్ని రోగాలకు దారి తీస్తుంది.

3) *PEN (Protein energy malntrition)* & రక్త హీనత మన దేశ పేద ప్రజలకు సర్వసాధారణం.

4) విటమిన్స్ మినరల్స్ లేమి సమస్యలు మొ॥గునవి.

5) మలబద్ధకం (*Piles*), కాన్సర్ (*Rectal*) నివారణకై అధిక ఫైబర్ ఆహారం తినటం, ప్రతి రోజు  కనీసం 2, 3 సార్లు కాలకృత్యాలకు వెళ్లటం మంచిది.

చివరగా మన దేశాభివృద్ధి దృష్ట్యా ఏ ఆహారం (మాంస లేదా శాఖాహారం) తీసుకుంటామన్నది స్వంత విషయం. కాని సంతులనాహారం తీసుకోవటం 100 రెట్లు ముఖ్య విషయం, నిపుణుల సలహాలు తీసుకోవాల్సిన విషయం.

మన కులాంతర వివాహ కేంద్రీయ విధానంలో ఉన్న మా సహచరుల్లోను, మా కుటుంబంలోను శాఖహారులు, మాంసాహారులు, స్నేహపూర్వక ప్రోత్సాహాలు అధికం. వర్గాలుగా విడిపోవటం సంకుచిత వెనుకబాటుతనం. ఆహార వర్గాలు అనవసరం, మా విధానంలో అసాధ్యం.

మన పాఠశాలల్లోని చదువుల్లో సాంఘిక శాస్త్రము (రాజులు, బానిసల గూర్చి) ఎక్కువగా చెప్పటం మానేసి ఆహార శాస్త్రం, ఆరోగ్యం శాస్త్రం, వృత్తిశాస్త్రం, భాషాశాస్త్రం, (తర్వాతే భౌతిక, సామాన్య శాస్త్రాలు) నేర్పటం అవసరం.

**ఆరోగ్యం:**

**నిర్వచనం:** ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO ) ప్రకారం “ఒక వ్యక్తికి ఉండాల్సిన స్థితిలో జ్వరం, గాయాలు లేని స్థితియే కాకుండా, సాంఘికంగా, భౌతికంగా, మానసికంగా, వృత్తి పరంగా సౌకర్య వంతంగా ఉంటూ, ఆర్థికంగా ఉత్పత్తి దాయకంగా ఉండటం, ఇంకా ఆధ్యాత్మికంగా కూడా (Spiritually may be well being)

Health is a state of complete physical, mental and social well being and not merely the abcence of disease or ‘infirmity’.

In Eloborate “Health is a state without any fever ‘or’ injury physically, socially, mental, intellectual, emotional, occupational, environmental and may be spiritual well being and economically productive”.

ఇక్కడ అసలు ఆరోగ్యం నిర్వచనంను ఇంతగా ఎందుకు చర్చించ బడుతుందంటే మన పాఠశాల విద్యాబోధనలో దానికి న్యాయం చేయటమే ప్రాథమిక ప్రధాన

ఉద్దేశంగా ఉండాలనేది వాస్తవం, పై నిర్వచనం ఒక్కోటి విభజిస్తే మన పాఠశాల సబ్జెక్టులన్ని వస్తాయి.

ఉదాహరణకు: 1) Without fever : ఆరోగ్య శాస్త్రము (ప్రాథమిక స్థాయిలో)

2) without injury, physical : వ్యాయామం, ఆటలు, ఆహారం.

3) Social : రాజ్యాంగం, విలువలు తెలుసుకోవటం ఇలా, అయితే అంతేకాని ఒకటే కంప్యూటర్లు, టివీలు, జికె, డబ్బు, విపరీత రాజులు, బానిసల చరిత్రలు కాదు. సమాజం, ప్రజాస్వామ్యం, భాషామాధ్యము మనిషిని సమాజంలో ఒక గుర్తింపు కల్గిన వ్యక్తిగా, తనకంటూ నల్గురిని తయారు చేసేదిగా, సాంఘిక ఆరోగ్యం కావాలి.

4) Mental : మానసిక శాస్త్రం - ధ్యానం (రోజుకు 2, 3 సార్లుగా) ఆటలు, పాణాయామం మంచి నిద్ర 6-8 గంటలు మొదలగునవి.

లేదా / మరియు

Spiritual: ఆధ్యాత్మిక శాస్త్రం: ప్రార్థనలు, పూజ, జపాలు మొదలగునవి.

5) Occupational : వృత్తి శాస్త్రము - ఆర్థిక స్వావలంబణ లక్ష్యంగా సమశీతోష్ణ మన ప్రాంతీయ ధర్మ అన్ని వృత్తుల ప్రాథమిక అధ్యయనం.

నాకు తెలిసి పైన ఉన్న అన్ని శాస్త్రాలను పరిశీలిస్తే మన పాఠశాల చదువులో సగం విషయాల్లో కూడా చోటు లేదు. వృత్తి శాస్త్రం అసలే లేదు. ఊ అంటే కంప్యూటర్స్, అంటే జి.కె, ప్రయోగాత్మకత తక్కువ, రూములల్లో ఉంచి బోధించటం ఎక్కువ. రంగుల టీవీలు, బొమ్మలు, చార్ట్‌లు ఎక్కువ, సహజంగా ప్రకృతి సమేతమైన విద్యాబోధన కరువైయింది.

ఇప్పటి అనువంశిక కుల ప్రపంచంలో రాచరికపు విలువలతో కూడిన, బానిసత్వాన్ని నేర్పే, ప్రేరేపించే విదేశీ (రాజుల) ప్రభావ చదువులకే స్థానం ఎక్కువ పైగా ప్రజాస్వామ్యం అనే ముసుగు. కాని ఆ ప్రజాస్వామ్యానికి ఇప్పటికే 70 ఏండ్లు (2, 3 తరాల కాలం) నిజమైన ప్రజాస్వామ్య చదువులవైపు ఆలోచించే, ఆచరణకు పెట్టే సమయంను ఇప్పటికైనా గుర్తించాల్సిన అవసరం ఉంది.

# సమ సమాజం - వన భోజనాలు

ఈ విధంగా కొన్ని వందల రకాల ఉద్యమ కారులను, అభ్యుదయ వాదులను, ప్రత్యక్షంగా వాళ్ల ఇంట్లో లేదా వివిధ సమావేశాలు, సభలల్లో కలిసి విషయ వ్యాప్తి జర్పాము.

అలా ఒకసారి సహచరులతో చర్చలు జర్పుతుండగా కార్తీక మాసంలో జరిగే కుల భోజనాల హడావిడి వార్తలు కుల రహిత సమ సమాజ వనభోజనాలకు మమ్ముల్ని కార్యోన్ముకులను చేసాయి.

మొదటిది 2012, నవంబర్‌లో కార్తీక మాసంలో జర్పాము. దీవాళి తర్వాత మూడవ ఆదివారము. నెక్లెస్ రోడ్‌లోని సంజీవయ్య పార్కులో ఒకవైపు చల్లని పచ్చని ఆహ్లాదకర వాతావరణం, ఒక్కో కుటుంబం ఒక రకమైన ఆహారం పదార్థం తేగా అన్ని ఒక దగ్గర పెట్టి పంచుకొని అనుబంధం పెంచుకోవటం హాయిగా సాగి పోయింది. ఈ సందర్భంగా 100-200 మంది కుటుంబ సమేతంగా రాగా సభను నిర్వహించి నాతో పాటు, 10, 15 మంది పెద్దలు మాట్లాడటం, చివరకు పిల్లలను ఆడిపియ్యటం, సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణం కన్పించింది.

రెండవ వనభోజనం, 2013 నవంబర్ కార్తీక మాసం, దీపావళి తర్వాత మూడవ ఆదివారం. కార్యస్థలం వెంగళ్రావ్ పార్క్, పంజాగుట్ట, నిమ్స్ హాస్పిటల్ వెనుక ఓ 20 మంది వక్తలతో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 వరకు 100-200 మంది కుటుంబ సభ్యులు, 20 మంది కార్యకర్తలతో ఆహ్లాదంగా కార్యం నిర్వహించాము ఈ విషయం సాక్షిలో రెండు సార్లు, నమస్తే తెలంగాణలో ఒకసారి వార్తలుగా వచ్చాయి.

ఈ విధంగా కొన్ని సభలు, కార్యకర్తల సమావేశాలు నిర్వహించాము. అలా జర్పిన ఓ కార్తకర్తల సమావేశంలో వక్తలు ఏక కంఠంతో ఈ పుస్తకం వ్రాసేట్లు కోరగా ఇలా మీ ముందుకు వస్తుంది.

ఈ పుస్తక ముఖ్య లక్ష్యం కుల రహిత సమ సమాజానికి దాని నిర్మాణానికి తగిన పలు కార్యకర్తలను తయారు చేయటమే. పారదర్శకంగా ఉద్యమ మలుపులు, విధి విధానాలు తెల్పుతూ ముందుకు పోవటమే.

మరిన్ని సమావేశాలతో, అంచలంచెలుగా ఒక విశాల ఆశ్రమం (కార్యస్థలం) తో మొదలై వివిధ నగరాలకు, పల్లెలకు దేశ వ్యాప్తంగా వ్యాపింప చేసే (కుల రహిత భారతావని - సమ సమాజ భారతావనిగా ఎదిగి దేశ సర్వతోముఖాభివృద్ధికి ఉ పయోగ పడేట్టు చేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం.

# సమ సమాజం - శాస్త్రీయత

1) రామకృష్ణ మఠంలో ఎవరైనా స్వామీజీ అవదల్చుకుంటే అధ్యయన పరివర్తన పరిశీలన సమయం 14 సంవత్సరాల తర్వాతనే అది సాధ్యంగా నియమం ఉంది. ఈ విధానాన్ని మేము వాడాము.

అలాగే సైన్స్ పదజాలంలో “అక్లిమటైజేషన్ పిరియడ్ (Acclimatisation Period) కూడా ఉంది. దాని అర్థం “ఒక ఊష్ణోగ్రతలో జీవిస్తున్న వాళ్లు ఇంకో ఊష్ణోగ్రత గల ప్రాంతం కెలితే ఆ వాతావరణానికి అలవాటు పడటానికి పట్టుకాలం” అంటే శీతలం నుంచి ఊష్ణ లేదా ఊష్ణ నుంచి శీతల వాతావరణానికి అలవాటు పడే కాలం.

అంటే కుల వ్యవస్థ వాతావరణ పరిస్థితి నుంచి సంపూర్ణ కుల రహిత సంస్కృతిలోకి పోవటానికి కొంత సమయం పడుతుంది. అది కనీసం 3, 5, 7 సంవత్సరాలుగా ఉంటుంది. మరీ 14 సంవత్సరాలు పెడితే ఎక్కువతుంది కదా.

2. న్యూటన్, మూడవ నియమం - “చర్య, ప్రతి చర్య సమానము, వ్యతిరేకము” నూ మేము వాడుతున్నాము. కుల వ్యవస్థ వ్యూహం చర్య (వేగం, ఆకారం)కు, మా కుల రహిత వ్యవస్థ వ్యూహంను సమానముగా వాడుతూ దీర్ఘ కాలంలో వేగంను సంతులనం చేసుకునే స్థితికి ప్రయత్నిస్తాము.

3. “నా జీవితం నా సందేశం” అనే నానుడి నాంపల్లి ఎగ్జిబీషన్ గ్రౌండ్‌లోని గాంధీ విగ్రహం క్రింద చూడచ్చు. అంటే కుల రహితం అని ఊరికే చెప్పటం కాకుండా, చెప్పే వాళ్లు వాళ్ల జీవితంలో పాటించి సందేశం ఇవ్వటం ముఖ్యం.

ఆదర్శాలు చెప్పటం ఒక స్థాయి, ఆదర్శాలు పాటించటం దానికి ఓ ముందడుగు, ఆ ఆదర్శాన్ని అందరూ సహకరించేట్టుగా, పాటించేట్టుగా ఓ అవకాశాల నిర్మాణము చేయటమే మన ముందున్న అతి ముఖ్యమైన నిర్మాణ స్థాయి.

కుల రహిత అంటే కులాంతర వివాహాలకు సహకరించే కేంద్రీకరణ పటిష్ఠ విధానమును సమయ పాలనతో పెద్దల పరిశీలనతో మిళితం చేసి వాడుతున్నాము.

అలాగే బాబాసాహెబ్ అంబేద్కర్ కుల రహిత సమాజ నిర్మాణానికి కులాంతర వివాహాలు, సహపంక్తి బోజనాలు (Intercaste, Inter dairy) ముఖ్యమని, కుల పాత్రి పాదికన ఒక జాతిని, నీతిని నిర్మించ లేమని" వ్రాసి ఉండటం "Inhilation of Caste" అనే తన పుస్తకంలో చూడవచ్చు.

4. అంటు వ్యాధి యొక్క చికిత్సా, నివారణకు వాడే విధానం సాంకేతికతనే కుల రహిత సమాజ నిర్మాణానికి గుణ రీత్యా కుల వ్యవస్థ చికిత్సలో వాడాము.

ఒక ఇంట్లో పది మంది ఉన్నారనుకుందాం. అందులో ఎనిమిది మందికి ఒక ప్రమాదకరమైన అంటువ్యాధి వచ్చిందనుకుందాం. అప్పుడు మొట్టమొదటి మనమేం చేయాలి.

జవాబు ఆలోచించండి (క్రింద చదవకుండా)

........................

.................

ఏం లేదు ఆ ఇంట్లో ఆరోగ్యంగా ఉన్న మిగిలిన ఇద్దరిని రోగ గ్రస్త కుటుంబ సభ్యుల మంచి వేరు చేస్తాము.

అలాగే గ్రామంలోను (వేల సంఖ్య) పట్టణం (లక్షల సంఖ్యైనా) దేశం (కోట్ల సంఖ్యైనా) అంటువ్యాది 90% మందికి వస్తే, రాని 10% మందిని సురక్షిత ప్రాంతానికి తరలించి పునరావాసం చేసి, టీకాలు చేసి, మంచి ఆహార నియమాలు పాటించేట్టు చేస్తాము.

90% రోగ గ్రస్తులకు రోగ తీవ్రతను బట్టి మందులు ఇస్తూ, మంచి ఆహారం, విశ్రాంతి, నివారణ చర్యలు (Primary, Secondary, tertiary prevention పద్ధతులు, టీకాలు) తీసుకున్న తర్వాతే, మిగిలిన 10% ఆరోగ్య వంతులతో కల్పుతాము.

అదే మన సమ సమాజంలోని కుల రహిత (Isolation & Establishment) లో వాడాము క్రమంగా మిగిలిన వాళ్ళను నిర్మాణాత్మకంగా, కొంత పరిశీలనా సమయం ఇస్తూ, అవకాశాలు వాతావరణం ఇస్తూ , కులాంతరం వివాహ విదానంలో మమేక మయ్యేట్లుచేసి తగిన శక్తిని సమకూర్చి, విముక్తుల్ని చేసి తిరిగి స్థిరీకరించేట్లు చేయటం.

**నోట్:** పై టెక్నిక్ విజయవంతంగా ఉన్న వాస్తవం, అది అపజయం పాలవుతుందేమోననే అనుమానం అక్కర్లేదు కావల్సింది కాసింత నిజాయితీ, నిబద్ధత, దూర దృష్ఠి.

5) శ్రీ సరస్వతి శిశు మందిర్ (మన రాష్ట్రంలో, దేశంలో వందల సంఖ్యలో పాఠశాలలు ఉండి, నాకు కొన్ని సంవత్సరాలు విద్య నేర్పిన సంస్థ) పాఠశాలల్లో విద్యార్థులకు మామూలుగా ఉండే పాఠ్యాంశాలలోపాటు, "సదాచారము" అనే పాఠ్యంశము, ప్రత్యేక సబ్జెక్టు ఉంటుంది. అందులో భారతీయ సంస్కృతికి, దేశభక్తికి సంబంధించిన చరిత్రాంశాలుంటాయి. ఈ సబ్జెక్టుపై పరీక్షలు సైతం ఉంటాయి. అదే తరహాలో మా విద్యా సంస్థల్లో వృత్తి శాస్త్రము (అన్ని వృత్తులు నేర్పే) అనే తప్పని సరి సబ్జెక్టు జోడిస్తాము.

శిశుమందిర్‌లోని పాఠశాల ప్రాంగణంలో పెద్దలకు, ఆసక్తి పరులకు ఉదయం స్కూలు ప్రారంభ సమయానికి ముందు ఓ రెండు గంటలు వ్యాయామము, సంస్కృతి నేర్పుతారు. ఆదివారం సహితం ఈ ప్రత్యేక శిక్షణలు ఉంటాయి. అలా పెద్దలకూ వృత్తిశాస్త్రం, యోగా బోధించచ్చు. శిశు మందిరంలో కొన్ని వృత్తులను (కార్పెంట్రి, అల్లికలు, కుట్టు మొ॥లగు) ప్రత్యేక తరగతులలో ఆసక్తి గల విద్యార్థులకు నేర్పటం గమనార్హం.

**నోట్:** మిగిలిన సాంకేతికత, శాస్త్రీయతాంశాలు "కలసి చర్చించిన వారి వ్యక్తుల విభజన" అనే భాగంలో దాదాపుగా నిండుగా పొందు పర్చ బడ్డాయి.

# ముగింపు

కుల రహిత (అనువంశిక కీర్తి వికేంద్రీకరణ) భారతావణికి, దేశ పటిష్ఠత, భద్రత, పురోభివృద్ధికి, సగటు వ్యక్తి ఆత్మాభిమానం, సమాన అవకాశాలు, తృప్తి, సంతోషం, భద్రతకు చాలా దగ్గరి సంబంధం (అనుసంధానం) ఉంది.

ఉదాహరణకు నూటా ఇరవై అంతస్థుల (120 కోట్ల హిందువులు, 20 కోట్ల ఇతర మతస్తులు కదా) ఓ భవనంకు (దేశంకు) వంద పిల్లర్లు (నిలబెట్టే శక్తులు) ఉన్నాయనుకుందాం. అందులో సగం కంటే ఎక్కువ బలహీనంగా, తేడాగా ఉన్నాయనుకుందాం లేదా ప్రధాన పిల్లర్ (ప్రధాన నాయకుడు) తేడాగా ఉంటే ఏమవుతుంది. ఎప్పుడో ఒకప్పుడు కూలిపోతుంది.

కూలిపోయేది మనకు వివిధ రంగాల పతనాల క్రమంలో కన్పిస్తుంది. ఉదా :- పెట్టుబడులు స్కాం, ప్రజారోగ్య, ఆహార వ్యవస్థ, ఆర్థిక, శాంతి భద్రత స్కాంలు.

ప్రపంచం సర్వ నాశనం కావటానికి నాల్గు ప్రధాన కారణాలు 1) నాయకుడు, 2) అణుబాంబు, 3) వైరస్, 4) ప్రకృతి వైపరిత్యం. తేడాగా ఉన్న కుల వ్యవస్థలో నాయకుడు దాదాపుగా తేడాగానే వచ్చే అవకాశం ఉంది.

అదే అనువంశిక కీర్తి కేంద్రీకరణ కుల వ్యవస్థ మొదలగునవి తీసేస్తే అప్పుడుండే ఆరోగ్య వాతావరణంలో సమాన అవకాశాలతో, పూర్తి నైపుణ్యం గల శక్తులు వందకు వంద (వంద పిల్లర్లలా నిలిచే) వచ్చే అవకాశం పుష్కలంగా ఉంటుంది. దేశం బాగు పడటమే గాక ప్రపంచ దేశాలకు మార్గదర్శకం అవుతుంది.

**చిన్నగా చెప్పాలంటే** నాలా నా కూతురు (రాబోవు లేత మనస్సు గల తరం) ఎమ్.బి.బి.ఎస్ హాస్టల్స్‌లో కుల మెస్సుల సంస్కృతి వాతావరణంలో ఇబ్బంది పడక

సంపూర్ణ సమవాదిలా ఉండటానికి కనీసం ఓ సమభావుల మెస్ ఉంటే తనైనా సంతృప్తిగా ఉంటుందనే ఆశ. దానికై 10% భారతీయులు సమభావులుగా మారాలి.

**పెద్దగా చెప్పాలంటే** రాజుల వ్యవస్థకు మూలాధారం అనువంశిక అధికార కేంద్రీకరణం. అలా కొన్ని వేల సంవత్సరాల అధికారంలో అమూల్యమైన (లెక్కించ వీలుకాని) ఆర్థిక సంపద కేంద్రీకరణ, తద్వారా దానికి స్వామి భక్తిగా (రాజుల పై ప్రేమగా) పుట్టి వచ్చిన అపార సహకరించే సంస్కృతి (అది కుల సంస్కృతి కావచ్చు లేదా దాని భజన సంస్కృతి కావచ్చు) విపరీత అంతరాల సృష్టి కర్తగా నియంతృత్వ పోకడల పోషక కర్తగా పూర్తి వ్యవస్థ సహకరించటం జర్గింది.

.... **ఇప్పుడు**

**ప్రజాస్వామ్యం**

ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల నుండి అంటూనే, రాజుల వ్యవస్థ పోషక ముద్దు బిడ్డ అనువంశిక కేంద్రీకరణ మూలాధార కుల వ్యవస్థను పోషించటం హాస్యాస్పదం, అవివేకం.

అంతెందుకు వంద మంది ప్రముఖ స్కాంలు చేసిన వాళ్లను (lie detector) పరిశీలిస్తే కుల వ్యవస్థను చాలా తెలివిగా వాడుకోవడం గమనించవచ్చు.

స్థూలంగా చెప్పాలంటే కుల వ్యవస్థ ఉన్నంతకాలం, సగటు మనిషిని ఏదో మాయగా, సులభంగా అధో పాతాలానికి నెట్టటమే గాక, రాజులు కాని రాజుల వ్యవస్థకు ప్రజాస్వామ్యంలో మరికొన్ని వేల సంవత్సరాలు అంతే మాయగా, సులభంగా రుద్దొచ్చు, మన దేశాన్ని కూడా అంతే మాయగా, సులభంగా మన స్వహస్తాలతో మరికొన్ని సంవత్సరాలు అభివృద్ధి చెందుతున్న దేశంగానే ఉంచవచ్చు. వెనుకబడిన దేశం తయారయినా పెద్దగా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.

## అనుబంధం

# ఖాప్ పంచాయతీ ఆదేశించింది... 13 మంది రేప్ చేశారు!

- ★ **వేరే వర్గం వ్యక్తిని ప్రేమించిన పాపానికి మహిళపై సామూహిక అత్యాచారం**
- ★ **పశ్చిమబెంగాల్‌లో దారుణం**
- ★ **నిందితుల అరెస్ట్... జుడిషియల్ కస్టడీ**

**కోల్‌కతా, జనవరి 23 :** ప్రేమించిన పాపానికి ఒక గిరిజన మహిళపై సామూహిక అత్యాచార కాండకు తీర్పునిచ్చారో తెగపెద్దలు!! పశ్చిమబెంగాల్‌లోని బీర్‌భూమ్ జిల్లా లబ్‌పూర్‌లో మంగళవారం రాత్రి జరిగిన ఈ దారుణం ఆలస్యంగా వెలుగుచూసింది. లభ్‌పూర్‌కు చెందిన ఒక గిరిజన మహిళ... సమీప గ్రామానికి చెందిన ఒక గిరిజనేతర వ్యక్తిని ప్రేమించింది. ఈ విషయం సోమవారం బయటపడటంతో గ్రామపెద్దలు ఖాప్ పంచాయతీ పెట్టారు. ఆమెను, ఆమె ప్రియుడిని కట్టేసి విచారణ (?) జరిపారు. రూ. 25 వేల జరిమానా విధించి... ఆ సొమ్ము కట్టలేకపోవడంతో ఆ అభాగ్యురాలిపై సామూహిక అత్యాచార కాండ సాగించాల్సిందిగా తీర్పునిచ్చారు! అంతే... ఆమెపై 13 మంది గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు రాత్రంతా ఆమెపై పదేపదే అత్యాచారం చేశారు. మర్నాడు తెల్లవారుజామున ఆమె ఇంటి ముందు పడేసి... ఈ విషయం పోలీసులకు చెప్తే చంపేస్తామంటూ ఆమె తల్లిదండ్రులను హెచ్చరించి వెళ్లిపోయారు. తీవ్రరక్తస్రావంతో గుమ్మం ముందు పడి ఉన్న కూతుర్ని చూసి ఆ తల్లిదండ్రులు కుమిలిపోయారు. జాగ్రత్తగా ఆమెను లోపలికి తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స చేశారు. రక్తస్రావం ఆగకపోవడంతో దగ్గర్లో ఉన్న ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచన మేరకు బోల్పూర్ సబ్ డివిజనల్ ఆస్పత్రికి... అక్కడి నుంచి సూరి ఆస్పత్రికి ఆమెను తరలించారు. ప్రస్తుతం ఆమె సూరి ఆస్పత్రిలో ఐదుగురు వైద్యుల

బృందం పర్యవేక్షణలో చికిత్స పొందుతోంది. బుధవారం మధ్యాహ్నానికి బాధిత మహిళ తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఈ విషయం బయటి ప్రపంచానికి తెలిసింది. కాగా... జరిగిన ఘోరంతో తీవ్ర షాక్‌కు గురైన బాధితురాలు బాధను దిగమింగుకుంటూ తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పింది. “ఊళ్లో ఉన్న మగాళ్లంతా నన్ను అనుభవించాలని గ్రామ పెద్ద తీర్పునిచ్చారు. అంతే.. కనీసం 13 మంది, అందులో కొందరు ఒకే కుటుంబానికి చెందినవారు కూడా ఉన్నారు. వారిలో కొందరు నా తండ్రి వయసు వారూ ఉన్నారు. వారంతా నన్ను పదేపదే రేప్ చేశారు. వాళ్లు నాపై ఎన్నిసార్లు అత్యాచారం చేశారో కూడా నాకు తెలియదు” అని హృదయవిదారకంగా రోదిస్తోందామె. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘోరంపై స్పందించిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ... బీర్‌భూమ్ జిల్లా ఎస్పీ సి.సుధాకర్ తొలగింపునకు ఆదేశాలు జారీ చేశారు. డార్జిలింగ్ ఎస్పీ కునాల్ అగర్వాల్‌కు బీర్‌భూమ్ జిల్లా బాధ్యతలు అప్పగించారు. ఇక... ఈ దురాగతానికి పాల్పడ్డ పదమూడు మందినీ అరెస్ట్ చేసినట్లు ఆ రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రి శశిపంజా  తెలిపారు. ఆమె తన ఇంటికి వెళ్లాలనుకుంటే పంపించి, భద్రతా ఏర్పాట్లు చేస్తామని... ఒకవేళ ఆమె వెళ్లనంటే తగిన వైద్యసహాయం అందిస్తామని వివరించారు. కాగా,  నిందితుల బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన బోల్పూర్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ పీయూష్ ఘోష్... వారికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించారు. అత్యాచారం చేసినవారితో పాటు... బాధితురాలు ప్రేమించిన వ్యక్తిని కూడా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. పంచాయతీ పెద్దల ఆదేశంతో జరిగిన ఈ ఘోరంపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. అన్ని రాజకీయ పార్టీలు, మహిళా సంఘాలు దీనిపై మండిపడ్డాయి. పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఎం.కె.నారాయణన్.. నిందితులందరికీ దేహదండన శిక్ష విధించాలంటూ నిప్పులు చెరిగారు. ఈ ఘటన పూర్తిగా అమానవీయం, దారుణం అని కేంద్రమంత్రి మనీష్ తివారీ అన్నారు. నిందితులకు అత్యంత కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఇక... నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, ఎంపీ ముకుల్‌రాయ్ ఒక ప్రకటన చేశారు. ఈ దారుణంపై స్పందించిన పశ్చిమబెంగాల్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునందా గోస్వామి కేసును సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించనున్నామన్నారు. ఇంత దారుణానికి వేదికైన లభ్‌పూర్ గ్రామవాసులు మాత్రం తమ గ్రామంలో అలాంటిదేమీ జరగలేదని చెబుతున్నారు.

# సంకరంలో 'కుల' మూలాలు!

★ తెగల మధ్య పెళ్లిళ్లతో మారిన 'పరిస్థితి'

★ సామాజిక స్థితిని మార్చిన అండమాన్ తెగలు

★ దక్షిణ భారతమే తొలి మజిలి... కులాలు పుట్టింది ఇక్కడే

★ ఆసక్తి కలిగిస్తున్న 'సీసీఎంబీ – హార్వర్డ్' అధ్యయనం

★ 'ఆంధ్రజ్యోతి' తో వివరాలు పంచుకున్న శాస్త్రవేత్త తంగరాజ్

కులం.... ఒక సామాజిక అంశం. మన దేశానికి పరిమితమైన ప్రత్యేక పరిస్థితి. పుట్టుక నుంచి పెళ్లి, చావుల దాకా ప్రతి దశలోనూ ఇప్పటికీ కులం పాత్ర బలీయమే. ఇంత ప్రభావం చూపుతున్న కులాన్ని సైన్స్ పరిభాషలో నిర్వచించవచ్చునా? ఉత్పత్తి పునరుత్పత్తితో ముడిపడిన 'కుల' బంధాన్ని గుర్తించడం ఎలాగా? అసలు పెళ్లికీ, కులానికి సంబంధం ఏమిటి? ఈ కోణంలో కుల వ్యవస్థ అనేది ఎప్పుడు మొదలయినట్టు? మిగతా సామాజిక వర్గాల కన్నా వైశ్యుల్లోనే ఎనస్థీషియా ఎందుకెక్కువ? వినడానికే ఆసక్తికరంగా ఉన్న ఈ ప్రశ్నలకు అంతే ఆసక్తిదాయకంగా సమాధానం వెతికే పనికి హైదరాబాద్‌లోని 'సీసీఎంబీ' (సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ), అమెరికాలోని హార్వర్డ్ మెడికల్ స్కూల్‌కు చెందిన శాస్త్రవేత్తలు పూనుకున్నారు. వీరు సాగించిన సంయుక్త అధ్యయనంలో అనూహ్య విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ వివరాలను 'సీసీఎంబీ'కి చెందిన సీనియర్ శాస్త్రవేత్త తంగరాజ్ కుమారస్వామి 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే...

జన్యు కోణంలో పరిశోధన..

దాదాపు ఆరు కోట్ల ఏళ్ల క్రితం అండమాన్‌లో కొన్ని తెగల వారు నివసించేవారని, ఇప్పుడు దక్షిణ భారతంలో కనిపిస్తున్న వివిధ కుల సామాజిక ప్రజలకు ఆద్యులు వారేనని మా (సీసీఎంబీ) శాస్త్రవేత్తలు నాలుగేళ్ల క్రితం ప్రతిపాదించారు. దక్షిణ భారతదేశంతో పోలిస్తే ఉత్తర భారతంలోకి మానవ సంతతి కొంత ఆలస్యంగా వచ్చి చేరిందని వారు భావించారు. దీన్ని వారు జన్యు పరిశోధన ద్వారా నిర్ధారించుకున్నారు. దేశంలోని వివిధ తెగల ప్రజలను పూర్వ ఉత్తరదేశ వాసులు, పూర్వ దక్షిణ దేశవాసులుగా వీరు విభజించారు. ఈ తెగలకు చెందిన వారు ఒకరితో మరొకరు కలవటం వల్ల కుల వ్యవస్థ ఏర్పడిందని శాస్త్రవేత్తలు ప్రతిపాదిస్తూ వచ్చారు. అయితే ఈ భావనను సీసీఎంబీ – హార్వర్డ్ మెడికల్ స్కూల్ శాస్త్రవేత్తల పరిశోధనలు కొంత సవరించాయి. క్రీ.పూ. 4200–1900 సంవత్సరాల మధ్యలో కులవ్యవస్థ ఏర్పడిందని నిర్ధారించారు.

వేల తరాలుగా...

ప్రధానంగా జన్యుకోణంలో పరిశోధనలు సాగాయి. మన దేశంలో నివసించే 73 కులాలు. తెగలకు చెందిన వారి జన్యుక్రమాలను పరిశీలించటం జరిగింది. సాధారణంగా, ఒక తెగలో నివసించే ప్రజల మధ్య జన్యు సంకరం జరగాలంటే వారు ఇతరులతో కలవాలి. ఒక తెగకు చెందినవారు తమలో తామే పెళ్లిళ్లు చేసుకున్నంత కాలం జన్యు లక్షణాల బదిలీయే కాదు... జన్యు సంకరానికి అవకాశం ఉండదు. పరిశోధనకు ఎంచుకున్న 73 తెగల, కులాల వారి జన్యుక్రమాలను పరిశీలించినప్పుడు... సంకరానికి సంబంధించిన లక్షణాలు కనిపించాయి. ఈ క్రమం దాదాపు 4200 ఏళ్ళ క్రితం నుంచి ఉన్నదని నిర్ధారణకు వచ్చాం. ఇప్పటికీ కొన్ని తెగలు, కులాలలో ఆదిమ లక్షణాలు సజీవంగా ఉండడం మనం చూడవచ్చు. ఒక తెగలో పది లక్షల మంది ఉన్నారనుకుందాం. వారి జన్యువుల్లో మార్పు రావాలంటే వేల తరాలు పడుతుంది. అదే పదివేల మంది ఉండే తెగ ప్రజల జన్యువుల్లో చాలా త్వరగా మార్పులు వచ్చే అవకాశముంటుంది.

అనారోగ్యానికి మూలం...

73 కులాల్లో... రాష్ట్రానికి చెందిన వెలమ, మాల, మాదిగ, కంసాలి, చెంచు, వైశ్య, నాయుడు సామాజిక వర్గాలకూ చోటు లభించింది. ఈ క్రమంలో మా అధ్యయనంలో కొన్ని ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. వైశ్యులలో జన్యు సంకరం చాలా తక్కువగా ఉండటం గమనించాం. వీరు ఇతర కులాల వారిని వివాహం

చేసుకోకపోవటమే దీనికి కారణం. శస్త్రచికిత్సలు జరిగినప్పుడు ఎనస్థిషియా ఇస్తారు. వైశ్యులపై మత్తు ప్రభావం ఎక్కువసేపు పనిచేసింది. ఎనస్థిషియా ప్రభావం ఎక్కువగా ఉండేవారిలో పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువ.

జన్యు వైద్యానికి ఉపయుక్తం

భవిష్యత్తులో జన్యువైద్య పరిశోధనకు ఈ అధ్యయనం తోడ్పడుతుంది. వివిధ కులాలు, తెగల వారిలో కలిగిన జన్యుమార్పులను తెలుసుకోగలిగితే అనేక ప్రయోజనాలు ఉంటాయి. ఉదాహరణకు ఒక కులం, తెగకు చెందిన వారిలో వయసు మీదపడిన తర్వాత గుండె జబ్బులు ఎక్కువగా వచ్చే లక్షణం ఉందనుకుందాం. దీన్ని ముందుగానే గుర్తిస్తే నివారణ చర్యలు తీసుకోవటానికి వీలుంటుంది. ఈ అంశాలపై మరిన్ని పరిశోధనలు చేయాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు.

**(స్పెషల్ డిస్క్, ఆంధ్రజ్యోతి)**

# కుల మూలాలను పెకిలిద్దాం

అన్ని సామాజిక వర్గాల అభివృద్ధితో పాటు, కులాల మధ్య ఉన్న వైరుధ్యాలు తగ్గించేందుకు ప్రయత్నాలు ప్రారంభిస్తే కులతత్వ నిర్మూలన దిశగా అడుగులు పడతాయి. అందులో భాగంగా కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి. నారాయణ గురు బోధించిన 'ఒకే మతం, ఒకే కులం' అనే గమ్యం చేరేవరకు అందరూ పాటుపడాలి.

జబ్బు తగ్గాలంటే లక్షణానికి మందు వేస్తే సరిపోదు... జబ్బుకి మూలమైన కారణానికి చికిత్స చేయాలి. కుల జబ్బుకి కూడా ఇదే వర్తిస్తుంది. కలియుగాన్ని కలుషితం చేస్తున్న కులాన్ని అంతరింపచేయాలంటే ఆదర్శ దృక్పథం ఉంటే చాలదు. ఈ కాలుష్యానికి మూల కారణాలు అన్వేషించి కూకటివేళ్లతో పెకిలించినప్పుడే శాశ్వత పరిష్కారం లభిస్తుంది. వేళ్లూనుకుపోయిన ఈ కులవ్యవస్థ వలన అణగదొక్కబడిన కులాల పోరాటాలు మొదలయ్యాయి. అణగారిన కులాల ఈ పోరాటాలు మొదట వర్గపోరాటాలుగా ప్రారంభమై కుల పోరాటాలుగా మారాయి. ఇవి కులాల మధ్య అంతరాలను అంతరింపచేయడానికి బదులుగా ఖండాంతరాల్లో కూడా కుల ప్రాబల్యం పెరిగే విధంగా కుల జబ్బును విస్తరింపచేశాయి. కుల నిర్మూలన దిశగా మొలకెత్తిన ఉద్యమాలు ఎంతో ప్రగతి సాధించినప్పటికీ అసలు గమ్యాన్ని చేరుకోవడం లేదు. అణగారిన కులాల వారీగా ప్రాబల్యం పెరిగినా ఇందుకు సమాంతరంగా అసలు గమ్యం అయిన కుల రహిత, సమసమాజ స్థాపన దిశగా పయనించడానికి తగిన రూట్‌మ్యాప్‌ని కూడా రచించాల్సిన అవసరం ఉంది.

కులం అనే వ్యవస్థకు మూడు ప్రధాన గుణాలుంటాయి. అవి వంశపారంపర్య వృత్తి, కులాంతర్గత వివాహాలు, ఆర్థిక స్థోమత. ఒక సమూహానికి ఉన్న ఈ గుణాల వలన కుల వ్యవస్థకు బీజం పడింది. వేద కాలంలో గుణం, చేసే కర్మల ఆధారంగా ఏర్పడిన ఈ వ్యవస్థ కాలక్రమేణా అది జన్మరీత్యా, వంశానుగతంగా సంక్రమించేదిగా మారింది. పురాణాలు... కుల సత్యాలు, వేదాలు, పురాణాల్లో జన్మ రీత్యా సంక్రమించే కుల వ్యవస్థ గురించిన ప్రస్తావన లేదు. ఉదాహరణకు భగవద్గీతలో శ్రీకృష్ణుడు 'చతుర్ వర్ణం మాయ శ్రిస్తిం, గుణకర్మ విభగా షా' అని పేర్కొనడం జరిగింది. అంటే 'వారి వారి గుణము, నడక, అభిరుచిని బట్టి వర్ణము నేర్చుకుందురు' అంటారు. అందుకు నిదర్శనాలు ఎన్నో ఉన్నాయి. వేదాలను సమకూర్చి, మహా భారతాన్ని రచించిన వేదవ్యాసుడు సత్యవతిని మత్స్యకారుని కూతురుగా ప్రస్తావిస్తాడు. మత్స్యకారుని సంతానమైన సత్యవతి, శంతన మహారాజు సంతానమే కురు, పాండవ వంశం కదా. అంటే ఇది శూద్ర, క్షత్రియ వర్ణాంతర వివాహ ఫలితమే కదా. కృష్ణుడు యాదవుడు. భార్య రుక్మిణి క్షత్రియ. అలాగే అర్జునుడు – సుభద్ర, అభిమన్యుడు – ఉత్తర, భీముడు – హిడింబిల వివాహం కులాంతర వివాహం కదా. అంటే పురాణకాలంలో కూడా వర్ణాంతర, కులాంతర వివాహాలు ఒక సంప్రదాయంలా జరిగేవి. భారత వంశానికి మూలపురుషుడు అని చెప్పుకొనే భరతుడు శకుంతల కొడుకు. శకుంతల ఇంద్రసభలో నాట్యం చేసే మేనకకీ, పుట్టుకతో క్షత్రియుడు, ప్రవృత్తితో బ్రాహ్మణుడు అయిన విశ్వామిత్రుడికీ జన్మించిన కూతురు కదా. ఆ భరతుడిని మూలపురుషుడిగా చెప్పుకొనే భారతీయులందరమూ మనం ఏ కులం వారమో ఒక్కసారి ప్రశ్నించుకోవాలి. అంటే దీన్నిబట్టి వేదాలు, పురాణాలు కుల, వర్ణ వ్యవస్థను సమర్థించలేదని తేటతెల్లమవుతుంది.

సైన్స్ పరంగా చూసినా మనిషి ఈ భూమి మీద కేవలం రెండు లక్షల ఏళ్ల క్రితమే మనిషిగా మార్పు చెందాడు. ప్రతి మనిషిలో 3.9 బిలియన్ జన్యువులుంటే మనిషి, మనిషికి మధ్య వ్యత్యాసం కేవలం 0.01 శాతం మాత్రమే. కులాల మధ్య గాని, నలుపు – తెలుపు వర్ణ మనుషుల మధ్యగాని జన్యుపరంగా కూడా వ్యత్యాసం ఉండకపోవడం మనం అందరం ఒకటి అని సూచిస్తుంది. ఒకవేళ భగవంతుడు కులాల మధ్య వ్యత్యాసం సృష్టించేవాడు అయితే వర్ణానికి, కులానికి ఒక రకమైన బ్లడ్‌గ్రూప్ సృష్టించి ఉండేవాడు కదా.

కులాంతర వివాహాల వల్ల ఘర్షణలు, హింసా పూరిత చర్యలు పేద, మధ్యతరగతి ఆర్థిక స్థోమత కలిగిన ప్రజల మధ్య మాత్రమే ఎక్కువగా జరుగుతున్నాయి. ఆర్థిక, విద్య, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందిన వ్యక్తుల మధ్య కులాంతర వివాహాలు మాత్రం ఆదర్శప్రాయంగా నిలిచిపోతున్నాయి. ఇంకో విచిత్రమేమంటే తెలుగు వాడు ఏ శ్వేతవర్ణ అమ్మాయినో పెళ్లి చేసుకుంటే అదొక అద్భుతమని పేపర్లలో, టీవీలలో ప్రచారం చేస్తారు. ఇలా వ్యక్తుల ఆర్థిక, విద్య, రాజకీయ స్థోమతను బట్టి కులాంతర వివాహాలకు విభిన్న స్పందన లభిస్తున్నది.

ఉన్నత విద్యావంతులు, ఆర్థిక, రాజకీయ రంగాలకు చెందిన వారి మధ్య కులాంతర వివాహానికి సాధారణంగా వారి కుటుంబాల్లో గాని, వారి సామాజిక వర్గాలలో గాని ఎటువంటి అభ్యంతరం ఉండడం లేదు. అదొక అవసరంగా లేదా అవకాశంగా వాళ్లు భావిస్తున్నారు. విద్య, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎదిగిన బలహీన వర్గాలకు చెందిన వరులకు, అభివృద్ధి చెందిన అగ్రవర్ణాల వధువులకు మధ్య కులాంతర వివాహాలే ఎక్కువ ఉన్నట్టు అర్థమవుతుంది. ఈ సామాజిక పరివర్తనను బట్టి – కుల నిర్మూలన జరగాలంటే అన్ని వర్గాల్లో అభివృద్ధి సమానంగా జరగాలని అన్నదమ్ముల పిల్లల మధ్య వివాహం నిరోధించడానికి ఆచరణలోకి వచ్చినవి ఇంటిపేర్లు. ఇంటిపేరు గుర్తింపు ద్వారా ఎంత దూరంలో ఉన్నా వంశపారంపర్యంగా అన్నదమ్ముల పిల్లలను గుర్తించడం సాధ్యమవుతుంది. అలా అయితే ఒకే ఇంటిపేరున్న వ్యక్తులు ఒక కులానికి చెందిన వారు అయివుండాలి కదా. కాని ఒకే ఇంటిపేరుతో అనేక కులాలలో ఉండటం, ఒక నిగూఢ నిజాన్ని మనకు తెలియజేస్తుంది. ఉదాహరణకు టంగుటూరి అనే ఇంటిపేరు బ్రాహ్మణ, రెడ్డి, గౌడ కులాల్లో, భండారు కురుమ, గౌడ, రెడ్డి కులాల్లో, కామినేని రెడ్డి, కమ్మ కులాల్లో, గాలి రెడ్డి, మాదిగ, గౌడ, రెడ్డి కులాల్లో... ఇలా అనేక ఇంటిపేర్లు అనేక కులాల్లో ఉండటం మనకు ఒక సత్యాన్ని తెలియజేస్తున్నది. ఒకే ఇంటివారు అయిన వీరు కాలక్రమేణా, వృత్తి ఆధారంగా వివిధ ప్రదేశాలకు తరలిపోయి, వివిధ కులాలుగా రూపాంతరం చెందారని చరిత్ర మనకు చెప్పకనే చెబుతుంది. ఈ విషయాన్ని గ్రహించలేక మనం కులాలుగా విడిపోయి, సమాజాన్ని విడదీసి, భారత సమాజాన్నే బలహీనపరిచాము.

సమాజాన్ని కులాలుగా విభజించి, మనకు మనమే ఆర్థిక అంతరాలు పెంచుకొని, మంచికి చెడుకు మధ్య వ్యత్యాసాన్ని పెంచుతున్నాము. తరతరాలుగా కులంలోనే వివాహాలు జరగడం వలన జన్యుమార్పిడి లేకుండాపోతోంది. భారత ప్రజలు శరీర

దృఢత్వం లేక, ప్రపంచంలోనే అత్యధికంగా మధుమేహ వ్యాధి, బీపీ లాంటి జబ్బులకు ఎక్కువగా లోనవుతున్నారు. నిశితంగా పరిశీలిస్తే కులం లోపల వివాహాలు ప్రకృతికి విరుద్ధం. ప్రస్తుతం సమాజాన్ని పట్టి పీడిస్తున్న అవినీతిని ఈ 'కులం' జాడ్యం కారణంగా అంతం చేయలేకపోతున్నాము. ఎంత అవినీతిపరుడు అయినా తన కులం నుంచి లభించే ఆదరణ వలన మంచివాడిగా చెలామణి అవుతున్నాడు. ఈ కారణంగానే రాజకీయ నాయకులలో అవినీతి పెల్లుబుకుతున్నది. పెళ్లి సంబంధాలు... కష్టమే!

కులానికి మూలకారణమైన విద్య, ఆర్థిక అంతరాలు తగ్గించే ప్రయత్నం చేస్తూ ఇందుకు సమాంతరంగా కులాల మధ్య వైరుధ్యాలు తగ్గించి, కులాంతర వివాహాలను ప్రోత్సహించడం ద్వారా కుల యుగానికి అంతం పలకొచ్చు. కుల వృత్తుల పాత్ర తగ్గిన తరువాత, విద్య, ఉపాధి కోసం ప్రజలు పట్టణాలకు తరలిపోవడం జరుగుతున్నది. చాలా సందర్భాలలో విద్యాధికులకు, ఆర్థికంగా అభివృద్ధి చెందినవారు. మధ్యతరగతి వారికి తగిన వధూవరులు సొంత కులంలో దొరకడం కష్టం అవుతోంది. అలాగని ఇష్టం ఉన్నవారిని, లేదా పరిచయం ఉన్న సమ, ఆర్థిక, విద్యార్హతలు కలిగివున్న వారితో సంబంధం ఏర్పాటు చేసుకోవాలన్నా వెనుకంజ వేసే పరిస్థితి నెలకొంటుంది. అలాంటి వివాహం చేసుకోవడాన్ని తమ కులంవారు తప్పుపడతారేమో అని ఒక సందిగ్ధ పరిస్థితి ఏర్పడుతోంది. కనీసం మొదటగా ఒకే వర్గానికి (వర్ణానికి) చెందిన కులాల మధ్య వివాహాలు ఒక సంప్రదాయంగా మారినా అటు సమతుల్యం గల వధూవరుల సమస్య తీరుతుంది. కులతత్వ నిర్మూలనకు కూడా కొంతవరకు దోహదపడుతుంది.

ఆధునికతలో భాగంగా పెరుగుతున్న టెక్నాలజీ ఒకవైపు కుల సమీకరణను సులువు చేస్తూనే మరోవైపు కులాల మధ్య వైరుధ్యాలను కూడా పెంచి పోషిస్తోంది. ఈ పరిమాణాలు తగ్గించాలంటే చిన్నప్పటి నుంచే అవగాహన పెంచడం అవసరం. వర్ణ వ్యవస్థ ఆరంభం ఎలా జరిగిందన్న అంశం నుంచి దానికి సంబంధించిన అన్ని విషయాల పట్ల పాఠశాల స్థాయిలోనే పాఠ్యాంశాల మధ్య విరివిగా ప్రచారం చేయాలి. ఇందుకు రాజకీయ వ్యవస్థ సహకారం, దృఢసంకల్పం ఎంతైనా అవసరం. సాంస్కృతిక, ఆదర్శ దృష్టితోనో, లేదా కొన్ని సామాజిక వర్గాలను దూషించడంతోనో కుల నిర్మూలన సాధ్యపడుతుందని భావిస్తే అది భ్రమే అవుతుంది. విద్యావంతులు, రాజకీయ నాయకులు, ప్రసార సాధనాలు విశాల దృక్పథంతో ఈ దిశగా కృషి చేయాలి. అన్ని సామాజిక వర్గాల అభివృద్ధితో పాటు, కులాల మధ్య ఉన్న వైరుధ్యాలు

తగ్గించేందుకు ప్రయత్నాలు ప్రారంభిస్తే కులతత్వ నిర్మూలన దిశగా అడుగులు పడతాయి. అందులో భాగంగా కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి. నారాయణ గురు బోధించిన 'ఒకే మతం, ఒకే కులం' అనే గమ్యం చేరేవరకు అందరూ పాటుపడాలి.

**డాక్టర్ బూర నర్సయ్య**

(రచయిత : పార్లమెంటు సభ్యులు)

drbnarsaiah@yahoo.com

(నమస్తే తెలంగాణ దినపత్రిక సౌజన్యంతో)

# కులాల నిర్మూలనా? పటిష్టతా?

భారత సమాజం కేవలం వర్గ సమాజమే కాదు. కుల సమాజం కూడా. ఈ దేశంలో పుట్టిన వ్యక్తికి ఏమున్నా లేకున్నా కులం మాత్రం గ్యారంటీ. కులం అతికొద్ది మందికి వరమయితే అత్యధికులకు శాపం. తరతరాలుగా సంపద. సామాజిక హోదాలు కొందరికి రిజర్వ్ చేయబడితే, అత్యధికులకు పేదరికం. అవమానాలు రిజర్వే చేయబడ్డాయి. కుల వ్యవస్థ దోపిడిని అసమానతలను పెట్టని కోటలవలే రక్షిస్తుంది. కాబట్టి దీనినెలా కాపాడుకోవాలో అగ్రకుల సంపన్న వర్గాల గురువు మనువు స్పష్టంగా చెప్పారు. సమాజంలోని అత్యాధికులకు శాశ్వతంగా దోపిడి చేయాలంటే శాశ్వత పథకాలుండాలని భావించాడు. వారు చైతన్యవంతులు కాకుండా వుండాలంటే చదువుండకూడదన్నాడు. వారు తిరగబడకుండా వుండాలంటే సంపదుండకూడదన్నాడు. వారి మధ్య ఐక్యత లేకుండా చేయాలంటే చిన్న చిన్న గ్రూపులుగా విభజించాలన్నాడు. వారిలో ఎక్కువ తక్కువలు సృష్టించాలన్నాడు. శాశ్వతంగా ఏ గుంపుకాగుంపుగానే వుంచడానికి "వివాహ సంబంధాలు" ఎట్టి పరిస్థితుల్లో వుండకూడదన్నాడు. కుల వ్యవస్థ దేవుని సృష్టి అన్నాడు. నిమ్న కులాలన్ని అగ్రకులాలకు ఎలాంటి అరమరికలు లేకుండ. విసుగుచెందకుండ సేవచేయాలన్నాడు. భోగలాలసత్వాలు, గౌరవాలు అగ్రకులాల హక్కన్నాడు. అవమానించబడటం నిమ్నకులాల బాధ్యత, ఖర్మా అన్నాడు. ఇదే ధర్మమన్నాడు. ధర్మశాస్త్రాలన్ని దీన్నే భోదించాలన్నాడు. పాలకులందుకోసమే పాలించాలన్నాడు. రెండు వేల సంవత్సరాల నాటి మనుధర్మశాస్త్రం ఇప్పటికి సమాజాన్ని శాసించడానికి "స్వకుల వివాహ వ్యవస్థ" చెక్కుచెదరక పోవడమే అసలు కారణమని కొద్దిపాటి పరిశీలన చేసిన వారైనా గ్రహించగలరు.

కులాల మధ్య సామరస్యమా? కుల నిర్మూలనా? కులానికి వివాహానికి సంబంధం వుందా? స్వకుల వివాహాలు నిరసించదగ్గవా? కావా? కులాంతర వివాహాలు సమాజాభివృద్ధికి అనివార్యమా? ఆచారాలు, సంప్రదాయాలు, నీతి, నియమాలు కులాన్ని పటిష్ట పర్చడానికా? బలహీనపర్చడానికా? స్వకుల వివాహాలు నైతిక విలువ పాటింపా? ఉల్లంఘనా? కులాలు పోతే రిజర్వేషన్లు ఎలా? ఏ కులాల మధ్యవివాహాలు జరిగితే సరయినవవుతాయి? కులాంతర వివాహాలు ఫెయిలు అవుతాయా? కులాన్ని వ్యతిరేకించడం అంటే ఆచరణలో ఏం చేయాలి. స్వకుల వివాహాలు చేసుకుంటే కులవ్యవస్థ పటిష్టపర్చినట్లా? కుల నిర్మూలనకు కులాంతర వివాహం అనివార్యమైన షరతా? వివాహ వ్యవస్థ జోలికి పోకుండ, యింకా ప్రత్యమ్నాయం లేదా? యిలాంటివి ఎన్నో? ప్రశ్నలు నిరంతరం చర్చించబడుతున్నాయి.

మొదట కులంపై పరిశోధనలు చేసిన అనేక మంది విదేశీ, స్వదేశీ, సామాజిక శాస్త్రవేత్తలు సహితం కులం వ్యవస్థ కొనసాగడంలో స్వకుల వివాహాలే కీలక పాత్ర అని చెప్పారు. వీరు కులంపై ఇచ్చిన నిర్వచనలను పరిశీలిస్తే అర్థం అయ్యేదిదే. "సహపంక్తి భోజనం వర్ణాంతర వివాహాల నిషిద్దం. అత్యంత కీలకమని, వీటిని ఏమాత్రం అనుమతించినా కులవ్యవస్థకే ముప్పు" అని మనుధర్మశాస్త్రం స్పష్టంగా 1వ అధ్యయం, 16వ శ్లోకంలో చెప్తుంది.

సర్‌హెర్‌బర్డ్ రిస్లే : "ఒకే మూల పురుషుడ్ని కల్గి ఒకే అనువంశిక వృత్తిని పాటిస్తు అంతర్వివాహాలు మాత్రమే చేసుకునే ఒకే పురుఘునితో చలామణి అయ్యే కుటుంబాలు లేదా ఆ బంధుత్వ సదర్మ సమూహాలనే" కులం అన్నారు.

........... : "ముందే నిర్ణయించబడిన సామాజిక అంతస్థుకు మానవుడు తన పుట్టుక ద్వారా మార్చుకోలేనప్పుడు వర్గమే కులం రూపం తీసుకుంటుంది? అని నిర్వహించారు.

కేల్కార్ : కులం అంటే రెండు లక్షణాలున్న ఒక సామాజిక సమూహం.

1. కులం సభ్యత్వం ఆ కులంలో పుట్టిన వ్యక్తులకు ఆ కులంలో పుట్టబోయే వ్యక్తులకు మాత్రమే వర్తిస్తుంది.

2. ఒక కులంలోని సభ్యులు యింకొక కులంలో లేని వారిని పెళ్లిచేసుకోకూడదు అని చెప్పారు. పరిశోధన చేసిన దాదాపు వివాహ వ్యవస్థకు, కుల వ్యవస్థకున్న సంబంధాన్ని వివరించారు.

డా॥అంబేద్కర్, "బాల్య వివాహం ఒక నియమం అయితే, కులం అనేది వుండదు" అని తనదైన పరిష్కారం చూపించాడు.

"భారతదేశంలో కులం అంటే జనాభాను ఒక స్థిరమైనా విభాగాలుగా, కృత్రిమంగా వేరు చేసిపెట్టి అవి మళ్లీఒకదానితో ఒకటి కలవకుండా అంతర్వివాహాల ద్వారా నిరోధించడమే దీనికున్న ప్రత్యేక లక్షణం" అని ప్రఖ్యాత రచన "భారతదేశంలో కులాలు" సంపుటి, పేజీ 11లో స్పష్టంగా చెప్పారు. అంటే కుల వ్యవస్థ ఉనికిలో వుండటంలో వివాహం ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. కుల వ్యవస్థ కొనసాగింపులో స్వకుల వివాహాలు కీలకం.

ప్రారంభంలో సమాజ పరిణామంలో ఒకానొక దశలో కులాలు లేవు. వర్ణాలు లేవు. దంపతి వివాహ పద్ధతి వచ్చేవరకు కుల వ్యవస్థ లేదు కట్టుబాట్లు, సంప్రదాయాలు, నీతి నియమాలు పేరిట కులవ్యవస్థను మరింత పటిష్ట పర్చడం జరిగింది. హిందూ వ్యవస్థలో అంతార్భాగంగా కొనసాగుతున్న దంపతి వ్యవస్థ మాత్రము కుల వ్యవస్థ కొనసాగింపుకే అన్నట్లుగా చక్కగా తీర్చిదిద్దబడింది. దంపతి వ్యవస్థ ప్రపంచంలోని యితర ప్రాంతాలలో కూడ వుంది. అయినా అక్కడ కుల వ్యవస్థ లేదు. దంపతి వివాహ వ్యవస్థ గతంలో వున్న వ్యవస్థల కన్న అభివృద్ధికరమైనదైనా, భారతదేశంలో కులవ్యవస్థను పదిల పర్చడానికి రక్షణ కవచంగా నిలిచింది. స్వకులాల్లో, వివాహ పద్ధతి వల్ల కుల వ్యవస్థ కొనసాగుతుంది. కుల వ్యవస్థ వలన అసమానతలు కొనసాగుతున్నవి. కుల వ్యవస్థ వలన సమాజంలో చీలికలు కొనసాగుతున్నవి. చీలికల ఫలితంగా అగ్రకుల సంపన్న వర్గాలు కులవ్యవస్థను కూడా ప్రకృతిచ్చిన సహజ సందపలాగ ఉపయోగించుకుంటున్నాయి. ఇంకా ఖచ్చితంగా చెప్పాలంటే కుల వ్యవస్థ అగ్రకుల సంపన్న వర్గాలకు వరంగా నిమ్నకులాలకు శాపంగా మారింది. కులవ్యవస్థ ఇంత ఎక్కువ కాలం కొనసాగడం వలన భారతజాతి నిర్వీర్యమైంది. సమాజ పురోగతి స్తంభించింది.

ఈ కుల వ్యవస్థకై విస్తృతమైన పరిశోధన చేసిన డా॥అంబేద్కర్ కుల నిర్మూలనకై పిలుపిచ్చాడు. తన ఒక్క కులంలో తప్ప ఏ కులంలో వారితోనైనా పెళ్ళి చేసుకొమ్మన్నాడు. స్వకులాల్లో వివాహాలు చేసుకోవడం కుల వ్యవస్థను కాపాడటమేనన్నాడు. అందుకు స్వకుల వివాహాలను వ్యతిరేకించాలన్నాడు. అప్పుడే కుల రహిత సమాజం సాధ్యమన్నాడు.

ఎంతో మంది స్వదేశీ విదేశీ సామాజిక శాస్త్రవేత్తలు కులం గురించి అనేక పరిశోధనలు చేసినా, కొన్ని విశ్లేషణాత్మక వివరణలిచ్చినా, కుల రహిత సమాజం

లక్ష్యంగా ఎలాంటి వ్యూహం అనుసరించాలి? దానికి కార్యచరణ పథకము ఎలా ఉండాలో చెప్పలేకపోయాడు. డా॥ బి.ఆర్.అంబేద్కర్ చూపిన ప్రత్యమ్నాయంపైన మాత్రమే విస్తృతమైన చర్చలు జరుగుతున్నవి. దాని పై కూడా అనేక ప్రశ్నలు పుట్టుకొస్తున్నవి.

ప్రస్తుతం సమాజంలో జరిగే కులాంతర వివాహాల్ని కొందరు తెగింపుతో, వయస్సు ఆకర్షణతో జరుగుతున్నా అది సమాజ మార్పుకు ఉపయోగపడేదే. ఈ కులాంతర వివాహాలు సమాజంలో 1% లోపే అయినా దాని ప్రభావం అనేక రెట్లు వుంటుంది. ఇప్పటి వరకు జరిగిన కులాంతర వివాహాలు కుల రహిత సమాజానికి "శాంపిల్స్" లాంటివి మాత్రమే.

ఈ కులాంతర వివాహాలు అగ్రకులాలు నిమ్నకులాలు మధ్య జరిగితేనే విప్లవాత్మకం లేకుంటే పెద్ద ప్రాధాన్యత లేనివని భావించే వారుంటారు. కాని వాస్తవానికి మన సమాజంలో ఏ కులం యింకో కులంతో సమానం కాదు. మిగతా కులాలకు ఎక్కువో లేదా తక్కువో పరిగణించబడుతున్నాయి.

సుమారు 7000 కులాలు వరకుంటాయని అంచనా. ఇందులో తమ కులం ఒక్కదానితో తప్ప ఏ కులంతో వివాహం జరిగినా గుణాత్మక మార్పుగానే గుర్తించాల్సి వుంటుంది. కాని కొందరు మాత్రం అగ్రకులాలు నిమ్నకులాలతో జరిగే వివాహం మాత్రమే విప్లవాత్మకమైందిగా కుల నిర్మూలనకు తోడ్పడేదిగా భావిస్తున్నారు. అది పూర్తిగా తప్పు. స్వకులాలను త్యజించిన ప్రతిచర్య పురోగమనమైనదే. అగ్రకులమైనా నిమ్నకులమైనా చేసింది పురోగమన చర్యగా త్యాగంగా కుల వ్యవస్థపై దాడిగానే గుర్తించాలి.

"సారుప్యమున్న కులాల మధ్య మాత్రమే కులాంతర వివాహాలు జరిగినా అభ్యంతర పెట్టాల్సిన అవసరం లేదు. కాని అగ్రకులాలు, నిమ్న కులాల మధ్య జరిగే కులాంతర వివాహాలను నిరసించాలి. ప్రోత్సహించకూడదు. ఆర్థిక, సాంప్రదాయ, సాంస్కృతికంగా చాలా వ్యత్యాసాలున్నప్పుడు నిమ్మకులాల వారు చాలా యిబ్బందులు పడాల్సి వస్తుందనే" వాదనలు అక్కడక్కడ వినిపిస్తున్నాయి. కాబట్టి వాటిని నిరుత్సాహపర్చాలని వాదిస్తున్నారు. కావొచ్చు కొన్ని అదనపు యిబ్బందులుండొచ్చు. కాని సమాజ మార్పుకివన్ని అనివార్యమైనవిగా గుర్తించాలి. తరతరాల కులవ్యవస్థకై జరుగుతున్న ఉద్యమంగా గుర్తించాలి. యిబ్బందులుంటాయి. యిబ్బందులకే వెరసి సమాజ పురోగమనాన్ని విస్మరించకూడదు. పలాయనం చిత్తగించకూడదు.

కులాంతర వివాహాలు జరిగితే కులాలు సమసిపోయే ప్రమాదం వుంటుంది. దాని వలన దళితులకున్న రిజర్వేషన్లు కోల్పోతారు అనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇవి దివాళాకోరు వాదనలు. మాకు ముష్టి అడుక్కుని తినే హక్కు కావాలన్నట్లుంది.

ఎస్సీ ఉపకులాల మధ్యనే వివాహాలు జరగడం లేదు. సమాజమంత ఎలా సాధ్యమంటున్నారు. ఈ కుతర్కం చేసేవారు. ఎస్సీ, ఎస్టీ, బిసి అనేవి ప్రత్యేక కులాలు కాదు. ప్రభుత్వం తమ వెసులుబాటుకొరకు నిర్దేశించింది మాత్రమేనని గమనించాలి.

కులాలుండాలి వాటిని ఐక్యపర్చాలి. కులాలు లేకుంటే ఐక్య పర్చడమెలా? అని అమాయకంగా ప్రశ్నిస్తున్నారు. చివరికి వారు ఏ దశకెళ్తున్నారంటే అంబేద్కర్ స్వయంగా కులాంతర వివాహాలు తప్పని గ్రహించాడనేవరకు పోతున్నారు. ఆయన సిద్ధాంతాన్నే పాతి పెట్టచూస్తున్నరు.

ఇక కులవ్యవస్థను రూపుమాపాలంటే ఏం చేయాలి? ఎలాంటి ప్రచారం చేయాలి? సామాన్య ప్రజలకు ఎలాంటి సందేశం యివ్వాలి. సామాజిక కార్యకర్తలకు ఎలాంటి పిలుపునివ్వాలి. నాయకత్వ స్థాయివారి అర్హతకు ఎలాంటి నియమాలుండాలి? ప్రచార కార్యక్రమం ఎలా వుండాలి? తదితర ప్రశ్నలన్ని చర్చనీయాంశం కావాలి.

ఇలాంటి విషయాల పట్ల స్పష్టంగా వుండాలి. మత్తు పానీయాలు త్రాగడం, దొంగతనం చేయడం అక్రమ సంబంధాలు కల్గివుండటాన్కి నీతి బాహ్యంగా పరిగణిస్తున్నాం. కట్నం తీసుకోవడాన్ని అగౌరవమైన విషయంగా పరిగణిస్తాం. కానీ స్వకులాల్లో వివాహం చేసుకోవడాన్ని అసలు తప్పుగానే భావించడం లేదు. కుల వ్యవస్థ కొనసాగింపులో భాగమవుతున్నామని గమనించలేకపోతున్నాము. అది సహజం అని భావిస్తున్నాం. దానికి ప్రత్యమ్నాయం లేదన్నట్లు వ్యవహరిస్తున్నాం.

దేశ అభివృద్ధి, సమాజ పురోగతి, కులవర్గ రహిత సమాజ లక్ష్యం కలిగిన అభ్యుదయ శక్తులన్ని స్వకుల వివాహ వ్యవస్థపై పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి ఉంది. సమాజ శ్రేయస్సుకు ఇది అవసరమని నిరంతర కృషి జరగాల్సి ఉంది. కేవలం ప్రచారంతోనే కులాంతర వివాహాలు జరుగవు. ఆర్థిక, సామాజిక పరిస్థితులను సృష్టించాల్సి ఉంది. ప్రజల మధ్యవున్న ఆర్థిక అంతర్యాలు కనిష్టస్థాయికి తగ్గాలి. సమాజంలో అత్యంత వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బిసిలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. భూమి, పరిశ్రమల్లాంటి ఉత్పత్తి సాధనాలపై హక్కు కల్గింపబడాలి. ఉపాధి గ్యారంటి వుండాలి. అప్పుడే సమాజంలో వివిధ కులాల మధ్య అంతర్యాలు తగ్గడానికి అవకాశం

వుంటుంది. ఆ విధంగా ఆర్థికంగా అంతర్యాలు తగ్గినప్పుడే సమాజంలో విస్తృతంగా ఆచరణకు వీలు కల్గుతుంది. అందుకు కులాలను వదిలిపెట్టే అవకాశం పెరుగుతుంది.

కనీసం నాయకులు కార్యకర్తలైనా కులాలను వదలడమంటే తాను ఏ కులంతో గుర్తింపు కాకుండా చూసుకోవాలి. ఉన్నంతలో స్వకుల వివాహాన్ని నిరాకరించడమే. ఆచరణలో కులాన్ని వ్యతిరేకించినట్లు పరిగణించాల్సి వుంటుంది. ఎవరైనా కావొచ్చు. "నేను కులానికి వ్యతిరేకం, నేను కులాన్ని పట్టించుకోను. ఏ కులమైనా నాకు సమానమే" అనేవారు కూడా స్వకులాల్లోనే వివాహం చేసుకుంటే వారినేమనాలి? ఈ లోతైన అవగాహన లేనప్పుడు చేసుకుంటే మనమంతా తీవ్రమైనదిగా చూడాల్సిన అవసరం లేదు. దానికి తప్పుపట్టాల్సిన అవసరం లేదు. అయిన సమాజంపై ప్రభావంతో పెద్ద తేడా ఏమీ వుండదు. మన సమాజంలో వేల కులాలున్నాయి. మనం పెట్టుకోవాల్సిన నియమం ఒక్క మన కులం తప్ప ఏ కులం వారినైనా వివాహం చేసుకోవాలనే" సమాజ శ్రేయస్సు కొరకు ప్రాణాలను సైతం త్యజించడానికి స్థిరపడ్డవారికి కులాన్ని త్యజించడం పెద్ద కష్టం కాదు. ఈ అవగాహన కల్పించడంలోనే లోపం వుంది. గతంలోనే ఇలాంటి స్పష్టమైన అవగాహన ఉండి ఉంటే యిప్పటికే ఎంతో మెరుగైన పరిస్థితి వుండేది. యిప్పటికైనా ఇదొక ఉద్యమంగా కొనసాగితే కుల రహిత సమాజం ఏర్పడడానికి రెండు తరాలు చాలు.

కుల వ్యవస్థను రక్షిస్తూ సమాజ అభివృద్ధికి, ఐక్యతను సర్వనాశనం చేస్తున్న స్వకుల వివాహ వ్యవస్థపై ఎలాంటి ఉద్యమాలు నిర్మించబడకపోవడం తీవ్రంగా పరిగణించబడవలసిన అంశం. కుల వ్యవస్థ కొనసాగింపులో ప్రభుత్వ బాధ్యత పరోక్షమైనదే. వాస్తవానికి కులాన్ని ఎవరికి వారు. ఏ కులానికాకులం కాపాడుకుంటున్నాయంటే అతిశయోక్తి కాదేమో.

కులంపై ఇంతవరకు జరిగినా చర్చే చాలా పరిమితం. అది కూడా కులం ప్రభావం ఉందా? ఎంత వుంది? ఏ ఏ రంగాలపై ఉంది? కులం వలన ఎవరు లాభపడ్డారు? ఎవరెంత నష్టపడ్డారు? నష్టపోయిన వారికి రాయితీలేమిటి? ప్రత్యేక సదుపాయాలేమిటీ? ఇటీవల వచ్చిన సంస్కరణల ప్రభావం ఏమిటీ? తదితర ప్రశ్నల చుట్టు చర్చ జరుగుతుంది. చర్చ మళ్లీమళ్లీ దాని చుట్టే తిరుగుతుంది. ఈ చర్చ తీవ్రమయ్యే కొద్ది కుల నిర్మూలనపై చర్చ అడుగున పడుతుంది. కులాలు పటిష్ట పర్చడానికే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేవలం అగ్రకుల ఆధిపత్యాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. కులాల సంఘటితంపై కేంద్రీకరణ పెరగడం వలన కింది కులాల మధ్య అనైక్యత మరింత తీవ్రతరం అవుతుంది. ఈ వైరుధ్యాన్ని

తగ్గించడానికి ఏమి చేయాలో ఆలోచించడం లేదు. ఇదే కొనసాగితే అగ్రకులాల ఆధిపత్యానికి అడ్డుకట్టవెయ్యలేదు. కుల వ్యవస్థను బలహీనపర్చలేదు. దీనికి కారణం కులరహిత సమాజం లక్ష్యం లేకపోవటమే.

వర్గ రహిత సమాజం లక్ష్యంగా చెప్పే పార్టీలు, తమ వ్యూహం స్పష్టంగా చెబుతాయి. సమాజంలో ఉన్న వర్గాల స్థితి ఏమిటి? దోపిడి చేసేదెవరు? చేయబడేదెవరు? లక్ష్యం చేరకుండా అడ్డుకునేదెవరు? లక్ష్య సాధనకు తెగించేవారెవరు? సహకరించే వారెవరు? తటస్థంగా ఉండేవారెవరు? ఎలాంటి నినాదం ఇవ్వాలి? ఎలాంటి పోరాటాలు చెయ్యాలి? ఎలాంటి నిర్మాణ పద్ధతులు అనుసరించాలి? ప్రజలకేం చెప్పాలి? కార్యకర్తలేమి చెయ్యాలి? నాయకులకెలాంటి అర్హతలుండాలి? వర్గ రహిత సమాజంలోకి నేరుగా వెళ్లడానికి అవకాశం ఉందా? దశలవారీగా ఉ ందా? ఇప్పుడు ఏ దశలో ఉన్నాం? తర్వాత ఏ దశలోకి వెళ్లాలి? తదితర విషయాలన్ని తాము నిర్ధారణ చేసుకుంటారు. ఇలాంటి లోతైన చర్చ కుల రహిత సమాజం కోసం జరగటం లేదు. జరిగిందంతా కుల వ్యవస్థ దుష్ప్రభావం పైననే.

ఇకనైనా కుల రహిత సమాజం ఏర్పాటుపై చర్చ విస్తృతంగా జరగాల్సి ఉంటుంది. జరిగే ప్రతి చర్చ ప్రతి ఉద్యమం, ప్రతి రచన కుల రహిత సమాజ లక్ష్యంగా సాగాలి. ఇది కుల వర్గ సమాజంగా ఉన్న భారత సమాజంలో అత్యంత ఆవశ్యకతగా భావించాల్సి వుంది. "ప్రపంచాన్ని గురించి తత్వవేత్తలు పలు విధాలుగా వ్యాఖ్యానించారు. కాని అసలు సమస్య దీన్ని మార్చడం" అని మార్క్స్ చేసిన చరిత్రాత్మక ప్రకటనకెంత ప్రాముఖ్యత ఉందో కులం గురించి, కుల వ్యవస్థ గురించి దేశ విదేశాల సామాజిక శాస్త్రవేత్తలు పలు విధాలుగా వ్యాఖ్యానించారు. ఇప్పుడు కులాన్ని నిర్మూలించడం ఎలా అనేది మనందరి ముందున్న ప్రశ్న.

**– జి.రాములు**
రాష్ట్ర ఉపాధ్యక్షులు
కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం

# పెళ్ళిళ్ళు స్వర్గంలో జరుగుతాయి

"ధర్మేచ, అర్థేచ, కామేచ, మోక్షేచ నాతి చరామి" అన్న వేదవాక్కుతో ఏర్పడే మూడు  ముడుల బంధం, వివాహము.

పురుషుడు ఇచ్చే విశ్వాస పూర్వక ప్రతిజ్ఞ ఇది. నేనున్నానని నీ తోడును జీవిత కాలం పొందే దివ్యమైన అనుభూతి. ఈ వివాహ బంధం పవిత్రమైనదిగా భావించే దేశం మనది. ఇది ఒక కుటుంబాన్ని, ఒక సమాజాన్ని నిర్మించే పునాది రాయి.

ఇది రెండు మనసుల మనుష్యుల కలయిక మాత్రమే కాదని, రెండు ఆత్మల ఐక్యత అని పూజ్య గురుదేవులు కీ॥శే. శ్రీఋషి ప్రభాకరులవారు తాము ఆవిష్కరించిన వివాహోపనిషత్‌లో మొదటి వాక్యంగా చెప్పారు. అదే మా వివాహానికి స్ఫూర్తి. నేను నా భార్య గాయత్రిలు మొదట ఒక హృదయ సమ్మేళనంలో చూసుకున్నాము. మనసులు కలిశాయి. కులం మతం ప్రాతిపదికన, ఎటువంటి అంతరాయము రాకుండా, గురుదేవులే పురోహితులై మా వివాహాన్ని జరిపించినారు. మాకు ఇద్దరిని తల్లిదండ్రులుగా నియమించి, వైభవంగా అధ్యాత్మిక పరుల సమక్షంలో వివాహం యొక్క విశిష్టతను తెలియజేస్తూ మమ్ములను ఒక్కరిని చేశారు. ఒక గురువు చేయాల్సిన ముఖ్యమైన పనిగా దానిని అందరికీ తెలియజేసారు. పాతిక సంవత్సరాల క్రితం గాయత్రి తన తల్లిదండ్రులుగా శ్రీ కీ.శే. డి.జి రామారావు మరియు శ్రీమతి వెంకటేశ్వరమ్మ గార్లను స్వీకరించి ప్రేమకు పెద్దపీట వేశారు.

**ధర్మం :**

ఏదైతే సమాజాన్ని సునాయాసంగా నడిపిస్తుందో దానిని ధర్మం అంటారు. సమాజమనే కీలు నడవడానికి వేసే కందెన లాంటిదన్న మాట! ధర్మమే నడిపించేది. మానవుల కోసం ఏర్పడింది ఈ ధర్మం. ఇందులో మతాలకు, కులాలకు, శాఖలకు

ఎటువంటి ప్రసక్తి లేదు. ధర్మం ముందు అందరూ సమానమే. సమ సమాజ స్థాపన ధర్మం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

ఇట్టి ధర్మంలో పాలు పంచుకోవడానికి నడుం బిగించడమే వివాహం యొక్క ధ్యేయం.

**అర్థం :**

జీవితానికి అర్థం పరమార్థం. అర్థం అంటే సంపదలు. విద్య, పదవి, ధనం, కీర్తి, ఆస్తులు, అంతస్తులు, సఖులు, సేవకులు, సంతోషం, సంతప్తి, ఆరోగ్యం, ఆహారం, ఇలా... ఇవన్నీ అర్థంగ చెప్పబడతాయి. విత్తము = డబ్బు, అర్థములలోనుత్తమము అని పంచతంత్రములో నీతి చెబుతుంది.

ఈ అర్థ సముపార్జనలో మనిషి విశ్వాస పాత్రులను తన తోడు ఉండాలని కోరుకుంటాడు. ఆ తోడు నీడను తన జీవిత భాగస్వామిగా చేసుకునేది వివాహం. తన తదనంతరం, ముందు తరాలను కూడా అందించే దివ్యమైన ప్రక్రియ.

**కామం :**

కోరికలను కామమంటారు. కోరిక లేని మనిషి లేడు. "కామిగానివాడు మోక్షగామి కాడు" అని యోగి వేమన చెప్పాడు. శారీరక, మానసిక, బౌద్ధిక, సాంఘిక, ఆధ్యాత్మిక వాంఛలు తీర్చుకోవడమే మనమంతా చేసేది. కోరికలు తీరనపుడు మనుషులు వికృతచేష్టలు చేస్తారు. అవి అసామాజికంగా, అనైతికంగా, అందరికీ ఇబ్బంది కలిగించేవి అవుతాయి. ఆ కోరికలు దుఖానికి మూలమవుతాయి. అనారోగ్యం పాలు చేస్తాయి. విచ్చలవిడిగా నడవాలనుకునే మనస్సుకు అదుపును, మార్గదర్శనం ఇచ్చేది వివాహం. ప్రకృతి సహజమైన జీవితాన్ని ప్రస్తాదిస్తుంది వివాహం.

**మోక్షం :**

చతుర్విధ పురుషార్థాలలో ఒకటి మోక్షం. మోక్షం అంటే విడుదల, స్వతంత్రత, స్వేచ్ఛ. ఎంత ధనమున్నా, ఎంత దర్పమున్నా, ఎంత జ్ఞానమున్నా, బంధాలలో పడిపోవడం పరిపాటి. ప్రతియొక్కరూ కోరుకొనే ఒకే ఒక్క కోరిక మోక్షం. ధనం అపేక్షించడానికి, దాన్ని ఉపేక్షించి దానం ఇవ్వడానికి రెండిటికి కారణం మోక్షం. మోక్షం లేని జీవితం, అన్ని సంపదలున్నా బంగారు పంజరం లాంటిది.

యోగ్యమైన జీవిత భాగస్వామి దొరికినప్పుడు, జీవితగమ్యం – మోక్షం సులభతరము అవుతుంది. ఇది అర్థం కాకుంటే ఒకరికొకరు తోడు కావలసినవారు బరువైపోతారు. మోక్షమంటే విడిపోవడం కాబోలనుకుని బోల్తాపడతారు.

వివాహమనే మోక్ష ధర్మం, కామార్థ ప్రదాయిని అవుతుంది.

**ఇంత గొప్ప వివాహం ఎలా జరగాలి?**

మనుష్యుల మధ్యన సంబంధ బాంధవ్యాలు, ప్రేమ భావంతో కూడి ఉంటుంది. ప్రేమ యొక్క పరాకాష్ట భక్తీ. ఇద్దరు వ్యక్తుల మధ్యన ప్రేమ వెల్లివిరిస్తే అది భక్తీకి దారి తీస్తుంది. భక్తిలో ఎట్టి తారతమ్యాలు ఉండవు. కులాలకు, మతాలకు అతీతమైనది ఆరాధన.

మా ఊరిలో ఒక గొప్ప దర్గా ఉన్నది. అక్కడికి అన్ని జాతులవారు వెళతారు. ఒక సారి అక్కడకు విచ్చేసిన ఒక మినిస్టర్ గారు ఆ రాతి కట్టడాలను చూసి, ఇది దేవాలయం కదా అని ఒక చురక వేసారు. అందుకు స్పందిస్తూ అక్కడి పీఠాధిపతి తాజ్ బాబా ఒక మాటన్నారు. "గురువులు కుల, మతాలకు అతీతులు. మన మధ్యన ఎన్ని తేడాలున్నా, గురువులకు ఎట్టి బేధము ఉండదు".

ప్రేమ లేని వివాహాలు, భక్తికేల దారి తీస్తాయి? ప్రేమ ప్రాతిపదికన చేసుకునే వివాహాలు పదిలంగా ఉంటాయి. బాధ్యతాయుతంగా నడుస్తాయి. భాషలు, కులం, మతం, అంతస్తులు, ఉద్యోగాలు, ప్రాంతాలు ప్రేమకు అడ్డుగోడలు కాకూడదు. ఎప్పుడైతే మనుష్యులను కలిపే గురువులు అవతరిస్తారో అప్పుడు, అన్ని జాతులవారికి క్షేమం. కులం, మతం పేర్లతో విడదీసే వారు సమాజానికి ద్రోహం చేసేవారవుతారు.

ప్రేమ, ఆలోచించి చేసే ఒక వ్యవహారం కాదు. హృదయం పొంగి వచ్చే ఉద్వేగం. అందుకే అంటారు, లవ్ ఇజ్ బ్లైండ్ అని. ఇది అనాలోచితమైన ప్రక్రియ. ఇందులో అర్పణ భావం నిండి ఉంటుంది. దోచుకునే తత్వం ఇందులో లేదు. ఇది వ్యాపారం కాదు. డబ్బు పెట్టి కొనే వస్తువు కాదు. ఇది పువ్వు అందించే పరిమళం లాంటిది. వికాసమవుతూ ఉంటే వచ్చే సహజ పరిమళం. ఇది నేర్పించాల్సిన అవసరం రావడం మన దౌర్భాగ్యం. ప్రేమ పొందిన వారు మాత్రం భాగ్యవంతులు.

ప్రేమకు పెద్ద పీట వేద్దాము. ప్రేమించేవారిని గౌరవిద్దాము. ప్రేమను పెంచుకునే కార్యక్రమాలను నిర్వహిద్దాము. అడ్డువచ్చే కుల మతాలను సామాజిక స్థితి గతులను తొలగిద్దాము. ప్రేమించి చేసుకునే పెళ్లిని ఆమోదిద్దాము. అప్పుడు పెళ్ళిళ్ళు స్వర్గంలో జరుగుతాయి. మనమే దేవతలు అవుతాము. దేవతలారా దీవించండి మరి.

సత్యమేవ జయతే!

జై గురుదేవ.
ప్రేమతో, మీ,
రవీజీ, సిద్ధి సమాధి యోగ ప్రధాన గురువర్యులు



కుల రహిత సమసమాజ నిర్మాణ ఏర్పాట్లలో
మా మొదటి కార్తీక మాస వనభోజన కార్యక్రమం








అంబేద్కర్ జయంతి సందర్భంగా శాంతి చక్ర ఇంటర్నేషనల్ వారు నెక్లెస్ రోడ్ లో నిర్వహించిన "క్యాస్ట్ ఫ్రీ ఇండియా రన్"




శాంతి చక్ర నిర్వహించిన సభలో కుల నిర్మూలన గురించి మాట్లాడుతున్న డా॥ ఓం ప్రకాశ్



# సమసమాజ స్థాపనే ధ్యేయం

కమ్యూనిటీ ఫోకస్

భారతీయులం.. ఇదే వారందరీ కులం. కులాంతర వివాహాలను చేసుకున్నవారిని అభినందిస్తారు. వేర్వేరు మతాలై ఉండి ఒక్కటవ్వాలనుకునే వారికి అండగా నిలుస్తారు. కులరహిత భారతావనిని స్థాపించడమే లక్ష్యంగా పనిచేస్తున్న వారే 'సమసమాజము' సభ్యులు.

– బంజారాహిల్స్

అనుభవాలు పంచుకుంటూ..

ఆదర్శంగా..

దేశవ్యాప్తంగా..

ఆశ్రమం ప్రారంభిస్తాం..

మంచి స్పందన..

కుల రహిత సమాజం కోసం..



ఆంధ్రజ్యోతి హైదరాబాద్ ఆదివారం,4 మే, 2014 20

# కేన్సర్ కంటే కులమే మహమ్మారి

- బొజ్జా తారకం

ఆల్బమ్‌ను ఆవిష్కరిస్తున్న కె. శ్రీనివాస్, అల్లం నారాయణ, ఘంటా చక్రపాణి, శేఖర్ తదితరులు

తెలంగాణ నేపథ్యమే శేఖర్ కార్టూన్‌లకు బలానిచ్చింది. శేఖర్ ఇలాంటి అద్భుతాలు చేస్తూ మృత్యువును ఆమడ దూరంలో ఉండేలా చేసుకుంటున్నారు. - ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్




అంబేద్కర్ జయంతి సందర్భంగా శాంతి చక్ర ఇంటర్నేషనల్ "క్యాస్ట్ ఫ్రీ ఇండియా రన్"లో స్వాతంత్ర సమరయోధులు గుత్తా సుబ్రమణ్యంగారు

KULARAHITHA BHAVAJALAM



**Dr. Om Prakash,** MD

ఈ పుస్తకం గూర్చి క్లుప్తంగా చెప్పాలంటే కులరహిత సమసమాజ స్థాపనకు నేను కార్యకర్తలనుద్దేశించి 4, 5 గంటలు ఉపన్యాసం చేస్తే ఎలా ఉంటుందో అదే ఈ కులరహిత భావజాలవ్యాపింప జేసే పరిశోధనాత్మక పుస్తకం అని చెప్పవచ్చు. పుస్తక ముఖ్య లక్ష్యం మంచి కార్యకర్తలను తయారు చేయటమే, ప్రేరేపించటమే.

సమ సమాజ స్థాపనకు కులరహిత సమతత్వ సంస్కృతే పునాది. శ్రేష్ఠమైన భారత దేశానికి అది ఆరంభం.

**డా|| ఓంప్రకాశ్ MD**

కులరహిత సమాజం ఏర్పాటుపై చర్చ విస్తృతంగా జరగాల్సి ఉంటుంది. జరిగే ప్రతి చర్చ ప్రతి ఉద్యమం, ప్రతి రచన కులరహిత సమాజ లక్ష్యంగా సాగాలి. ఇది కులవర్గ సమాజంగా ఉన్న భారత సమాజంలో అత్యంత ఆవశ్యకతగా భావించాల్సి వుంది. "ప్రపంచాన్ని గురించి తత్వవేత్తలు పలు విధాలుగా వ్యాఖ్యానించారు. కాని అసలు సమస్య దీన్ని మార్చడం" అని మార్క్స్ చేసిన చరిత్రాత్మక ప్రకటనకెంతో ప్రాముఖ్యత ఉంది. కులం గురించి, కులవ్యవస్థ గురించి దేశ విదేశాల సామాజిక శాస్త్రవేత్తలు పలు విధాలుగా వ్యాఖ్యానించారు. ఇప్పుడు కులాన్ని నిర్మూలించడం ఎలా అనేది మనందరి ముందున్న ప్రశ్న.

**– జి.రాములు**

